శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా! 50,000 రూపాయల వరకు వేయడానికి అవకాశం ఉంది. రూ. 6000 లు యిస్తే 54 లక్షలు ఎక్స్ట్రా అవుతుందని మంత్రిగారన్నారు. మరి, పిపర్ స్కోన్స్ అంటూ గరీబీ హటావో అంటూ ఏవేవో నినాదాలు చేస్తున్నారు కదా. మేము ఈమాత్రం అడిగితే వెయ్యలేరా? డబ్బు లేకుంటే క్యాబినెట్‌లో పెట్టి డెసిషన్ తీసుకోండి.

శ్రీ ఎం. వి. కృష్ణారావు:— రూ. 3,600 లు యిప్పుడు ఉంది. అది రూ. 5,000 లు వరకు చేయాలనేది కన్సిడరేషన్‌లో ఉంది. అడ్వయిజరీ బోర్డు రికమెండు చేసినది. డెనమెనార్‌లో రికమెండ్ చేశారు. డైరెక్టరు రికమెండు చేశారు. వారు అడిగిన రూ. 5,000 లు అయినా 54 లక్షల రూపాయలు అవసరంగా అవుతుంది. రిసోర్సెస్ ఎట్లా చూడాలనేది సమస్య. దానికి డబ్బు కావాలి. దానికోసం చూస్తున్నాం. అవకాశము కలిగినప్పుడు పెంచడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— డబ్బు లేకుండా ఎట్లా? ఒకటి రెండు లక్షలు అయితే చెప్పవచ్చును. 10 లక్షలయినా చెప్పవచ్చును. కాని 54 లక్షలంటే మన ఖర్చులో 1/3 కావాలి దానిగురించి రిప్రెజెంట్ చూసుకోవాలి. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒప్పుకోవాలి గవర్నమెంటు ఆఫ్ యిండియా స్కాలర్‌షిప్స్ యిస్తున్నారు. వారుకూడా ఒప్పుకోవలసిన బాధ్యత ఉంది. వారు ఒప్పుకుంటే మనం యివ్వవలసిన భాగం గురించి డెసిషన్ తీసుకుంటాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— వారితో కరస్పాండెన్సు జరుగుతున్నదా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు:— జరుగుతున్నది.

PAPER PLACED ON THE TABLE

Report on the Decisions of the Business Advisory Committee Taken on 31st July, 1972.

Sri P. V. Narasimha Rao:— I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 31st July, 1972.

Mr. Speaker; —Paper placed.

Report of the Decisions of the Business Advisory Committee Taken at its Meeting held on 31st July, 1972.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 31st July, 1972 in regard to the Business to be transacted in the Assembly.

1-8-72 (Tuesday)	(Morning)	..	Discussion on the motion for reference of the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill. 1972. to the Joint Select Committee.
	(Evening) 6 p.m. to 9 p.m.	..	Discussion on the motion for reference of the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill, 1972. to the Joint Select Committee (Continued)
2-8-72 (Wednesday)	(Morning)	..	Discussion on the motion for reference of the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill, 1972 (Continued)
	(Evening) from 5 p.m.	..	The Jawaharlal Nehru Technological University Bill, 1972 (As reported by the Regional Committee).
3-8-72 (Thursday)		..	Non-Official Business (For two hours)

Hyderabad
Dt. 31-7-72

P. V. NARASIMHA RAO,
Leader of the House.

Sri C. V. K. Rao.—It becomes rather difficult, at the fag end of the entire session, sitting for more than a month We wish that at least in another day, the whole thing could have been finished. After all in order that we may effectively participate in very important matters, some of the back benches do not get chance to express themselves. Evening session means much strain to everybody concerned. If it is at least one day more, we would have completed the whole thing.

Mr. Speaker :—But, that is the decision of the Business Advisory Committee.

Sri C V. K. Rao :—I know that. But nothing would stop the Chief Minister and the Leader of the House if he seeks variation. After all, the House opinion may be also taken into account. If you are convinced of my view point, you can find a remedy.

Mr. Speaker :—I am inclined to agree with your views. But since this matter has been thoroughly discussed in the Business Advisory Committee and the Advisory Committee has taken a decision and that being the fact, at this stage one more day is not possible.

Sri C V. K. Rao :—It does not much matter, because it is only 3rd and 4th. We can avoid much inconvenience not only for me, but the entire staff and everybody has to be pinned down and certain fecilities are also not existing. If you feel that nothing could be done, I have nothing more to say.

Mr. Speaker : —Leave it at that stage.

Sri C. V K. Rao :—One more point Sir. With regard to the staff that is working during Budget Session. I put it before you and you are also convinced that a month's salary may be given and you also stated that it will be put before the Business Advisory Committee for their view point. It is better we give at the fag end of the whole thing. When we go, the staff would left in the lurch. On this the entire staff that is working, irrespective of the department and also the two hostels staff be provided with one month's additional salary as is done in the Finance Department in the Budget Session. But what happened to it, may I have the pleasure of knowing through you.

శ్రీమతి జె. ఈశ్వరీ బాయి :—స్టాఫ్ విషయంలో చెప్పదలచుకున్నాను. ఎవరికో నలుగురికి మాత్రమే బోనస్ దొరుకుతుందట. ప్రతి ఒక్కరు కష్టపడిన తరువాత నలుగురికి మాత్రమే ఎందుకు ? అందరికీ కూడా రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker :—It is not the way. I am feeling sorry for having allowed Mr. C. V. K. Rao to raise on this issue. These ought not to have come on the floor of the House.

Smt. J. Iswari Bai :—(Rose up)

Mr. Speaker :—Don't spoil their ease by your argument. It is under the consideration of the Government and I hope tney will do.

Sri C. V. K. Rao :—By anybody's asking will it be spoiled? I don't know. It is a matter of clarification. The Chair should not

see from that angle, because this is the only forum from which we can speak. If that much is not done, I will leave it at that. The Chair should not feel because it is the only forum from which we can ventilate.

Mr. Speaker: —Not all matters, not all matters.

Sri C. V. K. Rao:—What is the delicacy? I have pleaded for the sake of people that have a grievance. If that is not the case, there is no purpose.

Mr. Speaker:—Anyway, I am sorry Mr. C. V. K. Rao. I have been very patient on all these matters. Unless you take the permission of the Chair and raise, I am telling you that I am not going to allow anybody. Please resume your seat.

Sri C. V. K. Rao:—I will resume my seat. But.

Mr. Speaker:—Will you please resume your seat or not?

Sri C. V. K. Rao:—I will resume but what is that threat? I cannot understand.

Mr Speaker: —This is not a threat, Will you resume your seat or not? (Repeated again and again) Will you resume your seat or not, or should I make you....

Sri C. V. K. Rao:—Resumed his seat.

ANDHRA PRADESH LAND REFORMS (CEILING ON AGRICULTURAL HOLDINGS) BILL, 1972.

Sri P. V. Narasimha Rao:—Sir. I beg to move that the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill, 1972, be referred to a Joint Select Committee, consisting of 24 Members: 18 Members from the Legislative Assembly and 6 Members from the Legislative Council.

Mr. Speaker:—Motion Moved.

శ్రీ పి. వి. నరసింహారావు:— అధ్యక్షా! ప్రజానీకము చాలరోజుల నుంచి వేచివున్నటువంటి ఈ చిత్తు చట్టము నిన్న సభ ఎదుట వుంచాను. సభానుమతితో ప్రవేశపెట్టినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఈ ప్రోపలిస్టు మెజరు వ్యవసాయరంగములో ప్రవేశపెట్టి ప్రజలలో ఈనాడు భూకమతాల దృష్ట్యా వున్న అసమానత్వాన్ని వీలయినంతవరకు తగ్గించి, ఉత్పత్తిని చిన్న చిన్న కమతాలలో పెంచే అవకాశము యిచ్చి, భూములు లేనివారికి కొంతమందికి అయినా భూములు యిచ్చే పరిస్థితిని కల్పించే ఈ చిత్తు చట్టము ఈరోజు కాంగ్రెసు పార్టీవారేగాక దేశములో వున్న అనేక రాజకీయ పక్షాల వారు నిర్నిబంధముగా, ఏ విధమైన అరమరిక లేకుండా అంగీకరిస్తున్న సూత్రాలకు, సిద్ధాంతాలకు అనుగుణముగా వుందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. దేశములో ఇదివరకు గరిష్ట భూ పరిమితి చట్టాలు చేయబడలేదని కాదు. 60, 61 ప్రాంతములో 12 స.ల

క్రితము ఇలాంటి చట్టాలు పేరుతో అన్ని రాష్ట్రాలు చేయడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు నాటి నేటి వాటిపైన సక్రమంగా అమలుజరగడమనేది జరుగలేదు ... ప్రభుత్వం ... అయిపోయినది. ... 2, 3 ... సమగ్రంగా పరిశీలించుట జరిగి, ... చెప్పిన ... ఉద్దేశాన్ని పూర్తిచేయలేకపోయామనే ... వచ్చి దీనిని మరల చేయవలసిన ... వుంటే మాట అందరూ అంగీకరించారు. అందుకని ... సమగ్రంగా ఆలోచన చేసి నిర్ణయం ... ఇచ్చారు ... సంపూర్ణమైన సిఫార్సులు కాంగ్రెస్ ... మెండేషన్సు చేశారు. ... దేశములో దాదాపు రాజకీయముగా అన్ని రాష్ట్రములల్లో కూడ దాదాపు ఈ సమగ్రంపైన సమానమైన లేక దాదాపు సమానమైన దృష్టిపథములో వున్న ప్రభుత్వాలు పనిచేస్తూవుండడము మూలముగా పెద్ద అభిప్రాయభేదము అంటూ ఎక్కడా రాలేదు. అటు కేరళ రాష్ట్రములోగాని, తమిళనాడులోగాని ఇతర ఏ రాష్ట్రములో దీనికి వ్యతిరేకమైన అభిప్రాయాన్ని ఎక్కడా వెలిబుచ్చలేదు. కొన్ని విషయాలలో కొద్ది హెచ్చు తగ్గులు వుంటే వుండవచ్చును. స్థానికముగా వుండే పరిస్థితులను బట్టి గరిష్ట పరిమితులు మరల నిర్ణయించవలసిన అవసరాన్ని గురించి ఏ అభిప్రాయ భేదము రాలేదని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను ఈ బిల్లులో ప్రతిపాదించే ముఖ్యమైన విషయాలను సభ ముందు వుంచుతాను. అంతకన్న అన్ని వివరాలలోకి వెళ్ళవలసిన అవసరము లేదు. ముఖ్యమైన సూత్రాలను ఉగ్గడించడము అవసరమనే దృష్టితో ముఖ్యవిషయాలు సభయెదుట సెంట్రల్ లాండ్ రిఫారమ్స్ కమిటీ చేసిన సిఫార్సులను అనుసరించి, కాంగ్రెసుసంస్థ తన ఎన్నికల ప్రకటనలో చేసిన వాగ్దానాలను అనుసరించి 2 పంటలు పండే భూమిఅయితే 10-15 ఎకరాల లోపల గరిష్ట పరిమితి ఉండాలనే సూత్రాన్ని అంగీకరించాము. ఒక పంటమాత్రమే పండే భూమిఅంటే ప్రభుత్వానికి చెందిన నీటివనరులతో పారుదల అయ్యే భూమి 27 ఎకరాలవరకు వెళ్ళవచ్చును. తక్కిన మెట్టభూమి 54 ఎకరాల వరకు వుండాలనేదాన్నిగురించి బాగా ఆలోచనచేసి మనదగ్గరవున్న తరహుల విభజన క్రమముగా 54 ఎకరాలవరకు సరిపుచ్చడము జరిగింది. మన రాష్ట్రంలో దాదాపు శాశ్వతముగా కరువుకాటకాలకు గురిఅయ్యే కొన్ని ప్రాంతాలు వున్నవి. ఆ ప్రాంతాలలో 5 సం. లలో ఏ 2, 3 సంవత్సరాలలోనో వర్షము పడుతుంది. తక్కిన 2, 3 సం. లు పంటలు పండుతాయి. అలాంటి సందర్భములో మెట్టవరకు అయినా ఆ ప్రాంతములో కాస్త అధికముగా భూమి యిస్తే పంట పండిన సంవత్సరములలో, వర్షాలు పడిన సం. లలో కొంత కలిసివస్తుందని డ్రాట్ ప్రాన్ ఏరియాస్‌లో ప్రత్యేకమైన సదుపాయము కావాలని రాష్ట్రప్రభుత్వం తరఫునుంచి చేసిన వాదాన్ని అంగీకరించి కేంద్రప్రభుత్వము-అగ్రికల్చర్ మినిస్ట్రీ అనుమతి పొంది చర్చించి, దీనిని ఎంతవరకు సమర్థించడానికి వీలవుతుందనేది పరిశీలించిన తరువాత చేసుకొనవచ్చునని వారు చెప్పారు. దానికి అనుగుణముగా డ్రాట్ ప్రాన్ ఏరియాస్ ప్రకటించిన పరిధులలో 20 శాతానికి మించకుండా అంతకంటె

తక్కువ వుండవచ్చును. అంతకంటె మించకుండా అదనముగా మెట్ట భూమిని చేర్చడానికి అవకాశము ఏర్పాటు చేశాము ఇంతవరకు ఎక్కడ చేసినా పంక్తికి ఇంత నిర్దిష్టము మిది అని నిర్ణయించడము జరిగితే దానివల్ల అనేక అర్థాలు రావడమే కాకుండా ఆ నిర్దిష్ట పరిమితి అనేదానికి అర్థము లేకుండా, ముక్కూ మొగము లేకుండా కొన్ని రాష్ట్రాలలో అయితే దాదాపు 1100 ఎకరాల వరకు కూడ గరిష్ట పరిమితిగా విధించిన తరువాత ఒక్క సెంటు భూమి కూడ అదనముగా దొరకక ఒక విధమైన హాస్యాస్పద పరిస్థితికి దారి తీసినది సెంట్రల్ లాండ్ రిఫారమ్స్ కమిటి వ్యక్తికి యూనిట్ గా తీసుకోనడము సబబు కాదు ఏమైనప్పటికి వ్యవసాయ రంగములో పని చేసేది వ్యక్తి గాక కుటుంబాలు పని చేస్తున్నవి. కుటుంబమే నష్టపడుతున్నది. అందువల్ల కుటుంబాన్ని యూనిట్ గా నిర్ణయించడము చాల అవసరమని వారు చెప్పారు అవి భక్త కుటుంబానికి ఈ కుటుంబానికి చాల భేదము వుంది. ఆర్డినెన్సు చిత్తు చట్టమును చర్చించినపుడు వివరించాను. ఈ కుటుంబం హిందువులకే కాదు హిందువులకు, ముస్లిమ్స్ కి, క్రిస్టియన్స్ కి ఏ మతానికిచెందినా, వారి పెర్సనల్ లా ఎట్లా వున్నప్పటికి దీనిక్రింద ఒక కుటుంబానికి లోబడి వుంటారు. ఈ కుటుంబము అనే కాన్ సెప్టు కి, స్వరూపానికి లోబడి వుంటారు. కుటుంబము అంటే భార్య, భర్త, చిన్న పిల్లలు అంటే మైనరు సన్సు అండు అన్ మేరీడ్ మైనరు డాటర్సు అవి పెట్టడము జరిగింది. దీనికి కారణము మైనరు సన్స్ అండు అన్ మేరీడ్ మైనరు డాటర్సు మాత్రమే ఈ కుటుంబము మీద ఆధారపడి వుండడము జరుగుతుంది. మెజారిటీ ఎటైన్ అయిన తరువాత, యుక్త వయస్సు వచ్చిన తరువాత...

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అధ్యక్షా, విడో డాటర్స్ విషయము... Sir What about widowed daughters?

Sri P. V. Narasimha Rao :—They are not included here. ఇంతవరకు దీనిని పరిమితి చేస్తే ఈ కుటుంబము మీద ఆధారపడివున్న వ్యక్తులు దీనిలోకి వస్తారు. ఎవరైతే మేజర్సు అవుతారో వారు వేరే యూనిట్ గా రూపొందుతారు. యుక్త వయస్సు వచ్చిన కూతురు, కుమారుడు వుంటే వారు వేరే యూనిట్ అవుతారు. అన్ మేరీడ్ మైనర్ డాటర్సు, మైనరు సన్స్, వైఫ్ అండ్ హస్బెండ్ కి పరిమితి చేసి సెంట్రల్ లాండు రిఫారమ్స్ కమిటీ యిచ్చిన ప్రకారముగా, ముఖ్యమంత్రుల సమావేశములో నిర్ణయించిన ప్రకారముగా దీనిలో పెట్టడము జరిగింది. దీనికి సంబంధించి అనేక మందికి అనేక సందేహాలు వున్నవి. ఎప్పుడు దీన్ని గురించి చర్చించినా కొన్ని సందేహాలు వస్తున్నవి. దీనికి అవిభక్త కుటుంబము అనేదానితో సంబంధము లేదని సూత్రప్రాయముగా మనవిచేస్తున్నాను. ఈ కుటుంబములో మనము లేని అధికారాలను పుట్టించడము గాని, ఉన్న అధికారాలను తీసివేయడముగాని జరగడము లేదు

The concept of this family is an arbitary concept only meant for the purpose of aggregating the individual holdings and applying ceiling on it. It does not purport either to take away the existing

rights or to confer any non- existing rights. అందుకని ఈ నాడు ఒక కూతురిని ఇక్కడ చేర్చడం అంటే ఆ కూతురుకు మనం లేని అధికారాలు కొత్తగా ఇస్తున్నామని కాదు కూతురుకు అధికారాలు ఇవ్వడం లేదు అధికారాలు వున్నవారికి తీసివేయడం లేదు అందుకు జత పరుస్తున్నాము. ఒక వేళ కుటుంబంలో 5 మందికి మించి అధికంగా సభ్యులు వున్నట్లయితే కూతుళ్లతో సహా The e titlement of the family gets enhanced. 18 ఎకరాలకు బదులు 36 ఎకరాల వరకూ అవసరంగా వున్న ఒక్కొక్క కుటుంబం సభ్యునకు అయిదవ భాగం చొప్పున రెండింతల వరకు పోవడానికి వీలుంటుంది కూతుళ్లను జమ చేయడం వల్ల వారికి ప్రత్యేకంగా అధికారాలు ఇవ్వడం లేదు, పర్సనల్ లా లో లేని అధికారం ఇవ్వడంలేదు కాని ఆ కుటుంబం యొక్క ఎన్టైటిల్ మెంట్ పెంచడానికి వారు ఉపకరిస్తారు. వారి పెళ్లిళ్లు, వారికి సంబంధించిన ఖర్చులు ఆ కుటుంబం పైన వుంటాయి కనుక. వారికి న్యాయం చేకూర్చడం అవసరం అనే ఉద్దేశంతో కూతుళ్లను చేర్చడం జరిగింది అని మనవిచేస్తున్నాను

Sri M. Nanadas (Sarvepalli) :—What about unmarried major daughters ?

Sri P. V. Narasimha Rao :—Unmarried major daughters stand on the same footing as unmarried major sons, so far as this law is concerned. It is another matter that according to personal law a major son gets a share in the family property whereas a major daughter does not get. But if there is property in the name of a major daughter already, she retains that property ; that property does not come into the family property and she can have it and when she gets that can be aggregated with the husband's property in the other family. The simplest thing is to exclude them because, if she is unmarried, even if she is major, she can marry to-morrow ; in that case we cannot exclude this. If we had included her property here we cannot later on exclud it and take it on to some other property. Therefore, the simplest thing is to include unmarried minor daughters and minor sons. This is a very natural combination and they belong to this family in respect of marriages, in respect of expenditure, etc., to be incurred on them for their immediate future ; they are members of this family ; that is why they have been included in the family concept. తరువాత, దీనితో 12 ఎకరాల మొదలు 27 ఎకరాల వరకు మాగాణి, 30 ఎకరాల నుండి 54 ఎకరాల వరకు మెట్ట అని, దీనిని క్లాసిఫై చేసి మనదగ్గర అనావారీ, విభజన ఏది వున్నదో అది మన రాష్ట్రంలో చాలా కాలం నుండి వస్తున్నది దానిగురించి చాలా క్షుణ్ణంగా పరిశీలించాము. ఆ క్లాసిఫికేషన్ను ఆధారం చేసుకొని 12 నుండి 27 వరకు తరి భూమి, 30 నుండి 54 వరకు ఖుష్కి భూమిని క్లాసిఫై చేయడం జరిగింది. అంతస్థుల వారీగా ఈ భూమి అయితే ఇంత, ఈ భూమి అయితే ఇంత అని దానిలో చెప్పడం జరిగింది సెంట్రల్ లాండ్ రిఫార్మ్స్ వారు, ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన పరిశీలనకు కొంత భిన్నంగా వుంది. వారు ఏమి చెప్పారంటే మాగాణి భూమి రెండు రకాలు, మెట్ట భూమి రెండు రకాలు మొత్తం నాలుగు రకాలు చేస్తే బాగుంటుంది, లేకపోతే కాంప్లికేటెడ్ అవుతుంది, చిక్కులలో

పడతాము అని చెప్పారు. I request that our State may be permitted to retain the classifications as have been done in the past. They stood the test of courts and we know that they are based on scientific data. నేను చెప్పింది మా దగ్గర ఇప్పుడు 9 క్లాసిఫికేషన్స్ వున్నాయి, వాటిగురించి మా రాష్ట్రంలో ఇబ్బంది లేదు ఏ భూమి ఏ క్లాసిఫికేషన్ క్రిందకు వస్తుందో మాకు తెలుసు. సంటర్ గడినది. సెంటర్ వండేది ఇలా మార్చి రెండు కోపలు చేస్తే బాగుండదు అని నేను వారికి చెప్పాను. తరువాత, ఎవరైతే సర్ప్లస్ భూమి కలిగి వుంది భూమి వుంటుందో వారే నిర్ణీత సమయం మాకు ఇంత భూమి వున్నది అని డిక్లేర్ చేయడం, దానిని పరిశీలించి ఎవరికి ఎంత తరువాత వారి అధికారం వుందో చూసి నోటీసు ఇవ్వడం, మీరు ఇంత అదనంగా వుంది కనుక మీరు ఏ భూమి సరెండర్ చేయదలచుకున్నారని అడగటం ఇవన్నీ వున్నాయి ఇది కూడా ఒక్క అధికారి మీద వదిలిపెట్టటం మంచిది కాదని, సరైన పద్ధతి కాదని సర్వాధికారిగా ఆర్ డి వో ను పెట్టడం బాగుండదు అనే ఉద్దేశంతో instead of officers we are Tribnuals ప్రతి రెవిన్యూ డివిజనల్ అధికారి పరిధిలో ట్రిబ్యునల్ ఏర్పాటు అవుతుంది ఆర్ డి వో చైర్మన్‌గా వుంటారు మిగిలిన ఇద్దరు సభ్యులను ఎవరినైనా పెట్టుకోవచ్చు అధికారేతరులను కూడా పెట్టటానికి అవకాశం ఉంటుంది. నాన్ అఫిషియల్ ఎలిమెంట్ ఎసోసియేట్ చేయడానికి అవకాశం కల్పించబడిందని మనవిచేస్తున్నాను. వారికి చెప్పడం జరుగుతుంది కేవలం తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కూర్చుని వ్రాసుకోవడం కాకుండా ఏ గ్రామం గురించి మనం ఆలోచిస్తున్నామో అక్కడకు వెళ్లి విచారించాలి. వాటిని సంబంధించి రూల్స్ చేయబోతున్నాము విచారణ ఎలా జరగాలనేది. స్పష్టంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది చావడిలో కూర్చుని వ్రాసుకోవటం కాకుండా గ్రామసభ సమావేశపరచడం లేక గ్రామంలో ఎక్కువలో ఎక్కువ జనాభాతో సంప్రదించడం దాపరికం లేకుండా వున్న వ్యవహారం, వున్న విషయాలు సేకరించటానికి వీలుగా రూల్స్‌లో చేర్చటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

స్త్రీల ఆస్తిని గురించి వారికి ఆ సదుపాయం ఇవ్వడం జరిగింది, స్త్రీ ధనం కాని లేక ఇతరాత్రా స్త్రీకి చెందే సంపూర్ణమైన అధికారం వుండే ఆస్తి కాని స్త్రీ సభ్యురాలికి సహజంగా ఒక కుటుంబంలో వున్నట్లయితే వారి కమతాలు కలిసి సీలింగుకు అధికంగా వున్నట్లయితే ఏ భూమి అయినా మనం తీసుకుంటామో దానిలో మిగిలిన సభ్యులకు వారి సమ్మతితో ఏది ఇస్తే అది తీసుకుంటామని చెప్పాము. స్త్రీ ధనం, ప్రాపర్టీ, ఆమెకు యాబ్సొల్యూట్ వాక్కు వున్న ఆస్తిలో ప్రొరేటా మాత్రమే తీసుకుంటాము, దామాషాలో తీసుకుంటాము. టోటల్ ప్రాపర్టీలో ఏ దామాషాలో ఆమె ప్రాపర్టీ వుంటుందో ఆమె దగ్గర నుండి ఆ దామాషాలో తీసుకుంటామనే ప్రత్యేక సదుపాయం స్త్రీకి కల్పించడం జరిగిందని మనవిచేస్తున్నాను మన సంఘంలో స్త్రీకి ఆ సదుపాయం ఇవ్వకపోతే ప్రమాదం వుంది ఆ ఫ్యామిలిలో వారంతా కలిసి ఆ స్త్రీకి చెందిన ప్రాపర్టీని సర్‌ప్లస్‌గా చూపి ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం వుంది. అటువంటప్పుడు మిగిలిన ప్రాపర్టీకి అధికారం కల్పించే పరిస్థితి వుండదు. కల్పిద్దాం అని చట్టంలో వ్రాసినా అది అమలులోకి రాదు.

ప్రాం అనాదిగా వున్న హక్కులు మం ం లేకుండా చేసే వారం అవుతాము కనుక ఆ దుమపాలసం ఏర్పాటు జరిగిం ని మనవిచేస్తున్నాను తరువాత యీ అసంగా తీసుకున్నటువంటి భూమి ఎవరికి పం చి పె ట్ట బ డు తుం ద నే దాని గురించి స్పష్టంగా ప్రయారిటీ యివ్వడం జరిగింది ఎవరికైనా బలహీన వర్గాలకు యివ్వ వలయము కావాలని వస్తే దానికోసరు ముందు కేటాయించడం జరిగింది సాహాయము కోసరు యివ్వడము, ఇవ్వడము అని దానిలో 50 శాతము కంటే ఎక్కువ కాకుండా హరిజనులకు గిరిజనులకు యివ్వాలనే ప్రయారిటి యిందులో పెట్టడం జరిగింది బహుశః సభవారు హర్షిస్తారు, ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. పరిహారము అంటే నష్ట పరిహారము అనుకోడానికి వీలు లేదు It is not to be called compensation. The term "compensation' is no longer valid. ఏదో కొంత భూమి మనము అదనంగా వున్నటువంటిదానిని స్వాధీనము చేసుకుంటున్నాము, దానికి గాను వారికి కొంత రొక్కం మామూ చెల్లించడం జరుగుతుంది దాని గురించి కూడా స్పష్టంగా చెప్పాము తీసుకున్నటువంటి అదనమైన భూమి మొత్తం 50 రూపాయల శిస్తు చేసిన మీద ఆ శిస్తు 50 రెట్లు అని చెప్పాము, ఆ తరువాత తగ్గుతూ తగ్గుతూ వెనుకకు వెళ్ళ రెట్లు తగ్గిపోతుంది బహుశః. కొన్ని భూములు అనంతపురము జిల్లాలో ఎకరాను రెండు మూడింటికి అమ్మేదు పోయే అవకాశం కూడా వుంది ఆ లెక్కన యీనాడు యిది చేయకపోతే యీ విధంగా తగ్గించి పెట్టకపోతే ఎవరూ సిఫార్సు చేసే పరిస్థితి కూడా వుండదు ఆ స్కీముగా ప్రభుత్వాని కి ఈ సమయములో వుండాలని మనవి చేస్తు న్నాను అందుకని కొన్ని కొన్ని సందర్భాలలో మనము యిస్తున్న రొక్కం సగణ్యంగా వుంటుంది, చాలా భాగం నెగ్లిజిబుల్‌గా వుంటుంది. అది తప్పనిసరిగా ఆ విధంగా చేయవలసి వచ్చింది అది చేయకపోతే ముందుకు సాగే విషయము గాదు కెపాసిటీ ఆఫ్ పేమెంటు చూచి ఆ భూమి యొక్క రకాన్ని చూచి వారి సమస్యలు యివ్వడమేగాని సబ్‌స్టాన్షియల్ కాంపెన్సేషన్ అనే పద్ధతి చూపడం జరగలేదు. అది చూపడం అంగీకరించి ముఖ్యమంత్రుల సమావేశములో దీని గురించి స్పష్టంగా ఒక నిర్ణయము తీసుకోవడం జరిగింది ఏదో యిచ్చిన వారము అవాలనే ఉద్దేశమేగాని నిజముగా దానికి ప్రతిఫలము యిస్తామనే మాట గాదు. అంతేగాకుండా ఎవరికైనా మనము భూమి కేటాయిస్తున్నామో వారి దగ్గర నుండి కూడా పది కిస్తుల మీద ఆ భూమికి ల్యాండ్ రెవిన్యూ 50 రెట్లు మనము వసూలు చేయాలని వుంది అంటే మనకు ఎంతైతే వస్తుందో దాదాపు అంతే వారికి యివ్వడంగాని అంతకంటే ఎక్కువ యిచ్చే స్తోమతలేదు, యివ్వవలసిన అవసరము లేదని యిందులో పెట్టాము. ఎక్కడైతే రక్షిత కౌలుదార్లు వున్నారో తెలంగాణ ప్రాంతములో రక్షిత కౌలుదార్లు ఏ భూముల మీద అయితే వున్నారో, ఆ భూములు ప్రభుత్వానికి సరండర్ చేయబడిన పక్షములో వారి రక్షణ కొనసాగ బడుతుందని చెప్పడం జరిగింది అది చాలా అవసరము. కౌలుదారులకు రక్షణ యిప్పించాలనే ఉద్దేశముతో అది చేయడం జరిగింది రక్షిత కౌలుదారులు వున్న చోట అది వర్తిస్తుంది. ఇంకొక చోట వర్తించడానికి వీలు లేదు.

ఆంధ్రప్రాంతములో యిలాంటి ఈ కౌలుదారు చట్టము లేదుగాబట్టి అక్కడివారికి యీ రక్షణ కల్పించే పరిస్థితి లేకుండాపోయింది. ఇందులో పెనాల్టీస్ కూడా విధించడం జరిగింది. ఎవరైనా ప్రొవిజన్సును ఉల్లంఘించినట్లయితే వారికి రెండు వేల రూపాయలు He shall be punishble with imprisonment for a term which may extend to two years or with fine which may extend to two thousand rupees or with both. యివి రెండుకూడా విధించడం జరిగిందని మనవిచేస్తున్నాను కాబట్టి యిందులో అవకతవకలు జరుగకుండా కావలసిన కట్టుదిట్టాలు చేయాలనే వుద్దేశముతో యిది చేశామని మనవిచేస్తున్నాను అంతే గాదు, యీ పూర్తి కార్యక్రమాన్ని 31 డిశంబరులోగా పూర్తిచేసేటటువంటి వుద్దేశముతో దీనికి సంబంధించిన నిబంధనలు తయారుచేయడంగాని దీనిమీద వచ్చే ఆదేశాలు, ఆ ఆదేశాలు అమలుపరచడముగాని, యీ కార్యక్రమం అంతా ఒక టైముబౌండు పద్ధతిలో ఏ సమయములో ఏది జరుగాలి అనే పద్ధతిలో రూపొందించి అమలుజరుపబడుతుందని మనవి చేస్తున్నాను. ఇంతవరకు కొంత బేసిక్ డాటా గ్రామాలనుండి వచ్చింది, ఒక నెలలో, మామూలు పరిస్థితులలో 6 నెలల్లో రానటువంటి బోగట్టా నెలరోజుల్లో సేకరించాము, అది తహసిల్ ఆఫీసు చేరింది, ఇంకా పదిరోజుల్లో, పదియవ ఆగష్టువరకు బ్రేకప్ దొరికితే అవకాశము వుంది కలక్టర్లు, రెవిన్యూ డిపార్టుమెంటులో వున్న అధికారులు అంతా దాదాపుగా యీ పనిమీదనే కేంద్రీకృతమై వున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. మొత్తానికి మన దగ్గర వున్నటువంటి అధికార యంత్రాంగము it can rise to the occassion if necessry అనే విషయాన్ని మాత్రము ఏదైనా అత్యవసర పరిస్థితి వచ్చింది, ఫలానా సమయములో మీరు చేసి చూపించాలంటే దానిని చేపట్టి ఆ కార్యక్రమానికి వారు తప్పకుండా విజయము సాధిస్తారు. మనకు కావలసిన సహాయము చేస్తారు ప్రభుత్వముయొక్క కమిట్‌మెంట్‌ను నిలబెడతారనే నమ్మకము నాకు కలుగుతున్నది. అయితే అధికార యంత్రాంగముపైననే నూటికి నూరుపాళ్లు ఆధారపడి వుండడము లేదని మనవిచేస్తున్నాను దానికి కరక్టివ్స్‌ను ఎప్పటికప్పుడు అప్లయిచేయవలసిన అవసరము వుందని గుర్తిస్తున్నాను దానికి యీ చట్టములో యీ విధమైన ఏర్పాటుచేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. పోతే దీనిని 20 ఆగష్టులోపల పాసుచేసుకుంటే, మా టైముటేబులు ప్రకారము బాగుంటుందని మనవిచేస్తున్నాను. సెలక్టుకమిటీలో మూడునాలుగు రోజులు చర్చించి 16 వ తేదీన రీజినల్ కమిటీకి పంపించి, వారివద్ద ఒకటి రెండు రోజుల చర్చ అనంతరము, యిక్కడికి తీసుకువచ్చి, 20, 22 ఆగష్టువరకు పాసుచేస్తే, రాష్ట్రపతి ఆదమోము కావలసి వుంటుంది, కనుక యీ నెలాఖరులోగా పూర్తిగా చట్టము అయిపోయింది అనే మాటవస్తే తక్కిన కార్యక్రమము తొందరగా సాగుతుంది. మనము అనుకున్న టైముటేబులు ప్రకారము సాగుతుందని మనవిచేస్తున్నాను. దీనిలో వున్నటువంటి మాత్రాలలో సిద్ధాంతాలతో ఏకీభవించేవారు చాలామంది వున్నారు, నూటికి 90 మంది ఏకీభవించేవారే. అందులో ఏమైనా హెచ్చుతగ్గులు వుంటే, ఏమైనా చెప్పవలసివస్తే. ఏమైనా తేడాలు వుంటే, సెలక్టుకమిటి స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించవచ్చు. ఇప్పటికి దీనిని ఆమోదించవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ వై. వెంకటరావు :—డబుల్ క్రాప్ డిఫినిషన్ చాలా హార్డ్‌షిప్ క్రియేట్ చేసేదిగా వుంది....

శ్రీ పి.వి. నరసింహారావు :—మీరు వుపన్యాసాలు చేస్తారుగదా ...

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ప్రైవేటు డెట్స్ బ్యాంకు డెట్స్ గురించి ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయాలి.

Sri P. V. Narasimha Rao :—When land vests with Government, it vests free from all encumbrances. So far as Banks are concerned, we have given a certain protection that what we pay by way of the amount on account of these lands, bank debts become the first charge on this amount, and for the rest it becomes an unsecured dept against the other property of the man concerned.

శ్రీ కె.వి ఆర్ ఎస్. పద్మనాభరాజు :...ఎండోమెంట్స్ ప్రాపర్టీస్ గురించి చెప్పలేదు వాటిని ఒక్కొక్కరు పం రెండువందల ఎకరాలు ఎంజాయ్ చేస్తున్నారు. దానిగురించి చెప్పాలి.

శ్రీ పి వి నరసింహారావు :—దానిగురించి స్పెషల్‌గా పెట్టాము, ఎండోమెంట్స్ ప్రాపర్టీస్‌ను వంద ఎకరాల భూస్వామి వుంటే, యిప్పటికే అనుభవిస్తున్నారు కౌలుదారు హోదాతో. వారికి అవి దక్కవు అని చెప్పాము. ప్రొవిజన్ వుంది, చూడండి దానిగురించి ఖచ్చితంగా నిర్ణయము చేశాము. అది వారికి దక్కవు, వారి కమతాలలో చేర్చడం జరుగుతుందని చెప్పాము.

Sri B. Ratnasabhapathi :—Sir, I beg to move the following amendment :

"That the bill may be referred to elicit public opinion."

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సుదీర్ఘమైన వుపన్యాసము చేసినప్పటికి కూడా సందేహాలు చాలావరకు నివృత్తి కాలేదని చెప్పడానికి విచారిస్తున్నాను దాదాపు 10 ఏండ్లుగా జరిగినటువంటి వ్యవహారమంతా ఆలోచనచేసి చూస్తే యీ రోజున తీసుకువచ్చినటువంటి లెజిస్లేషన్ ఒక ముఖ్యమైనటువంటి లెజిస్లేషన్ అని చెప్పడానికి నేను ఏమి సందేహించడం లేదు. కాకపోతే మనకు స్వాతంత్ర్యము వచ్చినది మొదలుకొని యిది మొదటితడవకాదు; యిలాంటి లెజిస్లేషన్ తీసుకురావడము.

ఆంధ్రరాష్ట్రంగా ఉన్నప్పుడు లక్కరాజు సుబ్బారావుగారి అధ్యక్షతన ఒక కమిటి వేశారు దేశంలో ఉన్న కమతాలన్ని విచారించి ఒక రిపోర్టు తయారు చేశారు. అప్పుడు కూడా ఒక చట్టం చేశారు. హైద్రాబాదు రాష్ట్రంగా ఉన్నప్పుడు హైద్రాబాదు రాష్ట్రంలో అలాంటి చట్టం ఒకటి తెచ్చారు. డ్రాస్టిక్ పవర్సుతో వారు చట్టం తెచ్చారు. కాకపోతే ఆ చట్టం అమలుకాలేదు. ఆ తరువాత ఇంటెగ్రేటెడ్ స్టేట్ అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత 1961 లో ఒక చట్టం తెచ్చారు. రెండు ప్రాంతాలలో ఉన్న విషయాలు

ఆలోచనచేసి ఒక చట్టం తెచ్చారు బిల్లు సెలక్టు కమిటీకి వచ్చింది ఆ సెలక్టు కమిటీలో పనిచేసే అదృష్టం అప్పుడు నాకు కలిగింది అప్పుడు సంపూర్ణంగా సుదీర్ఘంగా ఆలోచించి ప్రతి విషయం లీగల్‌గా తుణ్ణంగా ఆలోచించి ఎన్నో విషయాలు సేకరించి చట్టం చేశారు. కాని ఆ చట్టం అమలు కాకుండానే మరొక చట్టం తెస్తున్నాము ఇదయినా ఆఖరు కాదు. ఇదే ఆఖరు అనుకోవడానికి వీలులేదు: యీ లాండు రిఫారమ్స్ అనేది సిద్ధాంతరీత్యా విబేధించడానికి అవకాశం లేదు. అందరకూ సోషలిస్టు నెససిటి అనేది అవసరం అని కాకపోతే యీరోజు తెచ్చే లెజిస్లేషను ఒక పక్షానికి తెస్తున్నారు అగ్రికల్చరల్ సెక్టారు చాలా వీక్ సెక్టారు. ఆదాయాలు లేవు సంపాదన లేదు. భారతదేశంలో ఉన్న వ్యవసాయరంగము లాభంగా లేదు. దీనికి పరిమితి ఎందుకు? ఇందులో తప్పులేదు కాకపోతే ఇతర రంగాలలో ఉన్న ఆదాయాలు సంపాదినా చూడాలి అటువంటివారికి పరిమితిలేకుండా వాటికి చట్టంలేకుండా ఒక రంగంలోని ఒక సెక్షనుకు మాత్రము వర్తించే చట్టం తేవడం అన్యాయం. సిద్ధాంతరీత్యా అన్ని రంగాలకు యీరోజు వచ్చే ఆదాయాలకు సంపదలకు పరిమితులు కావాలి. అలాగ ఎందుకు చేయలేదు? మొన్నకూడ చెప్పాము. అర్బన్ సీలింగ్సు ఉన్నప్పుడు పార్లమెంటు ఒక చట్టము చేయాలన్నప్పుడు పార్లమెంటు చేస్తారా లేదా అనేది ఉంది ఇప్పుడు ఎలాగ చేస్తారో తెలియదు కాని ఇది మన రాష్ట్రానికి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన విషయం. అర్బన్ సీలింగుపయిన ఆస్తులపయిన ఒక లిమిట్ తేవడానికి మన పరిధిలో మన స్టేట్ లిస్టులో ఉంది అది చేయకుండా పార్లమెంటుకు వదలి రాజకీయ కారణాల వలన కేంద్రానికి ఇవ్వడం అన్యాయం. పట్టణ ఆస్థులపయిన, గ్రామీణ ఆస్థులపయిన వ్యవసాయ భూములపయిన పరిమితి ఉంది కాని పెద్దపెద్ద ఇండస్ట్రీస్ ఉన్నాయి. అన్ ఎరన్డ్ ఇన్‌కం ఉంది. కొన్నికోట్ల రూ.లు బ్లాక్‌మని ఉంది. వాటిపయిన పరిమితులు లేవు పరిధులు లేవు. వారి సంపద వారు అనుభవించవచ్చు. రయితులకు ఏ విధమైన లాభం ఉండడంలేదు. డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ జస్టిస్ ఉండాలి. ఇతర ఆస్థులపయిన సంపాదనపయిన కూడా సీలింగు రావాలి. లేకపోతే అన్యాయం అవుతుంది మొన్ననే ఆల్ ఇండియా స్వతంత్రపార్టీ వారు మద్రాసులో సమావేశమయి ఒక రిజల్యూషను పాస్ చేశారు ఇప్పటి పరిస్థితులలో అది చదివి వినిపించడం మంచిదని భావిస్తున్నాను.

"Peasant proprietors who form 49% of the population should be assured of economic holdings without uneconomic ceilings reducing production or the utility of their investment or without condemning them to a permanently low living standards unrelated to standard of living in other sectors. Landless labour constituting 13% of the population should have priority for all lands made available by the strict enforcement of economic ceilings and from vast areas of cultivable waste land," ఇది ఎందుకు చదివినానంటె యీరోజు దేశంలో స్వతంత్రపార్టీ పయిన ఒకదుష్ప్రచారం జరుగుతున్నది మా పార్టీ భూస్వాముల పార్టీ, కాపిటలిస్టుల పార్టీ అని; లాండు రిఫారమ్స్ పరిమితికి వ్యతిరేకమనే ప్రచారం ఉన్నది. అది కాదని చెప్పడానికే యీ స్టేట్‌మెంటు చదివాను.

తరువాత గరిష్టపరిమితులు దేనిపయిన ఆధారపడిఉండాలనేది ఒకటి ఉంది. పన్నెండు ఎకరాలు, పద్దెనిమిది ఎకరాలు అన్నారు, నానా రకాలైన పరిమితులు ఇచ్చారు. దేనిపయిన ఆధారపడి యీ పరిమితులు పెట్టారు? ఎకనమిక్ హోల్డింగు అన్నారు. ఆర్బిట్రరీగా ఒక నిర్ణయం చెప్పారు దానిపయిన స్వతంత్రపార్టీ చెప్పారు. మొదట సీలింగుకు ఎకనమిక్ హోల్డింగు ఏ ఏ రేజి పయిన ఏ ప్రాంతంలో ఏపరిస్థితిలో ఎకనమిక్, హోల్డింగు అవుతుంది అనేది కాల్క్యులేట్ చేసి అంతటంతో గగ్గుండా ఎప్పుడు ఆదాయం ఉంటుందో ఆలోచన లేకుండా ఆర్బిట్రరీగా చేస్తే భవిష్యత్తులో అగ్రికల్చరల్ ప్రొడక్షను దెబ్బ తింటుందన్నాము. రేషనల్ బేసిస్ పయిన ఎకనమిక్ హోల్డింగు నిర్ణయించాలి. ఇది ఒక స్వతంత్రపార్టీ కాదు చెప్పింది యునైటెడ్ నేషన్సు వారుకూడా చెప్పారు. ఆ యునైటెడ్ నేషన్సు పబ్లికేషనులో ఒక సెక్షను చదువుతాను.

"In many underdeveloped countries the question of what acreage constitutes a minimum of economic holding in the sense of what acreage will permit full utilisation of the farmer's equipment is less important than the question of what acreage provides subsistence minimum. In other words the standard is measured not in terms of a necessary cycle of operation but of a minimum standard of food consumption. యీదేశంలో జరిగేది ఏమంటె ఒక కమతం నిర్ణయించిచూస్తే ఆకమతాన్ని ఒక జత బులక్సు, ట్రాక్టరు, టూల్సు మొదలయినవాటితో వ్యవసాయం చేస్తారు. కేవలం వారి బ్రతుకుతెరువుకు కాదని ప్రొడక్షను మీదనే ఆధారపడిఉంది. భారతదేశంలో చూస్తే ఇక్కడున్న హోల్డింగ్సు చెప్పడాని వీలుకాదు. చిన్న చిన్న కమతాలు చాలాఉన్నాయి. అర ఎకరం ముప్పాతిక ఎకరం 75 సెంట్లు ఇలాగ స్మాల్ సైజు ఫార్మర్సు ఉన్నారు యీరోజు గరిష్ట పరిమితి ఏర్పాటు చేసేటప్పుడు ముఖ్యమైనది ఇండస్ట్రియల్ సర్వే చేయాలి తరువాత గరిష్టపరిమితి ఎంతయినా పెట్టవచ్చు. వెస్టరన్ కంట్రీస్‌లో అగ్రికల్చర్ అంతా ఇండస్ట్రియలైజు అయింది. ఇక్కడమనకు కావలసిన తీడిగ్రీలు ప్రొడక్షన్ చేసేపరిస్థితిలు మాత్రమే ఉన్నాయి డెవలప్డ్ కంట్రీస్ చాలా అడ్వాన్సుగాఉన్నాయి. వారు పూర్తిగా మెకనైజుచేశారు. వారి రిపోర్టు కూడా చదివానునేను. మెకనైజు జరిగిన తరువాత బాగా డెవలప్ అయింది. మంచిసీడ్సువాడాలి, బెటర్ ఇన్వెస్టుమెంటు వాడాలి కేవలంఈరోజున భూమి అంతా జనానికి ఈక్వలుగా పంచితే ప్రొడక్షను ఎక్కువఅవుతుందా The twin objectives of land reforms are higher production and social justice ఒకటి హైప్రొడక్షనుకావాలి రెండవది సోషల్ జస్టిసుకావాలి ఇప్పుడే చీఫ్ మినిస్టరుగారు చెప్పారు. ఈరోజు ల్యాండురిఫార్మ్సు ఇన్‌ట్రడ్యూస్ చేసినప్పటికికూడా మొత్తంభూమిపైన ఆధారపడిఉన్న వాళ్ళందరకూ భూములు ఇవ్వలేము. ఎంప్లాయిమెంటు చూపించలేము, అందరికి భృతిచూపించలేము, వృత్తి చూపించలేము కాని కొంతవరకు చూపించవచ్చునిఅన్నారు. చేసేది భూ నా

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలి. ఈరోజు 70% ఆఫ్ ది పాపులేషను అగ్రికల్చర్ మీద ఆధారపడిఉన్నమాట నిజం. కాని ఒక ఎకనామిస్టు చెప్పాడు. After ten years pressure on land will be reduced to 40%, ఈరోజు చేస్తున్నటువంటి ల్యాండ్ రిఫారమ్సు ఆరోజు ఉపయోగపడుతుందా అనే ఆలోచనకూడా చేయాలని కోరుతున్నాను కనుక ఏరోజుకైనా అగ్రికల్చరును ఇండస్ట్రియలైజు చేయాలి. అలాగచేయకపోతే ప్రొడక్షను పెరగదు. ఈ దేశంలో ఏఇండస్ట్రీ ప్రాధాన్యతనిచ్చినా చేయకపోయినాకాని పాపులేషనుఅన్న ఇండస్ట్రీ ఎక్కువ ప్రాధాన్యతచేయడం జరుగుతున్నది. 10 సంవత్సరాలతరువాత మనకున్నటువంటి పాపులేషనుకు ఈరోజున మనం ప్రయత్నంచేసి ఉత్పత్తి చేస్తున్నటువంటి ఫుడ్ గ్రెయిన్స్ సంపూర్ణంగా సప్లయిచేయలేనప్పుడు మనప్రొడక్షను పడిపోయింది. It is falling too short of our needs. కనుక 10 సంవత్సరాలతరువాత మనఫుడ్ ప్రొడక్షన్ ఎలాఉంటుంది, ఆ పాపులేషనుకు మనం ఫుడ్ సప్లయి చేయగలుగుతామా అనే విషయంకూడా ఆలోచనచేయవలసిన అవసరంఉంది. ఈరోజు గరిష్టకమతాలు మనం నిర్ణయించినప్పుడు ఎకనామిక్ హోల్డింగు అనేది బెటర్ ఇన్వెస్టుమెంటుకు ఫుల్లర్ యుటిలైజేషను ఆఫ్ ఇన్వెస్టుమెంట్సుకు వీటిటన్నింటికి అనుకూలంగాఉండేట్లు చేయవలసిన అవసరంఉందని చెబుతున్నాను. లక్కరాజు సుబ్బరాజుగారు చాలా విషయాలు డిటెయిల్డుగా సర్వేచేసి ఇన్వెస్టిగేటుచేసి రిపోర్టువ్రాశారు. అందులో ముఖ్యమైనటువంటి దేమంటే "it has been increasingly recognised that land is not being treated as a means of investment but only a means of livelihood." He further stated that a large majority of holdings in the State are uneconomical; it disclosed also that inadequacy of holding is two-fold; in the first place the holdings are not large enough to promote a rational utilisation of agricultural resources and secondly they are not large enough to provide even a moderate standard of living for the cultivator and his family; the criteria of the first aspect is agricultural efficiency and of the second, human need; the first results in low standards of agriculture and the second in poor standard of living for the agriculturists." కనుక ఈరెండు దృష్టిలో పెట్టుకోవలసినటువంటి పరిస్థితి ఉంది. ఈరోజు అగ్రికల్చరిస్టుకు వచ్చేఆదాయం ముఖ్యంగా చూసుకోవాలి. ఆతరువాత అగ్రికల్చరలు ఆపరేషన్సులో ఎఫిషియన్సీ ఉండేట్లుకూడాచూడాలి. అగ్రికల్చర్ అన్నది లాభదాయకంగా రెమ్యూనరేటివుగా ఉండేట్లుకూడా చూడవలసినటువంటి పరిస్థితిఉన్నది. కాబట్టి ఈరెండు ఆబ్జక్ట్సును దృష్టిలో పెట్టుకోవలసినటువంటి అవసరంఉంది. తరువాత చీఫ్ మినిస్టరుగారుచెప్పారు. 1961 సంవత్సరంనుంచి మనకు ఒకరమైనటువంటి యాక్టు అమలులోఉంది. మనకు ఉన్నటువంటి కమతాలన్నిటిలో ఎవరికి ఎంతభూమి ఉన్నది వివరంగా తీసుకోకపోవడం ఒప్పుకోతగిన విషయంకాదు. అటువంటి స్టాటిస్టిక్సు లేవనిఅనడం చాలా విచారించవలసినవిషయం మొన్ననే రికార్డ్సు ఆఫ్ రైట్సు యాక్టుకూడా మనంపాస్‌చేశాము దానినిబట్టి అయినాకాని ఉన్నవిషయాలన్నీ మనచేతిలోఉండాలి. మనస్వాధీనములోఉండాలి. లేవంటే నేను ఏమిచెప్పగలను. ఈరోజు ఆబ్జక్ట్సు అండ్ రీజన్సులో తెలియజేశారు

మాదగ్గర వివరాలన్నీ పూర్తిగాలేవు కనుక మేము ఏకమతానికి ఎంతవస్తుంది లేక ఎంత సర్ప్లస్ ల్యాండు అవైలబులుగాఉంది దానిని ఎట్లా పంచగలుగుతాము అనే వివరాలు చెప్పలేమన్నారు. అది సంతోషించవలసినవిషయం. ఒక నెలరోజుల లోపల ఆ స్టాటిస్టిక్స్ కలెక్టు చేస్తామని ముఖ్యమంత్రిగారుచెప్పారు. ఆస్టాటిస్టిక్సు ఇక్కడ అందజేస్తే చాలాబాగుండేది. రాయలసీమ ఏరియాలో ఇంతఉందని, కోస్తాలు ఏరియాలో ఇంతఉందని తెలంగాణావిషయంలో ఇంత ఉంద ని చెబితే దానినిబట్టి ఏవిధమైనటువంటి క్రయిటేరియాపైన ఈహోల్డింగ్సును నిర్ణయించారని తెలుసుకోవడానికి అవకాశం ఉండేది. కాని ఒకటి మాత్రం తెలియజేస్తున్నాను. యాక్ట్సు అన్నీ కూడా ఎంత లోప భూయిష్టంగా తయారు చేస్తున్నారో మనం కూడా మనస్సులో పెట్టుకోవాలి. రేపు సెలక్టు కమిటీకి పోయినప్పుడు కూడా ఈ ఆలోచన ఉండాలని చెబుతున్నాను 1961 చేసినటువంటి యాక్టు పూర్తిగా అమలు జరిగితే దాదాపు 74,000 ఎకరాల సర్ప్లస్ లాండు మనకు ఉంటుంది. ఇది అంతా కూడా కావలసిన వాళ్లకు డిస్ట్రిబ్యూట్ చేయవచ్చునని చెప్పారు. కాని జరిగినటువంటి అనుభవం రీత్యా చూస్తే 191 ఎకరాలు మాత్రమే సర్ప్లస్ లాండుగా దొరికింది. ఈ యాక్టు అంతా ఏమి అయింది? ఎందుకు ఇంప్లిమెంటు చేయలేదు? చేస్తే 191 ఎకరాలు మాత్రమేనా వచ్చేది అని అడుగుతున్నాను? కరక్టు స్టాటిస్టిక్సు మన దగ్గర ఉంటే కాని ఈ లాండు రిఫారమ్సు యాక్టుకు అర్థం ఏమన్నా ఉందా అని సందేహాస్పదం అవుతుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు క్లాస్ 1 అంటే రెండు పంటలు పండే మాగాణిభూమి 12 ఎకరాలని నిర్ణయించామని అన్నారు. అది ఏ బేసిస్‌పైన నిర్ణయించారని అడుగుతున్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి: — వారు అమెండుమెంటుకు కారణాలేమిటో చెప్పాలి కాని బిల్లుయొక్క వివరాలలోనికి పోతున్నారు. ఈస్టేజిలో వివరాలలోనికి పోవలసిందికాదు.

శ్రీ వై. వెంకటరావు: — డిటెయిల్సులోకి తప్పకుండా పోవచ్చును మీఅబ్జక్షను అంత సరిఅయినదికాదు.

శ్రీ బి. రత్నసభాపతి: — ఏబేసిస్‌మీద ఈస్టాండర్డు హోల్డింగ్సు అన్నది నిర్ణయించారో వివరంగా చెప్పాలని చీఫ్ మినిస్టరుగారిని అడుగుతున్నాను. సంవత్సరమంతా సంపూర్ణంగా నీళ్లు వచ్చేటటువంటి పొలములో ఇంత ఆదాయము వస్తుందని చెప్పి ఈ ఫ్యామిలీ హోల్డింగ్సు నిర్ణయించారా లేదా అనే విషయము కూడా తెలియజేయాలి. అసలు యజమానికి రెమ్యూనరేటివ్ ఉందాలేదా అని చూడవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. ఇప్పుడు మనకు కొన్నిస్టాటిస్టిక్సు ఉన్నాయి. The per capita net return from each area per acr

అన్నదికూడా పెద్దలు కొంతమంది రీసెర్చిచేసి చెప్పారు. సి హెచ్. హనుమంత రావుగారు అన్నవారు మన ప్రెసిడెంట్ బ్రదర్ ఆఫ్. సి. హెచ్. రాజేశ్వరరావుగారు ఒక బ్రహ్మాండమైన పుస్తకం వ్రాశారు. అందులో క్లియరుగా తెలియచేశారు. ఈరోజు 3 ప్రాంతాలలోను ఎకరా కి ఎంతఆదాయం వస్తున్నదో తెలియజేశారు అది ఇదివరకు ఇక్కడ డిస్కషన్ జరిగింది. తెలంగాణాలో ఎకరానికి వచ్చేటటువంటి ఇన్‌కం 43-37 న పై. లు కోస్టల్ డిస్ట్రిక్ట్సులో ఎకరానికి వచ్చేటటువంటి ఇన్‌కం 220 రూ లు రాయలసీమలో ఎకరానికి వచ్చేటటువంటి ఇన్‌కం 29-37 న. పై లు అన్నారు ఈమూడు ప్రాంతాలలో ఉన్నటువంటి సారవంతాన్ని బట్టి, పరిస్థితులనుబట్టి, సౌకర్యాలనుబట్టి వ్యవసాయం ఏవిధంగా ఉంది తెలియ జేశారు. కోస్తల్ డిస్ట్రిక్ట్సులో ఉన్న క్లాస్ ఎ లాండ్సులో వారి నికరాదాయం 2,676 రూ. లు వస్తున్నది. ఇది ఒక కారుకు వస్తున్నది. రెండుకారులు ఎత్తు కుంటే దాదాపు 5,000 రూ. ల చిల్లర వస్తుంది. అప్పుడు నెలకు లెక్కవేస్తే 400 రూ. లు ఆఫ్యామిలీకి వస్తుంది 400 రూ. లే నికరం కావాలని అంటే వారు కాన్‌ట్రడిక్టుచేయండి. దానికి వేరే లెక్కలు ఇవ్వండి. సైంటిఫిక్ లైన్సుపైన కలక్టు చేసినటువంటి స్టాటిస్టిక్సుపైన నన్ను డిస్‌ప్రూవ్ చేయమని అడుగుతున్నాను. ఇది కాదంటే చెప్పండి. ఈరోజు 5 వేలు ఆదాయం వచ్చేటటువంటి కమతంలో నెలకు లెక్కవేస్తే 400 రూ. లు అవుతుంది. This is as good as a clerk's salary. కనక యీరోజు గ్రామీణప్రాంతాలలో ఉన్నటువంటి ఒక కుటుంబానికి 400 రూ. లు ఆదాయం కలిగినటువంటి ఒక హోల్డింగును యిస్తున్నారు. ఈనాడు దేశంలో ఉన్నటువంటి 75 కుటుంబాల యిండస్ట్రియలిస్ట్సుకి అన్ లిమిటెడ్‌గా వాళ్ళకు డబ్బును ఆస్తినిఅంతా ప్రోగుచేసుకునేటటువంటి పరిస్థితిలో ఆర్థిక విధానం చేస్తున్నారని మనవిచేస్తున్నాను. రాయలసీమకు వచ్చేటప్పటికి సాలుకు 15, 12 రూపాయలు మాత్రం ఆదాయం వస్తుంది. అంటే నెలకు 125 రూ. లు ఆదాయం వచ్చేటటువంటి కమతాన్ని రాయలసీమలో యిస్తున్నారు. అంటే ఒక ప్యూన్‌కు వచ్చేజీతం వస్తున్నదన్నమాట. గౌరవముగా బ్రతుకుతున్నటువంటి యెన్నో తరాలుగా వస్తున్నటువంటి రైతుకుటుంబానికి మీరు సృష్టించేటటువంటి కమతం యెంత అంటే నెలకు 125 రూ. లు ఆదాయం వస్తుంది ఒకప్యూన్‌జీతం యిచ్చినట్లు యిస్తున్నారు. రెట్రాస్పెక్టివ్ అని చెప్పారు. దీనియొక్క సాంటిటీ యేమిటో నాకు తెలియదు. మీరు 1971 సం జనవరి 24 నుంచి యీచట్టము వర్తిస్తుందని అంటే రెండువిషయాలు చెప్పదలచుకున్నాను. I do not know whether it stands legal security or not but morally it is indispensable. ఒకవేళ ఆ భూమి వి ఆ రో జు నుంచి యింతవరకు అమ్ముకొని వుంటే when it was not an offence, how is it you are going to characterise it

as an offence. You are going to panalise two persons. You are now making it an offence. ఇది చేయడం న్యాయమా అని అడుగుతున్నాను ఈ విధంగా మీరునిర్ణయించగలరా? ఎస్టాబ్లిష్ చేయగలరా? ఆరోజుచేసినటువంటిది తప్పులు చేసినాడని నేను అంటాను ఈరోజు రిజిస్ట్రేషన్ లేకుండానే యీ తెల్ల కాగితంపైన వ్రాసుకున్నాను, 71 ది 70 అని దిద్దుకుంటాను How is it you are going to establish it. Even in a white paper transaction it is valid. దేశంలో ఉన్నవాళ్లను అందరిని కూడా కోర్టులకు పంపించడానికి మీరిచ్చిన కాంపెన్‌సేషన్ డబ్బు అంతా అక్కడ ఖర్చు పెట్టడానికి ఉపయోగపడుతోందికాని This will not establish anything I want the Government to reconsider this thing. మనకు యిదివరకు సేల్స్‌టాక్స్‌లో ఉన్నటువంటి అనుభవము చాలు. రెట్రాస్పెక్టివ్‌తో చేసినందువల్ల నిరర్థకం అవుతుంది the spate of litigations will go upto the courts and it will be a total liquidation of the rural area. తర్వాత మన ముఖ్యమంత్రిగారు చెప్పినదానిలో కాంపెన్‌సేషన్ అన్న మాటేలేదు It is not valid. అన్నారు నిజమే 1971 సంవత్సరం నుంచి కాన్స్టిట్యూషన్‌లో యెన్ని అమెండ్‌మెంట్సు చేసినారో నాకు తెలుసు. దీనివల్ల క్రొత్తగా చెప్పవలసిన అవసరం లేదు దీనికి కాంపెన్‌సేషన్ లేకుండా చేసినప్పుడు మనకు క్రెడిషనల్ రైతు అనేవాడు దెబ్బ తింటాడు He is born in debt, lives in debt and dies in debt. He bequeaths his family in debt also అన్న విషయం మనకు తెలుసు భారతదేశంలో ఉన్నటువంటి క్రెడిషన్, ఘటం యేమిటంటే రైతుకు ఒక అప్పు మాత్రం పుట్టింది మొదలు తర్వాత ఉంటుందన్న సూక్తి కూడా మనకు తెలుసు కనుక యీరోజు అతని దగ్గర తీసుకున్నటువంటి భూమికి మీరు యే విధమైనటువంటి కాంపెన్‌సేషన్ యివ్వకపోగా దానిపైన ఆధారపడి చేసినటువంటి అప్పునకు కూడా మీరు యే విధమైనటువంటి మార్గం చూడకపోవడం మోరల్లీ యిన్‌డిఫెన్సబుల్. దానిని ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను ఈ నాడు ఇన్‌స్టిట్యూషనల్‌గా లాండ్ మార్టగేజ్ కానివ్వండి, కోఆపరేటివ్ బాంక్సు కానివ్వండి యిటువంటి వాటిలో చేసినటువంటి అప్పుకు అయినా గవర్నమెంట్ దానికి బాధ్యత తీసుకొని కాంపెన్‌సేషన్‌గా గాని మరొక విధంగా గాని రైతుకు సౌకర్యం కలిగించకపోతే యిప్పుడు ఉన్న రైతాంగానికి భుక్తి గాని ముక్తి కాని లేదని మనవిచేస్తున్నాను దీనిని సానుభూతిలో చూడండి You have the land-lords You have got the majority. You are not prepared to consider anything. Are we working in reference to land-lords ? మీరు అర్బిటరిగా, కేవలం ఒక పొలిటికల్ దృష్టితో పోతున్నారు కేవలం వ్యవసాయాభివృద్ధికి గాని యీ దేశ సంపదను పెంచడానికి గాని ఆ ఉద్దేశ్యంతో చేయడంలేదు ఎకనమిక్ ఒపీనియన్‌తో ఆదృక్పథంతో కాని చేయకుండా పోతున్నారు ఈ దేశంలో మీకు మెజారిటీ ఉంది మీరేమి చేసినా ఒప్పుకునే పరిస్థితిలు ఉన్నాయి కనుక కనీసం రైతు చేసినటువంటి ఋణం యే కారణం చేత చేసినా దానికి బాధ్యత వహించి తగిన సౌకర్యం యీ బిల్లులో ప్రొవైడ్ చేయవలసిఉంటుందని చెబుతూ విరమించుకుంటున్నాను

Mr Speaker :—Motion moved.

శ్రీ వి శ్రీకృష్ణ :— మౌలికమైనటువంటి యీ సంస్కరణను గురించి చర్చ దాదాపు సంవత్సరం నుంచి చాలా తీవ్ర రూపంలో దేశం అంతా తిరుగుతూ ఉంది వర్గాలు సంఘర్షణ పడుతున్నాయి దానివల్ల నష్టపడినటువంటి వర్గాలు చాలా ప్రతిఘటనలు ప్రారంభించింది బాధ పడేవారికి ఆశ అయితే ఉంది కాని యెంత దక్కుతుందో వారికి తెలలేదు ముఖ్యంగా యీ హౌస్‌లో కొంతమంది మన జాతీయోద్యమ సాంప్రదాయాలు ఎంతవరకు ఉన్నాయో కొంత ఆలోచించు కోవాలి కాని బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో మనం పోట్లాడినటువంటి జాతీయ పోరాటములో మనకు ప్రజలకు సామాన్య జనానికి యిచ్చినటువంటి వాగ్దానాలు 25 సంవత్సరములు మరచిపోయిన తర్వాత యిప్పుడు మరల గుర్తుకు వస్తున్నాయి. ఇప్పటికి మరల వెనుకాడేటటువంటి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి ముఖ్యంగా శాస్త్రీయ దృక్పథం అని చెప్పి ఒక వైపున ప్రిన్సిపుల్‌గా సీలింగ్‌కు మాకు వ్యతిరేకం లేదు యిది పెట్టవలసిందే అని మిగిలిన వాటికి యెందుకు పెట్టరని ప్రశ్న వస్తోంది బాంకులు జాతీయకరణ ప్రతిఘటించిన కారణం చెప్పమనండి కోర్టులకు వెళ్ళిన కారణం చెప్పమనండి నిజంగా వాటికి సీలింగ్ కావాలంటే వాళ్లను కూడా అదుపులో పెట్టాలంటే గుత్తు వ్యాపార సంస్థలను మొట్టమొదటి చర్యగా బ్యాంకులను జాతీయం చేస్తే కోర్టులకు వెళ్ళిన కారణం యేమిటి? రాజులకు రాజ భరణాలు తగ్గిస్తే కోర్టులకు వెళ్ళిన కారణం యేమిటి? సామాన్య రైతులు కష్టపడి ఋణపడిపోయిన వారు చాలా బాధ పడుతూ ఉంటే బాధ పడే వాళ్ళ తరఫున మనం ఆ రోజున జస్టిఫై చేయడానికి ప్రయత్నం చేశామంటే యీనాడు లాండ్ సీలింగ్‌ను యెవరైతే ప్రతిఘటన చేస్తున్నారో వాళ్ళు ఆ రెండు విషయాలు ప్రతిఘటిస్తున్నారు వాళ్ళకు కాంపెన్‌సేషన్ యివ్వడంలో మన దేశం నష్టపడకుండా సామాన్య ప్రజలు డబ్బు అంతా వాళ్ళకు యెందుకు కట్టాలి? కాకులను కొట్టి గ్రద్దలకు యెందుకు వేయాలి? నష్టపరిహారం వారికి పూర్తిగా ముట్టడానికి రాజ్యాంగ చట్టాన్ని సవరించడంలో దాదాపు పార్లమెంటులో రెండు వంతులు మెజారిటీ రాకుండా చివరకు మరల యెన్నికలు రావడానికి కూడా కారకులు అయ్యారు రైతు అంటే ఎవరు? ఋణపడిన రైతు యెవరు? గ్రామీణ ప్రాంతాలలో యింతవరకు వచ్చినటువంటి ఋణంమీద ఇండస్ట్రియలిస్ట్స్ మీద తీసుకున్నటువంటి మొత్తం రిపోర్టు అంతా యెక్కువభాగం ఋణపడినవాళ్ళు సామాన్య రైతులు, చిన్న రైతులు—కాని భూస్వాములు మాత్రం కాదు భూస్వాములు ధాన్యం అమ్ముకుని మార్కెటులో దాచి చివరిలో అమ్ముకుని యెక్కువ లాభం ఆర్జిస్తారు ఆ డబ్బు తీసుకువెళ్ళి నెలకు 2 రూ లు 5 రూ లకు యీ పేద రైతుకు వడ్డీకి యిచ్చి ఋణగ్రస్తులను చేసింది వీళ్ళే ప్రభుత్వ యంత్రాంగాన్ని చేజిక్కించుకొని ఆఫీసర్లను దగ్గర పెట్టుకొని బ్యాంకులలో కాని సిటి వనరుల మొత్తం ప్రయోజనాలు పొందేటటువంటి వారు వీరే ఋణగ్రస్తులు యెవరు ఋణం యిచ్చిన వారు యెవరు అంటే పెద్ద ఆస్థిపరులు ఋణం అయితే పైలాపచ్చీస్‌గా ఖర్చుపెట్టి

దుబారా చేస్తే చేసి ఉండాలి కాని అది దేశంలో ఉత్పత్తిని సాధించడానికి పెట్టినటువంటి ఖర్చుమాత్రం కాదు ఈ కష్టపడేటటువంటి పేదలమీద చివరకు 5 రూ లు వడ్డీమీద వాళ్ళ ఆస్తులు కాజేయడాని మొత్తం అంతా కాజేయడానికి కారకులు వారే. ఈ భూమి చేరిన మార్గం యెట్లా ఉందో మన చరిత్ర తిరగవేస్తే ఆ విధంగా అప్పుయిచ్చి అప్పుక్రింద భూములు పెట్టుకొని మొత్తం దేశంలో యెవరకు కూడా భూమి లేకుండా చేసిన పెద్దలు వీరే వాళ్ళను గురించి జస్టిఫై చేయడానికి అవకాశంలేదు ఇప్పుడు జరిగిన అన్యాయాన్ని సరిచేస్తున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరములు తర్వాత యిప్పుడు మనం చేస్తున్నాము. రెండవది మత ప్రమేయం తీసుకురాండి ఎందుచేతనంటే మన సంస్కృతిలోనే ... భూమి దేవునిది Land is the property of the Almighty. ఎవడు కొట్టి దున్ని సేద్యం చేస్తాడో వాడిదే భూమిగాని అప్పుపెట్టి కాజేసిన వాడిది కాదు ఏనుగు సూది బెజ్జంలోనుండా దూరిపోతుంది గాని ధనికుడు మాత్రం స్వర్గాల ద్వారాలలోంచి దూరిపోలేడు అని క్రైస్తవ మతంలో చెబుతారు. మహమ్మదీయ మతం ప్రయివేటు ప్రాపర్టీని రెస్ట్రిక్ట్ చేయాలంటుంది మానవుడికి ఉపయోగపడేది, సామాన్య కష్టజీవికి ఉపయోగపడేది వ్యతిరేకస్తారు ఈ వేళ నూటికి 4 1/2 మంది 20 ఎకరాల పైన ఉన్నవాళ్ళు ఉన్నారు. నూటికి 75 మంది 5 ఎకరాల లోపువారు మిగతా వారు మధ్యరకం ఈ రోజున మన లెజిస్లేషన్‌లో ఎఫెక్టు అయ్యే ఏ శాతం కోసం పెద్ద పట్టుపట్టి ఇక్కడ లెజిస్లేషన్ వ్యతిరేకించి నూటికి 75 మంది ఉన్నవాళ్ళు మన ఆంధ్రదేశంలో 70 లక్షల కుటుంబాలు ఉంటే వ్యవసాయం మీద బ్రతికేవాళ్ళు దాంట్లో దానిలో 21 లక్షల కుటుంబాలు సెంటు పొలము లేనివాళ్ళు. వారు రైతులు కాదు, కష్టపడి పనిచేసేవారు కాదు అనే మరొక రకమైన ఆర్గ్యుమెంటు ద్వారామాత్రం ఏమీ చేయవద్దని నేను ముఖ్యంగా మనవిచేస్తున్నాను పోతే 1911 నుండి 1933 వరకు భారతదేశంలో ఇన్‌డెటెడ్‌నెస్ 30౦ కోట్ల రూపాయలనుంచి ౹,900 ల కోట్ల రూపాయలవరకు పెరిగింది. వ్యవసాయ కార్మికులు భూములు పోగొట్టుకున్నవారు 20 6 శాతము నుంచి 31 1 శాతానికి పెరిగారు ఋణం పెరగడానికి పేదల భూములు పోగొట్టుకోడానికి సంబంధం ఏమిటి అంటే ఈ ఋణం ఇచ్చినవాళ్ళు పెద్దవాళ్ళు. భూమి లేని వాళ్ళను 21 శాతం నుంచి 31 శాతం చేసి ఆ తరువాత ఇప్పుడు 37 శాతం చేసి భూమి అంతాగుండా కాజేసినటువంటి పెద్దలయి ఈ వేళ ఋణం ఉంది వాళ్ళు అప్పుపడ్డారు అని భయపడుతున్నారంటే అసలు వాళ్ళ రుణబాధ వల్ల భూమి పోగొట్టుకున్నవారు నిరుపేద వ్యవసాయ కార్మికులు వాళ్ళు పెరిగారు. అలాంటి 21 లక్షల నిరుపేదల కుటుంబానికి ఆంధ్రదేశంలో ఏదైనా కాస్తో కూస్తో కొంతమందికైనా ఆధారం చూపించాలంటే, మిగతావారిని ఏమైనా పరిశ్రమలలో ఇమడ్చాలంటే తప్పనిసరిగా 25 సంవత్సరాల తరువాత కళ్ళు తెరచి ఈ నాటికి ఈ మాత్రం మేలు చేయడానికి మనం ప్రయత్నం చేస్తూ ఉంటే ఆ లెజిస్లేషన్‌కి వ్యతిరేకించడం మంచిదికాదు మనం 1931 లో కరాచీలో రిఫారమ్స్ మీద తీర్మానం చేశాము. అందరం కాంగ్రెస్‌లో

ఉన్నాము; చాలామంది ఈ వేళ తలొక పార్టీలో ఉండవచ్చు బ్రిటిష్ వాళ్ళతో ఎందుకు పోట్లాడుతున్నాము స్వాంత్ర్యమువస్తే ఏమి చేస్తాము ప్రాథమిక హక్కులు ఏమి చేస్తాము అని చెప్పి ఆలోచించినపుడు మనం ఇచ్చిన కరాచీ తీర్మానాన్ని గుర్తు తెచ్చుకోమనండి 1936 లో లక్నో తీర్మానంగాని 1937లో హైస్కూల్స్‌లో మనం తిరిగి తిరిగి చేసిన తీర్మానం గాని ఒకసారి గుర్తుచేసుకోమనండి. 1936 ఎన్నికల ప్రణాళికను ఒకసారి తిరిగేయమనండి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొట్టమొదటలో ఎకనమిక్ ప్రోగ్రెస్ కమిటీ అని చెప్పి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన ఒక కమిటీ వేశారు దాంట్లో పండిత జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షులు మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ శ్రీ జయప్రకాశ్ నారాయణ, జి సి మారప్ప, అచ్యుత్ పట్‌వర్ధన్, ప్రొఫెసర్ ఎన్ జి రంగా, శ్రీ శంకర్‌రావ్ దేవ్, వీరంతా మెంబర్లు వాళ్ళు అప్పుడు all intermediaries between the tiller and the State should be eliminated and all middlemen should be replaced by non-profit making agencies such as co-operatives, అని రికమెండుచేశారు అంతకంటె ముఖ్యమైనది- the maximum size of the holdings should be fixed and surplus land over such a maximum should be acquired and placed at the disposal of the village co-operatives. Small holdings should be consolidated and taken to prevent further fragmentation Lands కి సీలింగు పెట్టాలని చెప్పి స్వాంతంత్ర్యం వచ్చిన మొట్టమొదటిలో, 1947-48 లోనే జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన ఆచార్య రంగాగారి సభ్యత్వాన జయప్రకాశనారాయణ వంటి వ్యక్తులు అందరూ ఉన్న కమిటీలో లాండ్స్‌కి సీలింగు పెట్టాలని మిగులుభూములు తీసుకు వచ్చి పేదలకు ఇవ్వాలని వాళ్ళందరినీ కన్సాలిడేట్ చేసి కోపరేటివ్ ఫార్మింగు ఆర్గనైజేషన్ చేయాలని చెప్పినటువంటి రికమెండేషన్ చేసింది 1947-48 లో కాని రోజులు మారినవి మనుష్యులు మారినాము మనసులు మారినాయి మనకు ఉండే లాయల్‌టీస్ మారినాయి జాతీయ ఉద్యమంలో ఏకగ్రీవంగా అంగీకరించినవాటిలో తరువాత జాతీయ ఉద్యమంలోకి వెస్టెడ్ ఇంటరెస్ట్ చొరబడి అధికారంలోకి వచ్చి మొత్తం అంతాకూడా 25 సంవత్సరాలు ఈ లెజిస్లేషన్ జరగకుండా దాన్ని ఆటంకపరచి దేశం అంతా కూడా ఈ దుస్థితికి తెచ్చి చివరకు తిండి గింజల కోసం పరాయి దేశాల దగ్గర తిరిపము ఎత్తుకోవలసిన దుస్థితి తొలగాలి దేశంలో సామాన్య ప్రజలకు ముఖ్యంగా సౌకార్యాలు రావాలని చెప్పి చెబుతున్నాను ఇది ఊరికే తేలదు; ఇప్పుడు కూడాను Report on the causes and nature of current agrarian tensions అని చెప్పి by the research and policy division of Ministry of Home Affairs has shown that in recent years tension between the tenants and land lords, between agricultural labourers and employers and between poor peasants and landless labourers on the one hand and big land owners on the other were increasing in the rural areas. The report reveals that of these 3 types of tensions the agitation for the distribution of land for the landless and the poor peasants elicited the maximum response and had also widespread geographical spread and hunger of the land-less and poor peasants has emerged therefore as a major cause for rural tenssion and

unrest in the recent period. ఇంతకంటె ముందే మొట్టమొదట జనరల్ ఎలక్షన్ అయిన తరువాత దేశంలో ఉన్నటువంటి దానికి కారణాలు చెప్పడంలో కాంగ్రెస్ కమిటీ ఒక బుక్ పబ్లిష్ చేసింది. వి. రామమూర్తి గారు వ్రాశారు. అది కమ్యూనిస్టు స్పాట్ లైట్ ఆన్ లాండ్ రిఫారం ఆయనకు 1958 లో కమ్యూనిస్టు పార్టీ ఎక్కువ ఎన్నిక అయిందని కొంచెం బాధ ఉందనుకోండి. ఆ బాధకు కారణం చెప్పాడు It is a truism that the land problem has always been acute in Madras State as elsewhere in India and that an agrarian revolution involving radical changes in the structure of land tenure and of farming has been long over due. The Chinese agrarian revolution under communist inspiration and direction admittedly resulting in redistribution of land in favour of landless peasants and labourers is bound to aggravate the situation sooner or later in our own country. Among our national leaders Sri Jawaharlal Nehru alone has repeatedly emphasized that only solution of the acute problem of land ownership will constitute the major key to Asia's future.

1952 నుండి మొన్నటివరకు దేశంలో ఈ సమస్య పరిష్కారం కాకపోవడంవల్ల ఆందోళన జరుగుతోంది. ఏది ఏమైనా సమస్య పరిష్కారం కావడంలేదని చెప్పి తెలుసుకొన్నతరువాత మొత్తం మనం ఈ లెజిస్లేషన్ గురించి ఆలోచిస్తూ వస్తున్నాము అది ఒకటి ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవాలి. తరువాత స్టేట్స్ రివెన్యూ మినిష్టర్స్ అంతా 1947 కాన్ఫరెన్సులో ఉండి వాళ్ళు మీటింగు అయిన తరువాత వాళ్ళ సూచనమీద అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, కుమారప్ప కమిటీని వేశారు. కమిటీ రికమెండేషన్స్ ఇచ్చింది. ఇంతవరకు రికమెండేషన్స్ మీద ప్రభుత్వం డిసిషన్స్ లేవు. ఇంప్లిమెంటేషన్ లేదు అది బుట్టదాఖలా అయిపోయింది అచ్చువేశారు, పంచిపెట్టారు. దేశంలో అది ఎందుకూ లేకుండా పోయింది మొదటి పంచవర్ష ప్రణాళిక, 1951 లో tenancy; security of tenure, fixation of fair rent at 1/5th to 1/4th of gross value, confirment of ownership rights on tenants Ceilling on land holdings resettlement of landless agricultural labourers, re-organisation of small farm economy through co-operative activity" 1951 లో ఇది మొదటి పంచవర్ష ప్రణాళికలో ఇచ్చిన తరువాత 20 సంవత్సరాలలో చెప్పినటువంటివి ఎంత వరకు వాస్తవంలో మేలు జరిగేట్టుగా అమలుజరిగాయో ఒకసారి చెప్పమంటే ఇప్పటికీ మన వాగ్దానాలను అమలుపరచకుండా ఏదో మోసపు మాటలతో దగా లెజిస్లేషన్‌తో దేశాన్ని చీల్చేశామని గుర్తుపెట్టుకోవాలి. ఏవో లూప్‌హోల్స్ పెట్టి కారణాలుపెట్టి ఆదర్శ వ్యవసాయం అని చెప్పి కొత్త కొత్త టెక్నిక్కులు పెట్టామని ఆర్చార్డ్స్ పెట్టామని లేకపోతే ఫ్యాక్టరీస్ పెట్టి ఫ్యాక్టరీస్ క్రింద వారికి వారికి రా మెటీరియల్ సప్లయి చేసినట్టు వ్రాశామని అనేక రూపాలలో ఈ భూమి అంతా కూడా లెజిస్లేషన్ తప్పించుకొని భూమి దక్కకుండా ఉంది. మన రాష్ట్రం చూసుకుంటే 1961 లెజిస్లేషన్‌వల్ల ప్రభుత్వం దగ్గరకు వచ్చిన పొలం అంతా కలిపి 191 ఎకరాలు, ప్రభుత్వానికి కాంపెన్సేషన్ ఇవ్వడానికి 191 ఎకరాలకు కూడా డబ్బు లేక అదికూడా పంచిపెట్టడం లేదు. ఇదీ మన లెజిస్లేషన్ యొక్క-

స్వరూపం పంచపాండవులు మంచం కోళ్లు, ఈ రకంగా జరిగినప్పుడు మనం మొత్తం వెనక్కి తిరిగి పరిశీలించినట్లయితే జమీందారి ఆబాలిషన్ ఏక్టు పెట్టారు. 641 కోట్ల రూపాయలు కాంపెన్సేషన్ ఇస్తామని వాగ్దానం చేశారు ప్రజల సొమ్ముని 300 కోట్ల రూపాయలు ఇప్పటివరకు మన ఖజానా నుంచి జమీందార్లకు నష్టపరిహారం క్రింద కట్టారు ఆ కట్టిన దానికి బాధ లేదు జమీందార్లకు కట్టడం నాకు సంతోషం కాని ప్రజలనుంచి గోళ్లూడకొట్టి వసూలు చేసి జమీందార్లకు ఇడుతుంటే నష్టం బాధలను, వ్యతిరేకించే పని చేయకుండా జీవితం సాగనిచ్చే కార్యక్రమం ఎవరు చేశారో వారు తీసుకొని ఇస్తున్నారు 1961 సెన్సస్ ప్రకారం 28 56 శాతము Total cultivating house-holds లో ఉన్నారు వాళ్లు అంతా దాదాపు మన రాష్ట్రంలో 1 లక్ష 84 వేల మంది టెనెంట్సు ఉన్నారు రక్షిత కౌలుదార్లు అన్నాము. ఇతర రక్షణలు అన్నాము. ఎక్కడైనా ప్రొటెక్టడ్ టెనెంటుకి రక్షణ వచ్చిందా ? లేక పోతే రికార్డ్సు ఆఫ్ రైట్సు అన్నీ కూడా మిస్ మేనేజ్ చేసి ఫ్రాడ్యులెంటుగా అనేక పథకాలు పెట్టి భూమి ఎవరకీ దక్కకుండా ఎవడి దగ్గర ఉన్నది వాడికే ఉండేట్టు జరిగింది తెలంగాణా ఎక్స్పీరియన్స్ తీయమనండి. ఆంధ్ర కౌలుదారీ చట్టం తీయమనండి కౌలుదార్లను భూమినుంచి తొలగించారుగాని కౌలుదారులకు మాత్రం ఆ టెన్యూర్ మీద రైట్ వచ్చే పని మాత్రం జరగలేదు లెజిస్లేషన్ వల్ల ప్రయోజనం పడ్డవారు తక్కువ అని ప్రస్తుతంలో చాలాచోట్ల ఇలాంటి అక్రమాలు జరిగినట్టుగా మన మంత్రి మండలికి పంచాయతీదార్లకు అనేక మంది సభ్యులకు కూడా తెలుసును మళ్ళీ ఇన్ని సంవత్సరాలు గడచిన తరువాత ఇవ్వాళ లెజిస్లేషన్ వస్తే ఇది 61 లెజిస్లేషన్ నుంచి అడ్వాన్సు అని అంగీకరించినప్పటికీ కూడా it still falls short of the expectation of the people and also recommendations of the study group appointed by the Central Land Reforms Commi'tee. ఎందుకు చెప్పానంటే వాళ్ళు స్పష్టంగా చెప్పారు. దీనిలో కొన్ని విషయాలు మాత్రం ఆలోచించాలి. దీన్ని సెలెక్టు కమిటీ స్టేజ్‌లో అయినా సరే దీన్ని మార్చడానికి మాత్రం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని ముఖ్యంగా చెబుతున్నాను. ఇక్కడ 1950 తరువాత దాదాపు 20 పర్సెంటు కొత్తగా క్రాప్ ఏరియా మన వ్యవసాయములోకి వచ్చింది. మన ఇర్రిగేషన్ ప్రాజెక్టులవల్ల సింగిల్ క్రాప్ డబుల్ క్రాప్ అయిన ఏరియా కొంత ఉన్నది. ఇవన్నీ జరిగినప్పటికీ, లాండ్ లెజిస్లేషనులో సెంట్రల్ రిఫార్సు కమిటీ ఏమి చెప్పిందంటే, లాండు లెజిస్లేషన్‌లో ఇలా చాలా ప్రోగ్రెస్ అయినందువలన తప్పనిసరిగా మళ్ళీ ఇప్పుడు దాన్ని గురించి ఆలోచించాలని. ఎందుకు మళ్ళీ లాండు లెజిస్లేషన్ అవసరమని ఆ స్టడీ టీం చెప్పిందంటే 'numerous loop-holes which were in sixties provide an objective lesson for today . ఇదివరకు కొన్ని లూప్ హోల్సు ఉండడంవలన నష్టము జరిగింది. అలా నష్టము జరగకుండా మళ్లీ మనము జాగ్రత్తగా లాండ్ లెజిస్లేషన్ చేయవలసిన అవసరమున్నదని చెప్పారు. ఆ స్టడీ టీము చెప్పినటువంటిదానిని మనం దృష్టిలో పెట్టుకొని చేయవలసి వుంటుంది.

ఇప్పుడు మొత్తము భారత దేశము లో లాండు లెజిస్లేషన్ పెట్టేశారండి. భారతదేశములో మొత్తము నెట్ ఏరియా సోడ్ 34 కోట్ల ఎకరాలు. మన లాండు లెజిస్లేషన్ ప్రకారము దాంట్లో ఎంత సర్‌ప్లస్ వస్తుందని చెప్పారంటే, 24 లక్షల ఎకరాలు లాండు సీలింగ్ పెడితే డిస్ట్రిబ్యూషన్‌కు వస్తుందని చెప్పారు. వాస్తవానికి పంచింది 10 లక్షల ఎకరాలు మాత్రమే దాంట్లో ఎక్కువ పంచింది కాశ్మీరులోను వెస్టు పంజాబులోను. మన రాష్ట్రములో సున్న. దీన్ని గురించి సెంట్రల్ లాండు రిఫారమ్స్ కమిటీ 71 లో ఒక రెకమెండేషన్ చేసింది 10-18 ఎకరాల మధ్య ఇరిగేటెడ్ లాండు ఉండాలని కాని ఇప్పుడు ఈ స్టడీ టీము అది ఇట్లా సరిపోదు, దానిని క్లియర్‌గా డిఫైన్ చేయవలెనని, ఈ పెరెన్నియల్ సోర్స్ ఆఫ్ ఇరిగేషను ఉంటే, అది పర్మనెంట్‌గానైనాసరే నీళ్లు సప్లయిచేసేదానికి అవకాశము ఉండి రెండు పంటలు పండించుకొనేదానికి అవకాశము ఉంటే చాలు అని ఆ రకంగా స్టడీ టీము డెఫినిషన్ పెట్టింది ఈ రకంగా డెఫినిషన్ ఇచ్చినందుకు సంతోషము కాని సీలింగులో 10 నుండి 12 చేయడం అనేది దాన్ని గురించి కొంత వెనుకాడడం జరిగింది. బహుశా ఈ చెప్పేటటువంటివాళ్ల వొత్తిడి వల్ల 2 ఎకరాలు పెంచడం జరిగిఉండవచ్చు రెండవది no discrimination between major and minor అంటే అర్థం ఏమిటి? వాళ్లు ఏమి చెప్పారంటే కుటుంబములో అయిదుగురు సభ్యులు అని చెప్పారు. కాని అంతకు పైని ఉన్న ప్రతి మెంబరుకు 1-5 త్ ఎక్కువగా ఇస్తూఉండాలని, టోటల్ మాత్రము ఇంతకంటే పైకి పోకూడదని ఉన్నది, అదేవిధంగా లెస్ ద్వారా 5 ఉన్నట్లయితే, తక్కువగా ఉన్న ఒక్కొక్క మెంబరుకు 1-5 త్ రిడ్యూస్ చేయాలని, అయితే మినిమం మాత్రము 2-8 ర్డ్సు కంటే తక్కువ ఉండకూడదని అన్నారు. అటువంటి పద్ధతిలో పెట్టమని వారు సూచించారు. అలాగే ఛీఫ్ మినిస్టర్సు కాన్ఫరెన్సులో, ఈ సెంట్రల్ లాండు రిఫారమ్సు కమిటీకి ఎప్పుడైతే ఈ విషయము రెఫర్ చేశారో అప్పటినుంచి అలియనేషన్సు జరుగుతున్నాయి. ఈ రకంగా దాటివెళ్లడం జరుగుతున్నది. 7 నం 1970 సెప్టెంబరు 26 వ తేదీ అప్పటినుంచి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు పెడితే తప్ప ఆ తరువాత ఈ రకంగా రీఅలియనేషన్సు జరిగినటువంటివన్నీ మనకు దక్కవు అని వారు సూచించారు తరువాత ఎగ్జంప్షన్సు విషయంలో, రిలిజియస్, ఎడ్యుకేషనల్ అండు అదర్ ట్రస్టు, వాటికి మాత్రము ఎగ్జంప్షన్సు ఇవ్వడంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వారికి ఆ ఎగ్జంప్షన్ పేరుతో చాలా పోయే ప్రమాదము ఉన్నది; అది ఇవ్వవద్దు అని వారు రికమెండ్ చేశారు. కనుక అది జాగ్రత్తగా ఆలోచించి వారి రెకమెండేషన్సు అమలు జరపవలసిన అవసరం ఉన్నది. మన లక్ష్యము కూడ ఈ లాండ్ రిఫార్మ్సు నుంచి ఏదైనా సోషియల్ జస్టిసు జరగాలని కదా. కనుక ఈ లాండ్‌లార్డ్సు నుంచి మనము లాండ్ తీసుకోవాలి. వాళ్ళు గ్రామాలలో డెమొక్రసీని కట్రెయిల్ చేసి, గ్రామం మీద పెత్తనంచేసి, పంచాయితి బోర్డ్సు వాళ్ళె, కోఆపరేటివ్ సొసైటీసు వాళ్ళె, అడ్మినిస్ట్రేషన్ అంతా వాళ్ళ చేతులలో పెట్టుకొని ఉంటారు. అలా చేసేటటువంటి వాళ్ళ పవరు కూడ కొంత తగ్గించాలి. తరువాత ఈ

డబ్బును స్పెకులేషన్‌లో పెట్టి ప్రజల తిండిగింజలమీద ఆహార పదార్థాలమీద ప్రభుత్వము వేయకుండా ఇండస్ట్రీసుకు డైవర్టుచేసి, వీటన్నింటికి సిలింగు లిమిటు కావాలని మనము అడుగుతున్నాము తరువాత భావుల విషయం చెప్పలేదు భావుల క్రింద ఉన్నవి మెట్ట క్రింద పెట్టారు సుమారు ఇది 12 లక్షల ఎకరాలు ఉన్నది ప్రె కాలవల క్రింద ఒకటిన్నర లక్షలు ఉన్నది తోట భూములు వీటిని ఇందులో ఇన్‌క్లూడ్ చేయలేదు అవన్నీ దీని క్రింద వస్తున్నాయి అవి మెట్ట భూముల క్రింద వచ్చేటట్లయితే కొన్ని చోట్ల ఈ భావుల క్రింద ఇంజన్లు పెట్టి తోడే భూములు, డబుల్ క్రాప్ వెట్ కంటే ఇంకా అదనంగా వచ్చే భూములు ఉన్నాయి 15 వేలు, 20 వేలు అమ్మేటటువంటివి ఉన్నాయి ఈ భావుల క్రింద వెల్ ఇర్రిగేషన్ ఉంటే, ఇప్పుడు లిఫ్టు ఇర్రిగేషన్ అ పెట్టి పంప్‌సెట్లు పెట్టినటువంటివి అవి ఇందులో రానటువంటివి చాలా చిక్కు అయింది. రిలిజియస్, చారిటబుల్ అండ్ ఎడ్యుకేషన్ ఈ ట్రస్టుల క్రింద ఉన్నటువంటివి లక్షా 25 వేల ఎకరాలు రిలిజియస్ ట్రస్టు క్రింద ఉన్నది మొత్తము ఈ మూడింటి క్రింద 3 లక్షల ఎకరాలు, ఇవన్నీ కూడ మినహాయింపులో వచ్చినటువంటి మార్పులు దృష్టిలో పెట్టుకోవాలి ఇవి ఎగ్జంప్షన్ చేయడంవలన, సుమారు 16, 17 లక్షల ఎకరాలలో ఈ రకంగా ఎగ్జంప్షన్ చేయడంవలన దాంట్లో 50 పర్సెంట్ దాంట్లో రావడానికి అవకాశము ఉన్నటువంటి భూమి, రావడానికి అవకాశము ఉన్నటువంటి భూమి అది డిస్ట్రిబ్యూట్ చేయడానికి అవకాశము లేకుండా పోతున్నది. దీని ఫలితంగా రేపు ప్రజలలో నిరాశ ఏర్పడే పరిస్థితి కలుగుతుంది అవిధంగా కాకుండా వాటిని కూడ ఇన్‌క్లూడ్ చేస్తే, దాదాపు 5, 6 లక్షల ఎకరాలు రావడానికి అవకాశము ఉంటుంది. తరువాత ఇదంతా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు జనవరి 1971 నుంచి అని అన్నారు కాని ముఖ్యమంత్రి గారు ఒక విషయం జాగ్రత్తగా ఆలోచించాలి. ఏవైనా ఆలియనేషన్సు, కన్వర్షన్సు జరిగిఉంటే వారు ఈ ట్రిబ్యూనల్సు ముందు వచ్చినప్పుడు, మేము ఈ చట్టాన్ని సర్కుంవెంట్ చేయడానికి చేయలేదు మేము న్యాయంగా చేసినాము అని రుజువు చేసుకోగలుగుతారు, ఆ విధంగా రుజువు చేసుకొంటే వాళను మాత్రం మామూలుగా అంగీకరిస్తాము అనేటటువంటి క్లాజు ఒకటి దీంట్లో ఉండడము చాలా డేంజరు. మొత్తానికి మన లెజిస్లేషన్ నీరు కార్చేటటువంటి ప్రమాదము దీంట్లో ఉన్నది. ఎందుకంటె ఇదివరకు లాండ్ లెజిస్లేషన్ పెట్టినదాంట్లో ట్రిబ్యూనల్సు ఉన్నాయి ఈ ట్రిబ్యూనల్సు దగ్గరకు పోయినప్పుడు, వారు దీనిని బోనఫైడిగా అంగీకరిస్తాము నాకు ఇందులో కొంత ఇవ్వమంటే ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ఇనాందార్లు ఇవ్వడం జరుగుతుంది అవిధంగా మన రివిన్యూబోర్డు మెంబరు ఆంధ్రదేశములో ఎంత పొలము సంపాదించుకొన్నాడో అందరికి తెలుసు కనుక ట్రిబ్యూనల్సుకు అవకాశము ఇస్తే, వాళ్ళ జేబులు నిండుతాయి. ఇవతల వీళ్ళు భూములు దఖలుపరుచుకొంటారు బర్డన్ అఫ్ ప్రూఫ్ వాళ్ళమీద ఉన్నప్పుడు, వారు ఏదోవిధంగా డాక్యుమెంట్సు తీసుకువచ్చి ఎవిడెన్సు తీసుకువచ్చే అవకాశము ఉన్నది. కనుక ఈ విషయంలో మాత్రము జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాను.

అలాగే అడల్ట్ డిఫినిషన్ ఉన్నది. ఈ విషయంలో రికార్డ్సు మార్చుకోవడం జరుగుతున్నది, 25, 26 యేళ్ళు ఉంటే 21 అని కూడ మార్పించుకోవచ్చు. మరి ఎవరు దీనిని నిర్ణయించాలి అనేదికూడ చూడాలి తరువాత ఇర్రిగేటెడ్ డ్రై దేనిక్రింద వస్తుందో దానికి డిఫినిషన్ లేదు. కొంతమంది డ్రైలో వస్తుందన వచ్చును; అన్నిటికంటే ముఖ్యంగా ఈ కమిటీసును వేయడం, ఆర్.డి.ఓ. ప్రిసైడింగు ఆఫీసరుగా ఉండేటటువంటి కమిటీసు మాత్రము ఉండకూడదు పాపులర్ కమిటీసు వేయాలి. ప్రిసైడింగ్ ఆఫీసరు ఎప్పుడుకూడ కమిటెడ్ టు లాండ్ రిఫారమ్సు అటువంటివారు ఉంటే తప్ప మరొకరు ఉంటే ఇది నబలేస్ అవుతుంది. దీనిని ముఖ్యంగా చర్చించవలసిన అవసరం ఉన్నది. అధ్యక్షా, 2, 3 విషయాలు నేను అంగీకరిస్తున్నాను. పాజిటివ్ గా దీంట్లో బెన్‌ఫిట్స్ పొందడానికి అవకాశము ఉన్నట్లుగా చేసినటువంటి పెనల్ క్లాజన్ నేను అది ఇదివరకే సజెస్ట్ చేశాను; కాగ్నిజబుల్ అఫెన్సు క్రింద ఇది పెట్టాలని. ఎందుకంటే ఒకరికి ఒక తాలూకాలో గాని 2 తాలూకాలలో గాని, ఒక జిల్లాలో గాని రెండు జిల్లాలలోగాని, ఒక రాష్ట్రములోగాని, 2, 3 రాష్ట్రాలలోగాని భూములు ఉండవచ్చు. ఒకాయన తూర్పు గోదావరిలో కొంత, శ్రీకాకుళము జిల్లాలో కొంత, ఆ తరువాత నెల్లూరు జిల్లాలో మొత్తము రెండువేల ఎకరాలు, 40 రూపాయలు చొప్పున తీసుకొని మరల ప్రభుత్వ పోరంబోకును కూడ ఆక్రమించుకొని ఆ విధంగా మొత్తము 2,500 ఎకరాలు చేసుకొన్నటువంటి పెద్దమనిషి ఉన్నాడు. ఇలాంటివి తెలుసుకోవాలంటే, ఇలాంటివి తొలగించాలంటే ఒకటి చేయవలసి యుంటుంది. మీరు మీ డిక్లరేషన్సులో తప్పు గనుక ఇస్తే మీకు రెండు సంవత్సరాలు శిక్ష విధిస్తాము అనేటటువంటి పెనల్ క్లాజు ఉంటే అలాంటివాళ్ళను శిక్షించడానికి అవకాశము ఉంటుంది. రెండవది, కాంపెన్సేషన్ గ్రేడెడ్ పద్ధతిలో, చిన్నవాళ్ళకు కొంచెము ఎక్కువగాను, పెద్దవాళ్ళకు తగ్గించేటట్లుగాను ఉండాలి. ఆ కాంపెన్సేషన్‌కూడ ప్రభుత్వము భరించేదానికి అవకాశము లేకపోతె, మేము ఇవ్వలేము కాబట్టి మేము దీనిని తీసుకోలేకపోతున్నాము అనేటటువంటి పరిస్థితి ఉంటుంది. 61 యాక్టు గనుక ఎట్లాగైతే సెటరు సున్నచేసిందో అలాంటి పరిస్థితి కాకుండా కాంపెన్సేషన్ క్లాజు సహజంగా ప్రభుత్వము గాని, ఈ భూమి దక్కేవాడుగాని కాస్తా దానిని తగ్గించుకోడానికి అవకాశము కలిగేటట్లు ఉండాలి. అలాగే డిఫినిషన్ ఆఫ్ డబుల్ క్రాప్ ఏరియా—దీనిలో చేసినది కొంత తప్పించుకోడానికి అవకాశం లేకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. ఇటువంటి పాజిటివ్ యాస్పెక్ట్సు ఉన్నవి అన్నింటికంటె ముఖ్యము-ఈ లెజిస్లేషన్ 31 దానికంటె ఎడ్వాన్స్‌గా ఉంది. But this falls short of the expectations of the people outside as well as the recommendations of the Study Team అనిమాత్రం దృష్టిలోపెట్టుకొని ఇది సవరిస్తే—మొత్తంమీద ఆంధ్రదేశంలో మనం ఆశించిన మొత్తం అందరికి ఇవ్వలేకపోయినా, ప్రజలు ఎక్స్‌పెక్ట్ చేసినట్లుగా కొంత భూమి తీసుకొనటానికి అవకాశం ఉంటుంది. ఇంతవరకు—యీ 25 సం లుగా మనం చేసిన వాగ్దానాలను జనాన్ని, సామాన్య ప్రజలను మరచిపోయి ఊరికే సోషలిజమ్ అనేమాటలు చెప్పి, దళిత

జాతులను పేదవారిని ఉద్ధరిస్తామని చెప్పిన మాటలు మూటలు అయి ఉన్నవి. అట్లాకాకుండా, అవసరమైతే గుత్తసంస్థలను ఆసంలో పెట్టుకోటానికి దొంగ డబ్బు బయటకు లాక్కురావటానికి 75 కటుంబాలయొక్క అస్తిపాస్తులను లాక్కోటానికి పరిశ్రమలను జాతీయం చేయటానికి, పెద్దపెద్ద అస్తులు ఉన్నవారిని, పెద్దపెద్ద జీతాలు వచ్చేవారిని అందులోపెట్టి తగ్గించటానికి, బ్లాక్ మనీ లాగటానికి కమ్యూనిస్టుపార్టీ పక్షంగా మేము తీర్మానాలు పెడతాము. రేపు నేను నాన్ అఫీషియల్ రిజల్యూషన్ పెడుతున్నాను ఆయిల్ ఇండస్ట్రీస్ మూడు కంపెనీలు జాతీయం చేయమని పెడుతున్నాను అర్బన్ సీలింగ్, 75 కుటుంబాలు, దొంగ డబ్బు గుత్తసంస్థలు, విదేశీ కంపెనీలు పెద్దపెద్ద ఆదాయాలు వచ్చేవారు— వీటిపై సీలింగ్ పెట్టటానికి మేము చేసే ప్రయత్నమును మీరు బలపరుస్తారని ఆశిస్తూ యీ చెప్పినమాటలకు మీరు నిలబడతారని అనుకొంటూ నేను ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ పి పుల్లారెడ్డి (గద్వాల్) :—అధ్యక్షా, ఈ భూసంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత, చాలా తర్జనభర్జనలు జరగవలసిన అవసరం లేనంటటి విపులంగా ఉండిన బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది దీనిలో ఉండిన సారాంశం కొత్తది ఏమీ కాదు. 1937 లో గాంధీమహాత్ముడే భూమి ప్రభుత్వముది అని చెప్పటం జరిగింది. గాంధీగారు 2-1-37 హరిజన్‌లో వ్రాస్తూ—"All land belongs to Gopal. Where there is the boundary line? Mas is the maker of that line and he can therefore unmake it. Gopal literally means shepherd. It also means God in modern language. It means the State i.e. the people". అన్నారు. మహాత్మాగాంధిగారి సారథ్యంలో ఇంతకాలం జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఆర్గనైజేషన్, ఆ కాలంనుంచి నేటి వరకు కర్మే గా భూ సంస్కరణలను ఏవిధంగా చేయాలని కూడా ప్రభుత్వాలకు గైడ్‌లైన్స్ ఇస్తూపోతున్నది. 1952 నుంచి ఆరంభించిన కాంగ్రెస్ తీర్మానాలు, యీ రెండు మూడు సంవత్సరాలలో వచ్చిన జడ్. ఎ అహమ్మద్ గారి రిపోర్టులు, సుబ్రహ్మణ్యం రిపోర్టులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాలు—ఇవన్నీ ఎన్నో స్టేజీలలో ఆల్ ఇండియా లెవెల్‌లో ఆలోచనచేసి మనకు ఒక గైడ్‌లైన్స్ ఇవ్వటం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపున ఇక్కడ యీ బిల్లులో పొందుపరచిన విషయాలన్నీకూడ (నేను అనుకొంటాను). ప్రత్యేకంగా వారు ఆలోచన చేసినవి సంపూర్ణంగా లేవు సంపూర్ణంగా ఉన్నవి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీవారు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం వారు కేవలం పదాలు అమర్చిపెట్టటంతప్ప అంతకంటె ఎక్కువ చేసినట్లు నాకు కనబడటం లేదు. ఈ విషయాలు క్షుణ్ణంగా యీ చిన్న సభవారే కాకుండా, పైవారు యీ విషయాలన్నీ ఎన్నో కమిటీలు భారతదేశం అంతా తిరిగి ప్రత్యేకంగా పరిశీలించి—ప్రొడక్షన్‌గాని, డిస్ట్రిబ్యూషన్‌గాని, ఎలాట్‌మెంట్—అన్నీ పరిశీలించి చేసినవారు కనుక యీ బిల్లులో ఉంచిన సూచనలు చాలా చులకన అని, సులభంగా వ్యతిరేకించవచ్చునని, సులభంగా వీటిని త్రోసివేయవచ్చునని, దీనిస్థానే ఇంకొక సబ్‌స్టిట్యూట్ వేయవచ్చునని అనుకోవటం చాలా పొరపాటు అని నేను భావిస్తు

న్నాను. ఈ మొత్తం భూమిని సంస్కరించటం జరుగుతున్నది గాంధీగారు చెప్పినట్లు భూమి స్టేటుది నుంచి, భూమియొక్క ఆధిపత్యం స్టేటుదినుంచి, సంస్కరించ బడుతున్నది అంతేకాదు—1950 లో లాండ్ రిఫారమ్స్ హైదరాబాద్ లాండ్ కమీషన్ లో ఒకటి—మనందరికి సుపరిచితులైన నరసింగరావుగారి అధ్యక్షతలో (ఆ కాలంలో ఆయన చాలా రియాక్షనరీ అని అనుకొనేవారం) ఆ రోజు ఒక కమిటీ ఏర్పాటుచేసి, వారు రెండు, మూడు సంవత్సరాలు తిరిగి పరిశీలించి కొన్ని అబ్జర్వేషన్స్ చేశారు నేను ఆ వారియొక్క టైమ్ అధికంగా తీసుకోక, ఆ అబ్జర్వేషన్స్‌లో రిలెవెంట్ పాయింట్, రెండు విషయాలు చదువుతాను—

'Land tenure means the manner in which the land is held or cultivated. It is the system of rights and obligations of individuals owning or cultivating the land vis a- vis the State or among themselves. Ryotwari tenure now prevails throughout the State. The ryot or the land holder holds his land directly from the Government. In theory the State is the owner and overlord of all lands.

కనుక, యీ విధంగా స్టేటు మొత్తం యీ యొక్క భూమిపైన ఆధిపత్యం కలది అన్న సిద్ధాంతం ఆరోజు కూడ చెప్పటం జరిగింది ఎందుకు ఇదంతా చెబుతున్నా నంటే—భూమిమీద సాగు చేసే అధికారం, భూమిని విభజించే అధికారం, భూమిని మరి విభజించే అధికారం అంతా కూడ ప్రభుత్వానికి ఉంది కనుక ఆ అధికారాన్ని పురస్కరించుకొని అప్పుడు యీ చట్టం జరిగిందని మనవిచేస్తున్నాను ఎవరో మిత్రులు చెప్పిన ప్రకారం ముక్కలు, ముక్కలుగా చేయటం, 12 ఎకరాలు, 54 ఎకరాలు యీ విధంగా ముక్కలు ముక్కలుగా చేయటంవల్ల దేశానికి నష్టం కలుగుతుంది, దానియొక్క ఉత్పత్తి తక్కువ అవుతుంది అన్నారు ఈ విషయం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం లేదు. అధ్యక్షా, నాకు టైమ్ ఇస్తే—యీ 12 ఎకరాలనుంచి 54 ఎకరాలవరకు—ప్రతి ఎకరాకు ఏ రకమైన భూమిపైన ఎంత పంట రెవెన్యూ రికార్డ్సు ప్రకారం వస్తున్నది మనం లెక్కచూస్తే ఏ సంవత్సరానికి వెయ్యి రూపాయలకన్నా ఎక్కువ ఇన్‌కమ్ రావటనేది నిరూపణ చేయగలను. ఆ డిటెయిల్స్‌లోకి పోవటం సమంజసమని నేను అనుకోను ఆ డిటెయిల్స్‌లోకి పోవటం సమంజసమని అనుకొంటే—నాకు టైమ్ ఇస్తే—ఆ లెక్క వేసి చూపించగలను. ఈ భూమి ఏదైతే యీ స్లాబ్స్ ప్రకారంగా వస్తున్నదో దానిని పంపకంచేసే బాధ్యతకూడ ప్రభుత్వంపైన చాలా ఉంది. దానిని పంపకం చేయటానికే భూమిని మనం తీసుకొంటున్నామా అన్నది మాత్రమేకాదు. పంపకం చేయటానికి మాత్రమే కాదు తీసుకోవటం. జాగీర్దార్లు, జమీందార్లు, మా హైదరాబాద్ రాష్ట్రంలోని నవాబులు దిగిపోయిన తర్వాత యీ పెద్ద పెద్ద భూస్వాముల దగ్గర ఉన్న అధికమైన భూమిని కాస్త తక్కువచేసి వారినికూడ సామాన్య మానవుల ఎకనమిక్ ఇన్‌కమ్‌తో సర్దుబాటు చేయాలనేది ఒక ఉద్దేశ్యము, తద్వారా మనకు వచ్చిన ఫలితాన్ని అందరికి పంచిపెట్టటానికి సాధ్యమైనంత ప్రయత్నం చేయటం అన్నది రెండవ అభిప్రాయము.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ భూమి మనం పంపకం చేసుకొంటామని ఎక్కడ ఉన్నది ? ఆ భూమి మనం పంపకం చేసుకొంటామని నరసింగరావుగారు ఎక్కడైనా చెప్పారా ?

శ్రీ పి. పుల్లారెడ్డి :—అధ్యక్షా, నాకు తెలిసిన అభిప్రాయాన్ని చెబుతున్నాను. అది పొరపాటు అభిప్రాయం కావచ్చును. తెలియని అభిప్రాయం కావచ్చును. అది మన బిల్లులో అమర్చటానికి వీలులేకపోతే ముఖ్యమంత్రిగారు రిజక్టు చేయవచ్చును ప్రతి విషయానికి జవాబు చెప్పాలంటే—నేను అసమర్థుడనని మనవిచేస్తున్నాను. భూమి పంపకం జరగటంమాత్రం సిద్ధము. అయితే భూసంస్కరణలు జరిగేటప్పుడు అధికమైన భూమి ఉండేవారు భూమి ఇవ్వరు రక్తపాతం జరిగిపోతుంది, తనబిడ్డగా పోషించుకొనే భూమిని భూస్వామి ఎలా విడుస్తాడు ?—అనే విషయంలో యీరోజు దానికి బలంలేకుండా పోయింది, బలహీనమైపోయింది. ఎందుకంటె యావత్ భారతదేశంలో యీ భూసంస్కరణలు చేస్తున్నారుకనుక, మన రాష్ట్రంలో చేయటం అవసరం కాబట్టి—నలుగురితోపాటు నారాయణ అని—గాలికిపోయే పేలపిండి కృష్ణార్పణమస్తు అని తృప్తిచెందుదాము అని భూస్వాములు అందుకు సిద్ధమై, కృతనిశ్చయులై ఉన్నారు ఈ రోజు అది చాలా సులభోపాయం అయినది కనుక దాని విషయంలో మనం ఘనంగా ఆలోచన చేయవలసిన అవసరంలేదు. అయితే నేను యింక చివరిదశకు పోతాను—యీ భూములు పంపకంచేసే విషయంలోకూడా ప్రతివారికి ఒక ఎకరం, రెండెకరాలు—గ్రామాలలో వుండేవారికి పంచిపెడతాం, తద్వారా భూమిపై ఉత్పత్తి పెరుగుతుంది అని చెప్పారు; అది పొరబాటు. భూమిపై ఉత్పత్తి—బజారులో దారినబోయే భిక్షుకుడికి బిచ్చం వేసినట్లుగా వేయడం కాకుండా—యీ పంపకం విషయంలో దానికి ఒక ప్రత్యేకమైన పద్ధతి వున్నది. ఫ్రాగ్‌మెంట్స్‌గా కాకుండా, బేసిక్ హోల్డింగ్స్ నిర్ణయంచేసి, దానిపైన మాత్రమే పంచడం జరగవలయునని నేను మనవిజేస్తున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, వారు చెబుతూ ఇది ఏదో బిచ్చగాళ్ళకు పైసా వేసినట్లుగా అని అన్నారు; అంటే భూమి యివ్వడం విషయంలో లేనివారు బిచ్చగాళ్ళుగా వీరు జమకడుతున్నారా ? అది అబ్జక్షనబుల్. ఆవిధంగా వారు అనడం......

మిస్టర్ స్పీకర్ :—వారు ఆ ఉద్దేశంతో అనలేదు. మీరు సరిగా ఆలకిస్తే యీ యిబ్బంది వచ్చేదికాదు మీరు ఆ కాంటెక్స్టునుబట్టి చూడాలి.

Sri Kudipudi Prabhakarrao:—It is not proper to allow this sort of interruption when an Hon. Member is speaking.

Mr. Speaker:—Please resume your seat, Smt. Eswaribai.

శ్రీ పి. పుల్లారెడ్డి :—అధ్యక్షా, నేను చెప్పే విషయాలలో సభా వాక్కులకు భంగం వాటిల్లే మాటలను ఏమైనా వుపయోగించివుంటే క్షమించమని కోరు

రిఫార్మ్స్ ట్రిబ్యునల్ ఏమయితే వున్నదో అది—జెన్యుయిన్ డాక్యుమెంట్సు—24 జనవరి '71 కి పూర్వంగాని, తరువాతగాని, ఏమయినా జెన్యుయిన్ డాక్యుమెంట్సు—ఏ డాక్యుమెంట్సు అయితే, యీ లాండ్ సీలింగు యాక్టు ప్రొవిజన్స్‌ను డిఫీట్ చేసే పద్ధతిలో లేవో, దీనిలో క్లియర్ చేయబడింది కాబట్టి దీంట్లో, యీ డాక్యుమెంట్సు విషయంలో చాలా గుర్తింపు యిచ్చి వున్నదని మనవి చేస్తున్నాను. రెండవది—జనవరి 24 '71 అనే తేది చాలా సమంజసంగా వుంది. అది మొట్ట మొదట ప్రభుత్వంలో అత్యధిక మెజారిటీలోవున్న కాంగ్రెసుపార్టీ మానిఫెస్టో మొట్ట మొదట పబ్లిష్ చేసిన తేదీ కాబట్టి, ఆ తేదీ నుంచి అమలు చేయడం చాలా సమంజసమని నేను మనవిచేస్తున్నాను

ఇంకొకటి—అప్పుల విషయం ఇది చాలా అల్లకల్లోలంగా వుంది. 20 సంవత్సరాలనుంచి అప్పులు చేశాము, అనుభవిస్తున్నాము. ఇప్పుడు అకస్మాత్తుగా భూములు తీసుకుపోయి, అప్పులు మాత్రం మీరే కట్టుకోండి అంటే మాత్రం చాలా ఇబ్బందులకు గురిఅవుతారు. దీని గురించి ఆలోచించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హైదరాబాద్‌లో అగ్రికల్చరిస్ట్సు డెట్స్ రిలీఫ్ యాక్టు చూశాము. ఆ ప్రొవిజన్స్ ప్రకారం, ఎవరయినా వ్యవసాయదారుడు అప్పు తీసుకునివుంటే, ఆ భూమిపైగాని, అతని ఇంటిపైనగాని, ఎడ్లపైనగాని ఆ మనీలెండర్ ఎటాచ్ చేయడానికి అవకాశం లేకుండా అదాలత్‌కుపోయి, మున్సిఫ్ కచేరికి పోయి, దావా చేసి, దానిపైన పదింతులు, పన్నెండుకంతులు ఆ ప్రకారం తీసుకోవాలని ఒక రిలీఫ్ అడిగాము. గవర్నమెంటు డెట్స్ విషయంలో గవర్నమెంటువారు, సమితులు సహకరించి, సర్దుబాటుచేసి సమన్వయించవలసివుంది. అంతేగాని, భూములు లాక్కోవడం, వారి విషయంలో ఎటువంటి దాక్షిణ్యం లేకుండా, ప్రవర్తించినట్లు అవుతుందేమోననే అభిప్రాయంతో నేనీవిషయం మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని గురించి ఆలోచించవలసి వుంది. అందువలన వారి భూములు తీసుకుని వారి అప్పులలోనే వదిలి, చివరకు వారు జైలుఖానాలో కట్టె విధంగా కాకుండా ఆ విషయమై ఆలోచించడం సమంజసంగా వుంటుందని నేను మనవిచేస్తున్నాను.

ఇంకొక విషయం. ఈ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయడం, వారికి సర్వాధికారాలు యివ్వడం జరిగింది; చాలా సంతోషం. ఏదో ఒక లెవెల్‌లో యిది జరగాలి. ఏదో ఒక లెవెల్‌లో ఇంప్లిమెంట్ కావాలి. ట్రిబ్యునల్‌లో నానఫిషియల్స్‌కు—ప్రెసిడెంట్‌షిప్, చైర్మన్‌షిప్ యిస్తే అది సక్రమం అవుతుందా, లేదా అనే ఆలోచన—విద్యా విధానాలపై యీ విషయం ఆధారపడి వుంది కాబట్టి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ తగిన ఆఫీసర్ అని, అతను విజ్ఞానం కలిగినవాడు. యిందులో అభిరుచి కలిగినవాడు అయివుంటాడని కాబట్టి సరిపోతుందని వేశారు, సమంజసంగావుంది. అది అయిన తరువాత దాని అప్పీలు కలెక్టరుగారివద్ద దానిపైన రివిజన్ పవర్స్ గవర్నమెంటువద్ద; ఇలా చాలా పైకి వెళ్లిపోయింది. నేను సూచించేదేమంటే—లాండ్ రిఫార్మ్స్ ఎట్‌వన్స్ ఇంప్లి

మెంట్ చేయాలనే దీనవుండి, ఎటేపన్స్ అని ఇంప్లిమెంట్ చేయాలనే ట్రిబ్యునల్స్ వేస్తున్నామంటే—అక్కడ ... కమిషనర్—ట్రిబ్యునల్ పైన డిస్ట్రిక్టు కలెక్టరును కమిషనర్ గా, అక్కడి యిద్దరు నాన్‌అఫిషియల్స్‌తో ట్రిబ్యునల్ వేసి. దానిని పదిహేను రోజులలోనో, నెలరోజులలోనే డిస్ట్రిక్టు కలెక్టర్ వద్ద, ఆ ట్రిబ్యునల్ వద్ద చేసి—దాని డెసిషన్ ఫైనల్—'It cannot be even taken under revision by the Government' అని నిర్ణయించేస్తే, అది ఫైనల్ గా జరిగిపోవాలి. అది తప్పో, ఒప్పో—ఒక పెద్ద కార్యక్రమం అమలు జరుగుతున్నప్పుడు మంచి చెడూ రెండూకూడా జరుగుతాయి. ఇంతటితో అది తృప్తిపడేట్లు, అది పూర్తి అయినట్లు, ఆ పద్ధతిలో దీనిని చేయాలి. ఎంతో ఆర్భాటంగా, యీ బిల్లును తీసుకొచ్చినప్పుడు, దీనిని సిన్సియర్ గా, హానెస్ట్ గా ఇంప్లిమెంట్ చేయాలంటే—యీ వ్యవహారమంతా మళ్ళీ గవర్నమెంటుకుపోయి, సెక్రెటేరియట్ లో ఫైల్స్ తిరుగుతూవుంటే, యిది మనం అనుకున్న పద్ధతిలో అమలుకాదు. కాబట్టి, యిది డిస్ట్రిక్టు లెవెల్ లోనే నిర్ణయమయ్యేట్లుగా ఉండాలి. అంతేగాని, తిరిగి గవర్నమెంటు, హైకోర్టు, సుప్రీంకోర్టు యీ విధంగా అప్పీలు లేకుండా, 29 వ షెడ్యూలులో దీనిని యాడ్ చేసి, చేయడం చాలా సమంజసమని మనవిచేస్తున్నాను. దానివల్ల యింప్లిమెంటే పనులో చాలా సులభమవుతుందని మనవిచేస్తున్నాను. రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్సు విషయంలో—ఇందులో తీసేయలేదు, ఎగ్జంప్షన్సులో పెట్టలేదు. తిరుపతి దేవస్థానానికి భూ ఆస్థులున్నాయి. మా ఊరిలో మక్కా మసీదు ఉన్నది, దానికి ఆస్థులు ఉన్నాయి. మసీదు లేదు, కొందరు ఆ ఆస్థిని సుఖంగా అనుభవిస్తున్నారు. తిరుపతి దేవస్థానానికి ఉండే భూములను, మక్కా మసీదుకు ఉండే భూములను కూడా సమానంగా చూడవలసినదేనా ? క్లాజు 29 లో రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్సు ఆఫ్ పబ్లిక్ నేచర్ అన్నారు పబ్లిక్ నేచర్ అనేదానిని ఎక్స్‌ప్లనేషనులో కొంత యాడ్ చేస్తే బాగుంటుంది. తిరుపతి దేవస్థానం, శ్రీశైలం దేవస్థానం—యివి పబ్లిక్ నేచరు గలవే, వాటికి వుండే భూములు వాటి కార్యక్రమాలు సక్రమంగా జరపడంకోసం చాలా అవసరం, వాటిని టచ్ చేయరాదు అనుకోవడం సమంజసంగానే ఉంటుంది. కాని మా మక్కా మసీదు భూములను ఎవరో నలుగురు ఉపయోగం చేసుకుంటూ రెలిజియస్ ప్రాపర్టీ అని పెట్టుకోవడం అనేది సమంజసం కాదు. కాని అటువంటి భూములు ఏవి, యిటువంటి భూములు ఏవి, ఎటువంటి దేవస్థానాలు, ఎటువంటి భూములు రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్సు అనేది వెంటనే ఒక కమిటీని వేసి ఎండోమెంటు కమీషనరు ద్వారా డిక్లరేషన్ తీసుకోవలసిన అవసరమున్నది. రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్ ఆఫ్ పబ్లిక్ నేచర్, నాన్ రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్ ఆఫ్ పబ్లిక్ నేచర్ అంటే ఏమిటో ఖచ్చితంగా తేలిన తరువాత నాన్ పబ్లిక్ నేచర్ వున్న యిన్‌స్టిట్యూషన్స్ భూములను లాగేసి అన్నిటితో సమానంగా చేసే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

తెలంగాణాలో యీనాం లాండ్సు ఉన్నాయి. సంస్థానాల కాలంనుంచీ ఉన్నవారం కనుక వారి దయాదాక్షిణ్యాలమీద వారు సంతోషపడినప్పుడు ఈ యీనాం తీసుకో అని యిచ్చినవి ఉన్నాయి. ఆ యీనాముల విషయం హైకోర్టు వరకూ, సుప్రీంకోర్టు వరకూ పోయి వచ్చింది. హైదరాబాదు గవర్నమెంటు చేసిన యీనాం ఎబాలిష ను యాక్టు సమంజసంగా లేదని చెప్పడం జరిగింది. ఈనాముల విషయంలో యిందులో ఒక క్లాజుగానీ, ఒక ప్రొవిశోగానీ యాడ్ చేయవలసిన అవసరమున్నది. లేకపోతే మిసండర్‌స్టాండ్ చేసుకొనే అవకాశమున్నది. ఈనాడు సర్వీసు ఇనాములుగానీ, మైనరు యీనాములుగానీ—ఆన్ పాక్ కెట్ పట్టా లాండ్సు—చేయడానికి ఒక ప్రొవిజను కూడా క్రియేట్ చేసే అవకాశం ఉన్నది. ఈ భూములకు యిందులో ఒక ప్రొవిజను క్రియేట్ చేయకపోతే సెపరేటుగా పెట్టి ఉంచితే హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ వీటికి అవకాశం ఉండదని, అందువల్ల యీ మంచి తరుణం పోగొట్టుకోక ఒక క్లాజు యాడ్ చేయడం చాలా సమంజసమని నేను అనుకొంటున్నాను

స్త్రీ ధనాన్ని ఒక ట్రేడిషనల్ ఇనుస్టిట్యూషనుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీవారు ఒప్పుకొన్నారు. వారికి వచ్చే భూములు యీ విధంగా పంపకం చేసి—సెక్యూరిటీగానే పెట్టితే సమంజసంగా ఉంటుందనుకొంటున్నారు కనుక పూర్తిగా కాకపోతే—అనుకొన్నంతకాకపోతే కొంతవరకైనా గౌరవం ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇదిగాక, డబుల్ క్రాప్ వెట్, సింగిల్ క్రాప్ వెట్, వెట్ అనేవి చాలా కాంప్లికేటెడ్‌గా ఉన్నాయి. వీటి అర్థం ఏమిటి? డబుల్ క్రాప్ అని దేనిని అంటారు? డబుల్ క్రాప్ అంటే రెండు పంటలు పండేవి. కొన్ని భూములలో ఒక పంట పండుతుంది, ఒకసారి పండదు, ఒకసారి చెరువులో నీరు నిండదు, కెనాలుకు నీరు రాదు. ఆర్ డి.ఎస్. కెనాలు క్రింద నేనుకూడా ఒక రైతును కనుక నాకున్న అనుభవాలు చెబుతాను ఇందులో ఒక చిన్న క్లాజు పొందుపరచడం జరిగింది. ఏ 5 సంవత్సరాలలోనైనా మూడు సంవత్సరాలు డబుల్ క్రాప్ అయితే—6 పంటలు పండితే డబుల్ క్రాపుగా చేర్చుకోమన్నారు. చిన్న కుంటో, చెరువో ఉంటుంది. నీరురాదు, వర్షం పడితే నాలుగైదు తడులకు నీరు వస్తుంది. వరికి 10-13 తడులు కావాలి. కాని నాలుగుతడుల నీరు వచ్చిన తరువాత ఏ బావో త్రవ్వకొని అక్కడ నుంచి నీరు తెచ్చుకొని వ్యవసాయం చేసుకొంటాడు. అటువంటప్పుడు యీ భూములకు ఎస్యూర్డ్ వాటర్ సప్లయి ఫ్రమ్ గవర్నమెంటు సోర్సెస్ ఫర్ కంటిన్యువస్ క్రాప్ పీరియడ్ అనేది ఉన్నది కనుక —అందులోనే దాని అర్థం ఉన్నదనుకొంటున్నాను. 2-2-4 నెలలు నీరిచ్చి పూర్తిగా యివ్వకపోతె ఎస్యూర్డ్ గవర్నమెంటు సోర్సు క్రింద రాదు, దానిని డ్రైలో చేర్చుకునే అవకాశమున్నది నాకిచ్చిన అవకాశాన్ని యింకా అతిక్రమిస్తె అధ్యక్షులవారి ఆగ్రహానికి గురవుతాననే దృష్టితో సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):—అధ్యక్షా, మహాత్మాగాంధిగారి పేరు చెబుతూనే తప్పులు చేయడం అలవాటైపోయింది.

మహాత్మగాంధిగారు చెప్పారు—భూమంతా దేవునిదని అయితే ఏది దేవునిది కాదు ? సర్వదయామయ స్వరూపుడైన దేవునిదే —యీ ఆస్థి యింతా కూడా. అందువల్ల దేవుని పేరుచెప్పి పాపం చేయవద్దని నేను కోరుతున్నాను. సర్వమూ దేవునిది కాబట్టి—స్టేటుది అన్నారు తరువాత, ఈ బిల్లులో నాకు కనబడేది—ప్రాతిపదిక కమ్యూనిస్టు సిద్ధాంతం. మార్క్సియన్ సిద్ధాంతం. మొన్ననే ప్రధానమంత్రి ఇందిరాగాంధి యిక్కడకు వచ్చిననాడు దాని వికృత స్వరూపం కనిపించింది. కాంగ్రెసువారు ఎక్కడా కనబడలేదు—కానీ కమ్యూనిస్టు బస్సులు, కమ్యూనిస్టు జెండాలు అన్ని ఒకసారి బ్రహ్మాండంగా ఎగిరిపోయాయి—డబ్బు ఎవరు పెట్టారో నాకు తెలియదు. కమ్యూనిస్టు సిద్ధాంతం, మార్క్సియన్ సిద్ధాంతం గురించి ఒకమాట చెబుతాను. రివల్యూషన్ రావాలంటే, నూతన సమాజాన్ని ఏర్పాటుచేయాలంటే మొట్టమొదటిసారిగా మంచిమాటలు చెప్పి రైతులను ఉపయోగించుకొని—రైతులను లేకుండా చేసి అందరినీ ప్రోలేటేరియట్ అంటే అడుక్కొనేవారుగా చేసి—ప్రోలిటేరియట్ అంటే ఆస్థిలేనివారనే డిఫినిషను ఉన్నది వారికి తెలుసు, నాకూ తెలుసు. ఆస్థి అనేది ఉండడం సంకెళ్ళక్రింద భావించడం. అటువంటివారి క్రింద అందరినీ తయారుచేసే యీ సిద్ధాంతంలో యీ వ్యవహారం జరుగుతున్నది.

శ్రీ కె. రత్నసభాపతి :—నేను మాట్లాడేటప్పుడు వారు వ్యతిరేకించినా ఊరుకున్నాను. ఇప్పుడు వారు ఊరుకోడం లేదు. అదే వారి సిద్ధాంతంలోని రహస్యం.

శ్రీ వి. సత్యనారాయణ :—రత్నసభాపతిగారుకూడా గరివిడి సత్యాగ్రహం చేసారు దున్నేవారికే భూమి కావాలని.

శ్రీ సి.హెచ్. పరశురామానాయుడు :—ఏ విధంగానైతేనేమి కమ్యూనిస్టు సిద్ధాంతం కాంగ్రెసులో ప్రవేశించింది. ఎక్స్‌కమ్యూనిస్టు కార్డుహోల్డర్సు మంత్రి పదవులలో ఉన్నారు. మా మిత్రులు మాట్లాడలేని వాతావరణంలో ఉన్నారు. మాలాంటి వారు స్వేచ్ఛగా మాట్లాడవలసిన అవసరం ఉంది కనుక మాట్లాడుతున్నాను. ఈ బిల్లులోని తత్వానికి సె. 28 ఒక నిరూపణ. 8 వ సెక్షను, కాంపెన్సేషన్ సెక్షన్, సీలింగ్ లిమిటేషన్ సెక్షన్—ఈ నాలుగు సెక్షన్లు ఒకసారి చదివితే ఈ బిల్లు గాంధేయతత్వం కాదు, కమ్యూనిస్టు తత్వం అని అర్థం అవుతుంది. కమ్యూనిస్టులు మాదీ డెమాక్రసే అంటున్నారు—పీపుల్స్ డెమాక్రసీ. రకరకాలైన పదజాలాన్ని ప్రయోగించి మనుష్యులను భయపెట్టి వ్యవహారం చేస్తున్నారు. చాలాకాలంగా రాజకీయరంగంలో ఉన్నాము కాబట్టి భయపడకుండా మాట్లాడుతున్నాను. సె 28 ను తమ దృష్టికి తీసుకువస్తాను. "If any person. who is liable of furn:sh declaration under this Act refuses or fails to furnish the declaration within the period prescribed or specified therefor by or under this Act or furnishes any declaration which he knows or has reason to believe, to be false, incorrect or incomplete, he shall be punished with imprisonment for a term which

may extend to two years or with fine which may extend to two thousand rupees or with both.,, శ్రీ పి.వి. నరసింహారావుగారు చాలా అనుభవం ఉన్న వారు. బ్రిటిషు జూరిస్‌ప్రుడెన్స్‌లోను పీనల్ కోడ్‌లోను ఎక్కడా పనిష్‌మెంట్ లేదు overt act కు తప్ప failure to do a thing, failure to declare. మొదలైనవాటికి పనిష్‌మెంటు లేదు. క్రిమినల్ జూరిస్‌ప్రుడెన్స్‌లో motive, preparation, commission అనేవాటిపై పనిష్‌మెంటు ఆధారపడి ఉంటుంది. సె. 23 ప్రకారం రైతు అనే మనిషి నాకు ఇంత భూమి ఉందని డిక్లరేషన్ ఇవ్వకపోతే పనిష్‌మెంట్ అనేది చాలా చిత్రమైన విషయం. పైగా ఒకేసారి రెండు సంవత్సరాలు. ఒకసారి ఐ.పి.సి. తెరవండి. మూడు మాసాల శిక్ష, నాలుగు మాసాల శిక్ష ఎంత ఘోరమైన నేరాలు చేసినా ఆ విధంగా ఉంటుంది. తమరు వకీలు కదా. డిక్లేర్ చేయనందుకు రెండు సంవత్సరాలు శిక్షా? డిక్లరేషన్ విషయమై సెక్షన్ ఉంది.

"Every person who on the 24th January 1971, or at any time thereafter, upto and inclusive of the notified date, holds or has held, or is deemed to hold, or to have held, lands in excess of the ceiling area, shall within thirty days.." సీలింగ్ ఏరియా డెఫినిషన్ అనేది ఒక పెద్ద కాంప్లికేషన్. ఇక్కడ ఉన్న సభ్యులే అదేదో మాకు అర్థం కావటం లేదని చెబుతున్నారు. ఫామిలీ, జాయింట్ ఫామిలీ, డబుల్ క్రాప్, సింగిల్ క్రాప్ ఇవన్నీ ఇక్కడ ఉండే వకీలు సభ్యులకే కాకుండా రేపు తీర్పు చెప్పవలసిన హైకోర్టు వారికి కూడా కటకటలాడించే విషయాలు. వీటిని పల్లెటూరు రైతు తెలుసుకుని నాకు సీలింగ్‌కు మించిపోయిన భూమి ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. ఎవరైనా లేదు అనుకోవచ్చు. వీటి తాలూకు అర్థం ఈ విధంగా ఉంది అనుకోవచ్చు. అటువంటి సందర్భంలో వాడు ఇవ్వకపోతే, ఇంటెన్షన్‌తో సంబంధం లేకుండా, బోనాఫైడ్సుతో సంబంధం లేకుండా, రెండు సంవత్సరాల శిక్ష. ఉద్యోగుల విషయంలో బోనాఫైడ్సు పెట్టారు. ఉద్యోగి ఒక వేళ తప్పిదం చేసినా, బోనాఫైడ్సు ఉంటే, ఇంటెన్షన్ లేకపోతే పొరపాటు లేదు అన్నారు. రైతు విషయంలో డిక్లరేషన్ వేయడంలో ఫెయిల్యూర్ వచ్చేసరికి రెండు సంవత్సరాలు జైల్లో పడవేయి అన్నారు. ఇది [illegible] విధానం అవునా కాదా తమరే చెప్పండి. రెండవది అప్పుల విషయం. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారి ఆలోచన చాలా చిత్రంగా ఉంది. ఒక రైతుకు [illegible] ఎకరాల భూమి ఉంది అనుకుందాము. 20 ఎకరాలు ఉంది కదా అని 50 వేల రూపాయిలు అప్పు చేశాడు. అప్పు చేస్తే, ఇప్పుడు 12 ఎకరాలే ఉంటుంది. [illegible] అప్పు మాత్రం 50 వేలు అట్లాగే ఉంటుంది. [illegible] 12 ఎకరాల [illegible] 12 ఎకరాలు [illegible]

[illegible]

ఎకరానికి రు 500 ల కంటె మించి ఉండడానికి వీలులేదు అని లిమిట్ పెట్టారు. శిస్తులు 50 రెట్లు అంటే బాగానే కనిపిస్తున్నది కాని రు. 500 ల కంటె మించదు అన్నప్పుడు మనం ఒకటి ఆలోచించాలి. 500 రూపాయలు ఎటువంటి భూమికి ఇస్తారు 12 ఎకరాల భూమితో ఐదు మంది మనుష్యులు సక్రమంగా బ్రతకడానికి, నాగరికతా సమాజంలో మిగతా వారందరితోపాటు బ్రతకడానికి పిల్లలను చదివించుకోడానికి, అన్నింటికి సమృద్ధిగా ఫలితాన్ని ఇచ్చే భూమి అని దేనిని అంటున్నారో దానికి రు. 500 లు ఇస్తారన్నమాట. ఇది నామ. వా పరిహారం కాదా? ఇంకా కఠినమైన మాటనే ఉపయోగించడానికి ఇష్టపడతాను కాని లాక్కోడం అనే అంటాను. అంతకంటె పెద్దమాటకు పోను. ఈ లాక్కోడం అనే విధానం కమ్యూనిస్టు పద్ధతి కాదా అని అడుగుతున్నాను అడుగునుంచి ప్రవేశించిందో, పై నుంచి ప్రవేశించిందో కాని ఈ కమ్యూనిస్టు విధానం ప్రవేశించింది. ఇందులో నరసింహారావుగారిని నిందించవలసిన పని లేదు. వారికి ఒక చట్రం ఢిల్లీలో ఇచ్చారు. దానిని వారు తెచ్చారు అందులో ఇంతంతా ఇమడ్చాలి అన్నారు. 3-4-5 తరాలకు ఒకే తరం అన్నారు. 12 ఎకరాల నుంచి 18 ఎకరాల వరకు ప్రారంభించి పైన 54 ఎకరాలు దాటకూడదు అన్నారు. ఎట్లాగో శ్రమపడి అట్లాగే ఒక విధంగా ఇరికించారు. అక్కడ కూర్చున్నారు. సిద్ధాంతులు. ఒక సిద్ధాంతి ఈ మధ్య ఇక్కడకు వచ్చాడు న్యూ ఎమ్. ఎల్. ఏ క్వార్టర్సుకు. సహోతా గారట, ఎమ్. పి. ఆయన మాట్లాడుతాడంటే వినడానికి వెళ్ళాను. పంజాబులో ఐదుగురు కష్టపడి 8 ఎకరాల భూమి మీద శ్రమపడి మంచి పంట పండిస్తే వారి యొక్క ఖర్చులు పోగా రు. 10000 లు వచ్చాయట. ఇది ఆయన చెప్పింది. అట్లాగే లెక్క వేసినా, దానిని ఐదుగురికి వంచితే రు. 2000 లు వస్తుంది. దానిని 12 నెలలకు వంచితే ఒక ప్యూన్‌కు వచ్చే జీతం కంటె తక్కువ వస్తుంది. ఆయన చెప్పిన జీతం కూడా వ్యవసాయదారునికి బంట్రోతు జీతం మించి ఇవ్వలేదు వ్యవసాయదారుడా, నీవు బానిసగానే ఉండాలి, సమాజానికి సేవ చేస్తూ అందరి వంటలు పండిస్తూ బానిస బ్రతుకులోనే ఔదార్యంగా ఉండాలి అంటారు శ్రీకృష్ణగారు మరొక రూపంలో మనవిచేస్తున్నాను. 12 ఎకరాలు మంచి భూమి యిచ్చారు. ఎవరికి యిచ్చారు? ఒక మొగుడు, ఒక పెండ్లాము, ఇద్దరు మైనరు కొడుకులు, మరొక ఆడపిల్ల ఉంది. 5 గురికి 12 ఎకరాలు. ఆడపిల్లకి రేపు [illegible] రెండున్నర ఎకరాలు పట్టుకుపోతుంది. [illegible] మిగిలిన 10 ఎకరాలు ఉంది. 17 సంవత్సరాల మైనరు కొడుకు [illegible] 18 [illegible] బయటకు పోతాను అని అంటే 2 ఎకరాలు [illegible] వాడి స్టాండర్డు ఆఫ్ లివింగ్ [illegible] చేస్తున్నారు? నేను [illegible] కావాలి. [illegible]

[illegible]

చొప్పున తీసుకుంటారు 12 ఎకరాలు ఉంచుతామన్నారు ఎకరం 5 వేల రూపాయలు చేస్తుందనుకుంటే 5 12— 60 వేలు అవుతుంది. పట్టణాలలో అయితే 5 లక్షల రూపాయల వరకు సీలింగు మళ్ళా లాండ్సు, బిల్డింగ్సు మీద వేస్తారు. ఇండస్ట్రీస్ మీద లేదు మెషినరీ మీద లేదు అయితే వీడుమాత్రం అనువుగా దొరికాడు విప్లవ సిద్ధాంతమును వీడిమీద అమలుపరచాలి ఎలక్షను మానిఫెస్టోలో చెప్పింది చూపించుకోవాలనేది తప్ప మరొకటిలేదు మొత్తంమీద సీలింగులో 12 ఎకరాల సీలింగు పెట్టడంలో రాడికల్ పొరపాటు ఎక్కడఉందంటే ఫ్యామిలీ అనేదానిని లెక్కవేయడంలో 5 గురిని ఒకటిగా చేసి దానిని సీలింగు పెట్టడంలో తప్పు చేశారు ప్రతి వ్యక్తికి పట్టణంలో గాని పల్లెటూరులోగాని గౌరవంగా జీవించే హక్కు ఉంది వారు ప్రభుత్వాన్ని ఉద్యోగం అడగలేదు తన బ్రతుకు తాను బ్రతుకుతాడు. ఉద్యోగస్థునికి ఉద్యోగం ఉంటుంది అతనికి ఎంతయినా జీతం ఉంటుంది అతని భార్యకు కూడా ఉద్యోగం ఉంటుంది ఇక్కడ మాత్రం 5 గురిని కలుపుతూ ఒక మనిషి క్రింద లెక్కవేసి చేసినందువల్ల రాడికల్ మిస్టేకు వచ్చింది. ప్రతి మనిషికి ఒక యిండివిడ్యువల్‌గా లెక్కవేసి తీసుకుని చేయడానికి ఎందుకు సందేహం? అతడు గౌరవంగా బ్రతకడానికి మినిమం స్టాండర్డు ఆఫ్ లివింగ్— మాక్సిమం అక్కరలేదు— ఒక్కొక్క వ్యక్తిని లెక్కవేసి సీలింగు పెట్టమని చెబుతున్నాను దానికి ఏమీ అభ్యంతరం లేదు అయితే దానికి రేష నేల్ ఉండాలి. లెక్క ఉండాలి అంతేకాని నిరంకుశ విధానం పనికిరాదు. కమ్యూనిస్టులు వచ్చారు రష్యాలో తిండికి చాలక యితర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు నేను యాక్టు తాలూకు లోపాలను చెప్పలేను వాటి సంగతి అలా ఉండనీయండి. డబుల్ క్రాప్ వెట్ లాండ్ అన్నారు డబుల్ క్రాప్ వెట్ లాండ్ అంటే కాంగ్రెసువారు యింతవరకు అనౌన్సు చేసిన విధానానికి విరుద్ధమైనది కాంగ్రెసువారు ఏమి అన్నారంటే డబుల్ క్రాప్ అంటే అష్యూర్డు సప్లయి ఆఫ్ వాటర్ ఫర్ టూ క్రాప్స్ అన్నారు. కాని యిప్పుడు 5 సంవత్సరాలలో మూడు సంవత్సరాలు రెండు క్రాప్పులు ఉండి రెండు సంవత్సరాలు ఒకటే క్రాప్ ఉంటే డబుల్ క్రాప్ అంటున్నారు ఒక వెట్ క్రాప్ వేసి తరువాత జనుము, వేరుశనగ వేసినప్పుడు అది డబుల్ క్రాప్ వెట్ లాండ్ అనే అర్థము రాదు. వారు యింతవరకు యిచ్చినటువంటి యింప్రెషనుకు వారు చెప్పినదానికి చాలా విరుద్ధమైనది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు చాలా సమయం తీసుకున్నారు ఇంక ముగించండి.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు:—అయితే యింక నేను ఏమీచెప్పడం లేదు. ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. నరసప్ప (జడ్చెర్ల):— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన లాండ్ రిఫారమ్సు బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను అయితే అందులో తెలంగాణాకు సంబంధించిన కొన్ని విషయాలు మననిచేస్తున్నాను

ఇప్పుడు మనం తీసుకున్నటువంటి విరముల గురించి కొన్ని గమనించాలి. ఒందో బస్తు డిపార్టుమెంటువారు భూములను వర్గీకరణ చేసినప్పుడు తెలంగాణాలో కొన్ని ప్రాంతాలలో చవిటి నేలలు ఉన్నాయి. ఉప్పు అధికంగా ఉంది కనుక సారవంత మైన నేల అని పేపరు మీద దో ఫసలా భూములుగా నిర్ణయించడం జరిగింది అంతే కాకుండా వాటిపైన గవర్నమెంటు రివిన్యూ కూడా ఎక్కువ బారా ఉంది. ఇప్పుడు ఈ వర్గీకరణకు వచ్చినప్పుడు అటువంటి భూములు వాస్తవంగా రెండు ఫసలీ శిస్తు ఏనూలు అయ్యే అవకాశంలేదు చిన్న చిన్న చెరువులు రెండు నిండితే ఒక చెరువు క్రింద పండితే రెండవది మూడుసార్లు నిండితేగాని పండదు అయితే రికార్డులో మాత్రం దో ఫసలా భూములుగా ఉండిపోయినవి అందుచేత వర్గీకరణను మళ్ళా యిప్పుడు ఒకసారి పరిశీలిస్తే మంచిగా ఉంటుందని మనవిచేస్తున్నాను. డెల్టాలో ఉండే భూములకు చవిటి భూములకు ఒకేమాదిరిగా దారా వేయడం అన్యాయం. అందుచేత అధికారులతో కూలంకషంగా పరిశీలించి ఏవి దో ఫసలా వేయాలో నిర్ణయించాలని మనవిచేస్తున్నాను ఇప్పుడు ఈ లాండు రికార్డ్సులో మాత్రం కుష్కీ భూములు కూడా అదే విధముగా ఉన్నాయి అయితే కొన్ని భూములలో యిప్పుడేమిత్రుడు పుల్లారెడ్డిగారు చెప్పినట్లు మహబూబ్‌నగర్ జిల్లాలో 9 తాలూకాలున్నాయి, కొన్ని తాలూకాలు రేగడి భూములున్నాయి. కొన్ని కొన్ని పనికిరాని ఎర్ర భూములున్నాయి. వర్గీకరణ గురించి వచ్చినప్పుడు ఒక ప్రక్కన మంచి సారవంతమైన భూములు రెండవప్రక్కన ఎర్ర చెల్కా నేల ఒకే తరగతి క్రిందకు వస్తాయా అనే సందేహం కలుగుతుంది కాబట్టి యిటువంటివి జరుగకుండా విచారణచేసి న్యాయం జరిపించాలని మనవిచేస్తున్నాను కొంతమందికి ఒకప్రక్కన ఉద్యోగాలు మరొక ప్రక్కన భూములు ఉన్నాయి సీలింగు భూములకు మాత్రమే యింప్లిమెంటు చేస్తున్నాం వారికి ఉద్యోగము ద్వారా జీతం వస్తుంది. వారికి భూములుండనీయడం ఎంతవరకు సమంజసమో ఆలోచిం చాలి అటువంటివారిని సీలింగు నుంచి మినహాయిస్తే బాగుంటుందేమో తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

గొర్రెల కాపరుల విషయము ముఖ్యముగా మనవిచేయవలసి వుంది ఈ బిల్లును నేను సంపూర్ణముగా సమర్థిస్తున్నాను సోషలిస్టు పంథాలో అమలు కావాలి. భూ సంస్కరణలు రావాలి. పైన వున్నవారిని క్రిందికి తీసుకువచ్చి, క్రింది వున్నవారిని పైకి తీసుకువెళ్ళి సోషలిజాన్ని తీసుకురావలసిన అవసరము వుంది అని చేస్తున్నాము. ఇంచుమించు 60 లక్షలమంది గొర్రెల కాపరులు వున్నారు అంటే ఆ కేస్టుకి సంబంధించినవారు. ఈ పరిశ్రమమీద ఆధారపడిన వారు 45 లక్షలమంది వున్నారు. 120 వులెన్ కోఆపరేటివ్ సొసైటీలు వున్నవి. ఒకటి స్టేటు సొసైటీ వుంది. మన రాష్ట్రములో 82 లక్షల గొర్రెలు వున్నవి. 82 లక్షల పౌండ్ల ఉన్ని ఉత్పత్తి అవుతున్నది. దానిపైన 45 లక్షల మంది జీవిస్తున్నారు ఇదివరకు గొర్రెల పెంపకానికి అని ఇంత శాతము భూమిని కేటాయించి వున్నారు. అటువంటి భూములను భూములులేని పేదవారికి పంచా లనే ఉద్దేశ్యముతో హరిజనులకు, గిరిజనులకు పేదవారికి యిచ్చుకొంటూ వచ్చారు.

భూములు వుంటేనే వారికి గొర్రెలు వుంటాయి. లేకపోతే గొర్రెలను వుంచుకొనే అవకాశము వుండదు. గొర్రెలు రాష్ట్రములో వుండాలన్నా, ఈ పరిశ్రమ జీవించి వుండాలన్నా వారికి భూమి వుండడం అవసరము. మేత కొరకు కొంత భూమి వుండడము అవసరము. పెద్ద భూస్వాములు కొంత భూమిని దున్ను కొంటూ, కొంత దున్నుకొనకుండా బీడుక్రింద విడిచిపెట్టేవారు. ఆ బీళ్ళలో గొర్రెలను మేపుకొంటూ వారు జీవిస్తూ వచ్చారు. ఈ పరిశ్రమను ఒక కుటీర పరిశ్రమగా పోషిస్తూ వచ్చారు. ఈ భూసంస్కరణల తరువాత గొర్రెలకాపరులు తమ గొర్రెలను మేపుకొనడానికి భూమి లేకుండా పోతున్నది. 2, 4 వందల ఎకరాలు వున్న భూస్వాములను తగ్గించివేస్తున్నాను. చిన్న చిన్న కమతాలు ఏర్పడుతున్నవి. వారికి వుండే 10, ఎకరాల భూమిలో ఏ 10 పర్సెంటు, 20 పర్సెంటు బీడుగా వుంచుకొంటారనే అవకాశము ఏమాత్రము లేదు.

శ్రీ యమ్. నాగిరెడ్డి :—మనుష్యులకే తిండి లేకుండా వుంటే బీడు, బీడు అంటారు ఏమిటి ?

శ్రీ యన్. నరసప్ప :—లేకపోతే 60 లక్షల మంది నిరుద్యోగులవుతారు అని మనవిచేస్తున్నాను. రాయలసీమలో తెలంగాణాలోను 45 లక్షలమంది దీని మీద జీవిస్తున్నారు. 2, 3 సంవత్సరాలలో ఒక్క గొర్రెకూడ లేకుండాపోయే ప్రమాదము ఏర్పడుతుంది. గౌరవ సభ్యులకు ఇది కొత్త విషయముగా కన్పించ వచ్చును. ఆ కమ్యూనిటీవారు ఇంతవరకు వారికివున్న కష్టాలను విన్పించే అవ కాశము లేకపోయింది. ఇందిరా గాంధి పుణ్యమా అని, అనుకోండి, పి. వి. నరసింహారావుగారి నాయకత్వమువల్ల అనుకోండి ఇక్కడ ఈ పరిశ్రమ వారికి ప్రాతినిధ్యము కల్గినది. నేను ఆ పరిశ్రమకు చెందినవాణ్ని కాబట్టి మనవిచేసే అవ కాశం నాకు కలిగినది. అందువల్ల వేరే భావించవలసిన అవసరములేదు. ఏదైనా ఆలోచించేటపుడు నిష్పక్షపాతముగా ఆలోచించాలి. గొర్రెల కాపరులు ఏమీ ఇంటలెక్చువల్ కాదు. ఐ. ఎ. యస్. లు కారు. వారు చాల అమాయకులు. ట్రైబ్స్ కంటె వీరు ఏమీ తీసిపోరు. ఎంతో వెనుకపడి వున్నారు. భారత దేశానికి తలమానికమైన ఉన్ని పరిశ్రమ విషయములోను, గొర్రెల కాపరుల క్రెడిషన్ పోగొట్టుకొనకుండా సీలింగ్ ద్వారా మిగులుతున్న భూమిలో జాయింటుగా మేపుకొనడానికి అలాట్ చేస్తే బాగుంటుంది. లేకపోతే వీరు నిరుద్యోగులవుతారు. మొదటి ప్రయారిటీ వారికి యివ్వాలి. లేకపోతే ఈ పరిశ్రమ 2 సంవత్సరాలలో అంతరించిపోయే ప్రమాదము వుంది. ఈ రాష్ట్రములో 45 వేల ఉలెన్ మగ్గాలు వున్నవి. 120 సొసైటీలు వున్నవి. హరిజనులు, గిరిజనులతోపాటు వీరికికూడ ప్రయారిటీ ఇచ్చి గ్రామాలలోని పరిస్థితులనుబట్టి, గొర్రెల సంఖ్యనుబట్టి జాయిం టుగా మేపుకొనడానికి అవకాశము కల్పించాలి అని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అధ్యక్షా, పెండేకంటి వెంకటసుబ్బయ్య కమిటీ అని ఒక కమిటీని మన ప్రభుత్వమువారు వేశారు. పెండేకంటి వెంకట సుబ్బయ్య కమిటీ కాంగ్రెసు ప్రభుత్వానిదే. వారికి జీతభత్యాలు యిస్తున్నారు.

ఆ [illegible] పోస్టు ఇంకా బయటకు ఈనాటి [illegible] రాలేదు. [illegible] వేశారు? [illegible] మీరు ఫోర్సు బయటకు రాకుండా [illegible] అక్రమ [illegible] మిశ్రమ [illegible] [illegible] అని ఇందులో ఒక ఉద్దేశ్యము అన్నారు. [illegible] మై ఉద్దేశ్యము గ్రామీణ నాయకత్వాన్ని [illegible] [illegible] ఏమిటో [illegible] అర్థము కావటములేదు. ఆ నాయ [illegible] [illegible] కాంగ్రెసు [illegible] గ్రామీణ [illegible] శ్రీ [illegible] గారు ముఖ్యమంత్రి [illegible] చెబుతున్నాను [illegible] రావుగారు [illegible] చేస్తున్నాము. గ్రామీణ నాయకత్వాన్ని [illegible] ధ్యేయముగా పెట్టుకొన్నాము అంటే పార్టీ [illegible] సిద్ధముగా లేము దీనివల్ల మిడిల్ క్లాస్ [illegible] కాని [illegible] వారు బాగుపడతారంటే [illegible]. మీరు ప్రతి సెంటు భూమి అమ్ముతున్నారు కాని ఉచితంగా [illegible] ఎన్నికల మానిఫెస్టో ఏమిటి? పేదవారికి [illegible] వంతుల దగ్గర తీసుకుని పేదలకు పంచుతామని చెప్పారుకాని [illegible] చెప్పలేదే. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారం [illegible] చేస్తున్నారా అని అడుగుతున్నాను నాకు ముఖ్యమంత్రిపదవి ఇవ్వండి, నేను పేదవారికి ఉచితంగా ఇస్తాను భూస్వాములందరినుండి వచ్చే సర్ప్లస్ భూమిని ఒక్కపైసా [illegible] పేదవారికి ఇస్తాను. రైతులనుండి భూమి హరించి [illegible] మిగిలిన [illegible] అప్పు ఎంత వున్నదనేది చూస్తున్నారా అని అడుగుతున్నాను [illegible] అప్పులు అయిపోయారని అంటున్నారు అనారోగ్యంవల్ల అప్పు కాలేదా? [illegible] చేసినవల్ల అప్పు కాలేదా? వారి కుటుంబ పోషణ [illegible] కాలేదా, ఆ అప్పు తీర్చవలసిన బాధ్యత వారిమీద లేదా అని అడుగుతున్నాను మీరు [illegible] భూమి [illegible] కొద్దిగా ఇస్తున్నారు [illegible] లేదు. బాండ్ గా కొంత, క్యాష్ గా కొంత అంటున్నారు [illegible] గా కాని, క్యాష్ గా గాని ఇస్తామంటున్నారు. రైతులు మార్వాడీల దగ్గర 3, 4 రూపాయల వడ్డీకి తెచ్చుకొన్నది ఎలా తీర్చాలి? మీరు మిగిల్చే [illegible] వడ్డీకైనా సరిపోతుందా? అప్పుల గురించి మీరు ఆలోచించలేదు కాబట్టి [illegible] వారికి బెగ్గింగ్ బౌల్ కొన్ని ఇవ్వండి అని మనవిచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్ లో లక్షల ఎకరాలు బంజర్లు వున్నాయి. సెంటు భూమికూడా వుంచకుండా పంచారా అని అడుగుతున్నాను. రెక్కలు వచ్చి ఎగిరిపోవు అని ముఖ్యమంత్రిగారు అన్నారు ముందు వాటికంటె ఇది ముఖ్యం అంటున్నారు ఇది అవసరం లేదని ఎవరూ అనరు. స్పెషల్ డ్రైవ్ పెట్టారు, స్పెషల్ స్టాఫ్ వేశారు ఎందుకు లక్షల ఎకరాలు అనాధీనంగానూ, పోరంబోకులుగానూ మిగిల్చారు? ఆ భూములు పేదలకు ఇచ్చి పట్టాలు ఇవ్వకూడదా? బావులు త్రవ్వకోటానికి, ఫిల్టర్ పాయింట్స్ వేసుకోటానికి అప్పులు ఇవ్వకూడదా? రిక్లమేషన్ చేసుకో

టాని ఎందుకు అవకాశం ఇవ్వకూడదు ? స్త్రీ ధనం గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. భార్య, భర్త, పిల్లలు అందరూ కలిసి సర్‌ప్లస్‌ను పంచుకోవాలి, మొత్తం ప్రభుత్వం చెప్తున్నారు. స్త్రీల మీద అభిమానం వుంటే స్త్రీ ధనాన్ని ఎందుకు ఎగ్జెంప్టు చేయకూడదని అడుగుతున్నాను ఆలిండియా లెజిస్లేషన్ స్టేట్ లెజిస్లేషన్ ఎట్లా ఓవర్ రెయిడ్ చేయగలదు ? కోర్టుకు వెళ్ళటానికి ఇక్కడ క్లాజు పెట్టినంతమాత్రాన అది ఏ విధంగా ఉపయోగపడుతుంది ? హిందూ లా ను ఎమెండ్ చేయాలంటే పార్లమెంటు చేయాలి స్త్రీల మీద అభిమానం వుంటే వారిని ఎలిమినేట్ చేయండి సెపరేట్ యూనిట్‌గా ట్రీట్ చేయండి వారినో ఫ్యామిలీగా ట్రీట్ చేసి సర్‌ప్లస్ వుంటే తీసుకోండి 5 ఫసలి సంవత్సరాల్లో మూడు ఫసలి సంవత్సరాలు గవర్నమెంటు సోర్సెస్ ఇరిగేషన్ నుండి నీరు పారితే వెట్ ల్యాండ్ అన్నారు ఎస్యూర్డ్ వాటర్ సప్లయి వుంది ఒక తడి, అర తడి పారుతుంది నీరు పారినా ఘోరమైన పంట పడుతుంది రెండు తూములు, మూడు తూములు పండుతుంది దానిని కలపడం న్యాయమా ఆలోచించండి 18 సంవత్సరాలపై ఒక్క రోజు వున్నా మేజర్ అవుతాడు 17 సంవత్సరాల 6 మాసాలు వుంటే మైనర్ అవుతాడు 6 నెలలకు ఎంత దురదృష్టవంతుడవుతున్నాడు ? హిందూ లా ప్రకారం బిడ్డ పుట్టగానే జాయింట్ ఫ్యామిలిలో ఆస్తికి భాగస్వామి అవుతాడు ఏ విధంగా హిందూ లా ను వోవర్ రెయిడ్ చేయగలరని అడుగుతున్నాను పరశురామనాయుడుగారు ఇవి బయట పెట్టవద్దు, కోర్టుకు పోవటానికి వుంటుంది అంటున్నారు చాలా తక్కువ క్లాసిఫికేషన్స్ ఇచ్చారు ఒక గ్రామంలోనే 100 క్లాసిఫికేషన్స్ వుంటాయి. రెండు పుట్లు పండేవి, తూముడు పండేవి వున్నాయి ఫెర్టిలిటి ఆఫ్ సాయిల్, సోర్సెస్ ఆఫ్ ఇరిగేషన్ దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను టెయిల్ ఎండ్ ల్యాండ్స్ వున్నాయి ముందు నార వేయటానికి వీలుకాదు వెనక నార మునక తేలుతుంది డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో 50 పర్సెంటు ఎక్స్‌ట్రా ఇస్తున్నారు. ఇక 24-1-71 రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో పెట్టారు ఆ తేదీకి శాంక్టిటి ఏమిటో అర్థం కావడంలేదు 1-1-71 అంటే, 15-1-71 అంటే 1-2-71 అంటే అర్థం వుంది గాని 24 వ తేది అని పెట్టారంటే మన అనుయాయులు 23 న రిజిష్టరు చేసుకున్నారా అని అడుగుతున్నాను జెన్యూయిన్ ఎగ్రిమెంట్స్ వున్నాయి రిటెన్ ఎగ్రిమెంట్స్ వున్నాయి సీలింగు వస్తుందని మోసం చేయటానికి చేసుకున్నవి కావు ఆది అందరకూ వర్తిస్తుందంటే అది న్యాయమా ? గ్రేజింగ్ ఫీల్డ్స్ వున్నాయి, క్యాజురినా ల్యాండ్స్ వున్నాయి ఫారెస్ట్ ల్యాండ్స్ వున్నాయి ఇవి కల్టివేషన్‌కు పనికివస్తే తీసుకోండి పనికివచ్చినా రాకపోయినా తీసుకొంటున్నారు అది ఎంతవరకు న్యాయమో ఆలోచించండి పశువులపై జీవించేవారు వున్నారు గ్రేజింగ్ ల్యాండ్స్‌కు ఎందుకు ఎగ్జెమ్ప్ట్ చేయకూడదు ? రైతులు తమ చేతుల మీదుగా ఎందుకు భయంకరమైన పనిష్‌మెంట్ ఇస్తున్నారు ? పొరబాటున డిక్లరేషన్ ఇవ్వకపోతే రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించక తప్పదు అన్నారు ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వమైనా అమాయకులైన రైతులకు శిక్ష వేయటానికి పూనుకున్నదా అని అడుగుతున్నాను మీ అధి

కారులు ఇంటింటికి వెళ్ళి ఎందుకు కనుక్కోకూడదు ? అధికారులే ఎందుకు సంతకం పెట్టించుకోకూడదు ? తెలిసో, తెలియకో, చదువురాకనో నెల రోజుల లోగా రైతులు డిక్లరేషన్ ఇవ్వకపోతే జైలుకు పంపడం ఏమి న్యాయం- అని అడుగుతున్నాను ఇకపోతే ఇడియట్ అనే పదం వుంది నాకు అర్థం కాలేదు. చిన్నప్పుడు ఎప్పుడో చదువుకున్నాను ఇడియట్ తరఫున మైనరో, గార్డియనో డిక్లరేషన్లు ఇవ్వాలని వుంది ఇడియట్ కు గార్డియన్ ఎవరు తీసుకువస్తారో తెలియదు. అధికారులే ఆ ఇడియట్ వద్దకు పోతె సరిపోతుందని మనవిచేస్తున్నాను.

ఇక, మీరు మిగిల్చే భూమి హౌస్ సైట్స్ కు ఇస్తామన్నారు హౌస్ సైట్స్ కు ఇంకేదైనా ఎక్వైర్ చేయవచ్చునుకదా నిజంగా మీకు ప్రేమాభిమానాలు వుంటే హౌస్ సైట్స్ కు వేరే రూపంలో చేసుకోవచ్చు హరిజన గిరిజన, వీకర్ సెక్షన్ కు వ్యవసాయానికి ఇవ్వవచ్చుకదా ఎవరికైతే ఇస్తారో వారు కొనుకోవాలిట. పది యాన్యువల్ ఇన్ స్టాల్ మెంట్స్ అని పెట్టారు రెండు ఇన్ స్టాల్ మెంట్స్ కట్టి ఆపి వేస్తే దానిని తిరిగి ప్రభుత్వం తీసుకొనటమే కాకుండా కట్టిన రెండు ఇన్ స్టాల్ మెంట్స్ కూడా రద్దు అవుతుందని చెప్పారు. అటువంటి సహాయము జరుగుతుంది యీ నాడు పేదలకు వారి చేతిమీదుగా, కాంపెన్సేషన్ అంటే ప్రభుత్వము పూర్తిగా ఆప్షన్ తీసుకున్నది క్యాష్ గాని బాండ్స్ గాని వారి ఇష్టము వచ్చిన పద్ధతిలో చేయవచ్చునని అన్నారు, కరీంనగరము జిల్లాలో ఫారెస్టు డిపార్టుమెంటువారు సీలింగు బిల్లు వస్తుందనే ఉద్దేశములో ఎక్వయిర్ చేయడం జరిగింది అని ఆరోపణ చేస్తున్నాను దానిలో వుండే నిజానిజాలను ముఖ్యమంత్రిగారు బయట పెట్టాలని కోరుతున్నాను రైతులకు ప్రైవేటు ట్యాంక్స్ వున్నవి, అంటే తనకు స్వంతంగా 30 ఎకరాల ట్యాంకు బెడ్ వుంటుంది, దాని క్రింద 20 ఎకరాల ఆయకట్టు, మొత్తము 50 ఎకరాలు లెక్కకు వస్తుంది, స్వంత ట్యాంకు, గవర్నమెంటు సోర్స్ ఆఫ్ ఇరిగేషన్ గాదు 30 ఎకరాల ట్యాంక్ బెడ్ వుంటే, దానిని యీ సీలింగు నుండి ఎలిమినేట్ చేయగలిగారా ? లేదా ? అన్వయింపజేస్తున్నారా ? అన్వయింపజేస్తే రైతుకు ట్యాంక్ మిగలదు, ప్రభుత్వానికి ఆయకట్టు మిగలదు, అంతవరకు జరిగేది ఖాయము, ముఖ్యమంత్రిగారు ఒకటి చెప్పారు, నాకు వుండే భూమిని త్యాగము చేయడానికి సిద్ధముగా వున్నానని సభలో ఇండివిడ్యువల్ గా ఛాలెంజి చేస్తున్నానని అన్నారు, 61 లో వారు త్యాగముచేసి వుంటే సంతోషించేవారము, అప్పుడే ల్యాండ్ రిఫార్మ్స్ వచ్చినవి, అప్పుడు వదలుకొని వుంటే ఎంతో బాగుండేది, గాలికిపోయే పేల పిండిని రామార్పణం అనడం మంచిది గాదు; ఎవరైన త్యాగము చేసినట్లు నిరూపించుకోవాలంటే, బ్లాకు మనీని గోల్డును త్యాగము చేస్తే నిజమైన త్యాగము అవుతుంది గాని కేవలము నినాదాలతో త్యాగము అంటె మంచిది గాదు, బాగా ఆలోచించాలి. ఒకనాడు రైతులవల్లనే యీ కాంగ్రెస్ జీవించింది, కాంగ్రెసు ప్రభుత్వాలు యీనాటికి రైతులవల్లనే వున్నవి, గ్రామీణ నాయకత్వము వల్లనే యీ నాడు కాంగ్రెసు ప్రభుత్వాలు నిలిచి వున్నవి ఇది మాత్రము హెచ్చరిక అనుకోండి, విజ్ఞప్తి అనుకోండి, ఏదైనా అనుకోండి, యిది

యథార్థమైన పరిస్థితి అని మనవిచేస్తున్నాను మీ నోటి నుండే రైతు దేశానికి వెన్నముక అని నినాదము యిచ్చారు, స్వాతంత్ర్య పోరాటములో రైతులు త్యాగము చేస్తేనే స్వాతంత్ర్యము వచ్చింది. పేదలకు నిజమైన న్యాయము యీ బిల్లువల్ల జరుగదు రైతులు హతమైపోతారు. మధ్యతరగతి రైతులు అనేవారు యిక వుండరు. అప్పుల ఆస్తి మీరు మిగిలించే ఆస్తికి సరిపోతుంది, మీరు యిచ్చే చిప్ప మాత్రము మిగులుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి గోవర్ధన్‌రెడ్డి (మునుగోడు) :—అధ్యక్షా, ఈ రోజు మనము ఒక చరిత్రాత్మకమైన బిల్లును చర్చించబోతున్నాము తెలంగాణ ప్రాంతము నుండి వచ్చిన మాకు యీ బిల్లు పెద్దగా ర్యాడికల్‌గా గాని కొత్తగా గాని కన్పించడము లేదు. 1954 లోనే మాకు ఒక ల్యాండ్ రిఫార్మ్స్ అక్టు రావడం జరిగింది, అంతేగాకుండా ముఖ్యమైన టెనన్సీ అక్టు వచ్చింది. దానివల్ల చాలా మంది బీద రైతులకు చిన్న చిన్న రైతులకు లాభము కలిగింది. ఏమైనప్పటికీ మనము యీ రోజు కాంగ్రెసు స్లోగన్స్ ప్రకారముగా కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రకారముగా కాంగ్రెస్ చేసిన రెజుల్యూషన్స్ ప్రకారముగా ల్యాండ్ రిఫార్మ్స్ తెచ్చుకుంటున్నాము ఈ ర్యాడికల్ రిఫార్మ్స్ ఆంధ్ర ప్రాంతమువారికి కొంత దిగ్భ్రాంతిని కలిగించడము కొంత భయోత్పాదాలను కలిగించడము సహజమే. ముఖ్యంగా కమ్యూనిస్టు సోదరులకు చెబుతున్నాను వారు ప్రతి రైతు కూడా భూస్వామి అనే తప్పుడు భావనలో వున్నారు ఇప్పుడు శ్రీకృష్ణగారు, యీ భూస్వాముల భూములు పోతున్నాయని భయపడుతున్నారనే ధోరణిలో మాట్లాడుతూ వచ్చారు. తెలంగాణాలోగాని మెట్ట ప్రాంతాలలోగాని 100, 150 ఎకరాలు వుండేవారు పెద్ద భూస్వాములు అయితే, కమ్యూనిస్టు పార్టీలో వుంటూ సోషలిజం గురించి మాట్లాడుతూ ఏర్‌కండిషన్ కార్స్‌లో తిరుగుతుంటే, వారిని ఏమి అనాలో నాకు అర్థము కావడము లేదు. దున్నేవాడికే భూమి కావాలి అన్నారు, పని చేసే వారికే పరిశ్రమ అన్నారు, వ్యాపారము మొదలైనవి ప్రభుత్వము చేతిలో వుండాలనేదానికి యీ భూసంస్కరణలు నాంది మాత్రమేనని చెబుతున్నాను, అని కూడా రాకుండాపోవు, ఆ సంస్కరణలు అన్ని యీ ముఖ్యమంత్రిగారి ద్వారానే వస్తాయని చెబుతున్నాను. ఆ రోజు వ్యవసాయము మీద ఆధారపడినవారే గాకుండా పరిశ్రమల మీద చిన్న వృత్తుల మీద ఆధారపడినవారు చాలా సంతోషిస్తారు. 25 సంవత్సరాలనాడు ఏ కాంగ్రెసు అయితే ప్రభుత్వము చేయడము మొదలు పెట్టిందో అదే కాంగ్రెసు చిరకాలము యింకా స్థిరంగా వుండి భారతదేశ ప్రజల సేవ చేసే భాగ్యము కలుగజేస్తారని ఆశిస్తున్నాను. ఈ బిల్లును చక్కగా డ్రాఫ్టు చేశారు, అయితే అనుభవము లేనివారు డ్రాఫ్టు చేసినట్లు అక్కడక్కడ కొంత కనబడుతోంది ఈ సందర్భములో కొన్ని విషయాలు ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను. మధ్యతరగతి రైతులు, లోయర్ మిడిల్ క్లాస్ రైతులు, ఎవరైతే భూములు సాగు చేస్తున్నారో, వారికి కొంత తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, చదువుకోడానికి కొంత అవకాశాలు కల్పించి సరైన నిర్ణయము చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏర్ కండిషన్డు కార్సులో

తిరుగాలని, పెద్ద హౌసెస్‌లో వుండాలని మా కోరికగాదు. పత్రికలలో చూశాను, నా విషయము వ్రాశారు, ఏదో కొంత మంది సభ్యులు పార్టీలో సంతకాలు సేకరిస్తే మంచిది గాదు, నాయకుడికి చెప్పుకుంటే అన్ని సక్రమంగా సరిదిద్దుతాడనే ధోరణిలో బయలుదేరితే, యువ కాంగ్రెసు ప్రతినిధిని అని నన్ను అన్నారు అంటే వారు నన్ను ఎంత బాగా అర్థము చేసుకున్నారో తెలుస్తుంది. పోతే యీ డబుల్ క్రాఫ్ వెట్ ల్యాండు క్లాసిఫికేషన్ విషయములో తేడా ఏనబడుతున్నది. దానిని సరి చేయవలసిన అవసరము వుంది. డబుల్ క్రాఫ్ వెట్ ల్యాండ్ తెలంగాణా ఏరియాలో వుంది, కుంటల క్రింద చెరువుల క్రింద వున్నదానిని డబుల్ క్రాప్ వెట్ ల్యాండ్ అని క్లాసిఫై చేశారు, కాని అఖిల భారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అయితేనేమి ముఖ్య మంత్రుల కాన్ఫరెన్స్‌లో అయితేనేమి కొన్ని చెప్పారు, డబుల్ ఎస్యూర్డు వాటర్ ఫర్ ఎంటైర్ క్రాప్, సింగిల్ ఎస్యూర్డు వాటర్ ఫర్ ఎంటైర్ క్రాప్, అంతేగాకుండా దీనిలో ఏమి చెప్పబడింది అంటే double crop which is classified as Thari అన్నాము. సింగిల్ వెట్ క్రాప్ తరి అన్నాము, ఇందాక మిత్రులలో చెప్పడం జరిగింది, కొన్ని చెరువుల సంగతి ఎట్లా వుందో చెప్పాను, అది డిస్కస్ చేయడము మంచిది, ఒకసారి పంట పండిన తరువాత దున్ని నాట్లు పెట్టిన తరువాత చెరువు ఎండిపోతుంది, వాన పడక—పదిరోజుల తరువాత వర్షము వచ్చి నెలరోజులు పారిన తరువాత మళ్లీ ఎండిపోతుంది. ఫలానికి వచ్చేముందు మళ్ళీ ఎండిపోతుంది. ఇటువంటి చెరువులు కుంటలు చాలా వున్నవి. అట్లా నెలా రెండు నెలలు పారే వాటిని యీ క్లాసిఫికేషన్స్ క్రిందకు తెస్తే మంచిదిగాదు. ఈ క్లాసిఫికేషన్స్ 4 చేశారు, ముఖ్యమంత్రిగారికి చిన్న సలహా యిస్తున్నాను. డబుల్ క్రాప్ వెట్ ల్యాండున సింగిల్ క్రాప్ వెట్ ల్యాండును మూడు క్లాసిఫికేషన్స్ చేయండి చేసి డబుల్ ఎస్యూర్డు వాటర్, సింగిల్ ఎస్యూర్డు వాటర్ చేసి—ప్రికేరియస్ వాటర్ సప్లయి వున్న, కుంటలు చెరువుల క్రింద వున్నవి అన్ని కూడా—రెవిన్యూ రికార్డ్సులో డబుల్ వెట్ ల్యాండ్ వుండనీ, సింగిల్ వెట్ ల్యాండ్ వుండనీ, ప్రికేరియస్ క్రింద తెచ్చి—27 ఎకరాలకు మించకుండా వేడితే బాగుంటుంది. ఎందుకంటే కుంటల క్రింద కూడా ఎ క్లాసు ల్యాండు వుంది, చెరువుల క్రింద కూడా ఎ క్లాసు ల్యాండు వుంది. ఆ ల్యాండ్స్ డబుల్ క్రాపు అయినా కూడా మూడు నాలుగు నెలల కంటే ఎక్కువ అవడము లేదు, సింగిల్ క్రాప్ అయినా రెండు మూడు నెలల కంటే ఎక్కువ అవడంలేదు. అవి అన్ని యీ క్లాసిఫికేషను ప్రకారము ప్రికేరియస్ క్రింద వస్తే తెలంగాణ రాయలసీమ మెట్ట ప్రాంతాలకు అన్యాయము జరగదని మనవిచేస్తున్నాను. డ్రైలో ఇ. ఎఫ్. జి. హెచ్. అన్నారు, జి. అండ్ హెచ్ ను కలిపి ఒకే క్లాసిఫికేషన్ చేస్తే బాగుంటుంది. దానివల్ల మెట్ట ప్రాంతాలలో వున్నవారికి అనుకూలంగా వుంటుంది. ట్రిబ్యునల్స్‌ను వేస్తున్నా మన్నారు, చాలా బాగుంది, ఒక్కరే అఫిషియల్ మెంబర్ వుంటే దానిలో కొంత కరప్షను చేయడానికి అవకాశము వుంటుంది, అది లేకుండా చేయడానికి

యిద్దరు నాన్ అఫిషియల్స్‌ను వేస్తున్నామని చెప్పాను, అది బాగుంది, దానిని పూర్తిగా సమర్థిస్తున్నాను.

ఇది రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు అన్నారు. 24-1-71 తరువాత అంతకుముందు కూడ కొంత జరిగితే అవి ట్రిబ్యునల్స్ విచారించి కొంత న్యాయం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు అది చాలా బాగుంది ఒకటిమాత్రం ప్రభుత్వ దృష్టికి తెస్తాను ఇది ముఖ్యమంత్రిగారికి కూడ తెలుసు తెలంగాణా ప్రాంతంలో పది సంవత్సరాల క్రితము కాగితం లేకుండా స్టాంపు కాగితాలపయిన వ్రాసి అమ్ముకున్నారు పట్టా ఇచ్చే బాధ్యత కొన్నవారిపయిన ఉంది. అమ్మేవారిదే బాధ్యత అన్నారు ఇప్పుడు అది సాధ్యంకాదు. బాధ్యత ఇద్దరికయినా ఉండాలి లేక పోతే అరాచకానికి దారితీస్తుంది. యీ విషయం ఆలోచించాలి.

తరువాత స్త్రీ ధనం విషయంలో ఒక చిక్కు ఉంది. భార్య గ్రామం భర్త గ్రామానికి 50 మైళ్ల దూరం ఉండి భర్తకు ఇక్కడ భార్యకు అక్కడ భూమి ఉంటే ఒకరు సరండరు చేస్తే కష్టము ప్రభుత్వం అదికూడా గమనించాలి క్లాజు 13-బిలో లాండు ప్రభుత్వం ఎలాగ డిస్ట్రిబ్యూట్ చేయాలని ఉంది. భూమికి మాక్జిమం కాకుండా మినిమం ఫిక్స్ చేయాలి. వ్యవసాయదారులు భూమిపయిన ఆధారపడిఉంటారు. వారికి అవకాశము ఉండాలి భూమి హరిజనులకు షెడ్యూల్డు తెగలవారికి ఇస్తామన్నారు కాని క్రింది హోల్డింగు 5-10 ఎకరాలు ఫిక్స్ చేసి దానికి తక్కువ కాకుండా రయితులకు ఫిక్స్ చేస్తే బాగుంటుంది. అది సాధ్యం కాకపోతే ఒక గ్రామంలో 150-200 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉంటే అవి 400-500 ఎకరాలతో కో-ఆపరేటివ్ ఫార్మింగు పెట్టాలి రయితు బాధ్యతతో యీ కో-ఆపరేటివ్ మానేజిమెంటు ఉండకుండా యీ ఫారమ్సు పెట్టాలి ఆ విధంగా అయితే లాభంగా ఉంటుంది. కొంతమంది భూములు ఒకటి రెండు సంవత్సరాల నుంచి లీజుకు చేస్తున్నారు. అటువంటివారు భూములపయిన చాలా కాలంగా ఆధారపడిఉన్నారు. ఒక సంవత్సరం ఒక భూమి మరొక సంవత్సరం మరొక భూమి ఇస్తారు టెనన్సీ వారిపయిన పడకుండా చేస్తారు. అటువంటివారికి వారు సాగుచేస్తున్న భూములు పంచినట్లయితే వారికి ప్రిఫరెన్సు ఇవ్వాలి. 14 వ క్లాజులో కాంపెన్‌సేషను విషయం చెప్పారు. 50 రైట్సు అనడం అన్యాయం ఎకరానికి 4-5 వేలు కోరడంలేదు. రయితులు మూడు ఎకరాలు క్రయి అయితే 20 వేల రూ.ల అప్పుతో బావులు త్రవ్వకంలాంటి పనులు చేసుకుంటారు. రయితులను అప్పుల పయిన వదలి వారి మిగులు భూములు తీసుకొనడం మంచిదికాదు. అప్పులు తీర్చే బాధ్యత ప్రభుత్వానికి లేదు. నామినల్ కాంపెన్‌సేషను ద్వారా నాలుగవవంతు అప్పు తీర్చే బాధ్యత మనకుండాలి. లేకపోతే వారు బ్రతకలేరు. కరువు వస్తోంది. ఆరు సంవత్సరాల నుంచి రెగ్యులరుగా కరువు ఉంది. అప్పులు చాలా వున్నాయి. డిపెనింగ్ ఆఫ్ వెల్స్‌కు ఇతరములవాటికి 500-1000 రూ.లు అప్పులు లాండు మార్టుగేజి బ్యాంకుల నుంచి ఇతర బ్యాంకుల నుంచి అప్పు తెచ్చి భూమి అమ్ముకో

కుండా వచ్చే సంవత్సరం పంట బాగుంటే తీర్చుకోవచ్చు అని అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా ఆ అప్పులు తీర్పించే బాధ్యత ఉండాలి. పెద్ద పెద్ద భూస్వాములకు రెండు మూడు లక్షలు ఉంటె అది ఇవ్వడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. మధ్యతరగతి రయితుల సంగతి వేరు. యీ రోజు తహశీలుదారుకు నెలకు 350 రూ. లు జీతం వస్తుంది. 70-80 ఎరయి ఎకరాలు సాగుచేసుకునే మధ్యతరగతి రయితులకు నెలకు రెండు వందల రూ.ల ఆదాయం కూడా రాదు. పెద్ద భూస్వాముల కంటె మధ్యతరగతి రయితులను కాపాడే బాధ్యత ప్రభుత్వము పయిన ఉంది. కాబట్టి ఒక అయిదువేల రూ లు కాంపెన్‌సేషను వస్తే కాష్ రూపంలో ఇచ్చి పైన వచ్చినది అప్పులు తీర్చడానికి ఉపయోగిస్తే మంచిది. మాగ్జిమం కాంపెన్‌సేషన్ పదివేల రూ.ల కంటె ఎక్కువ అవసరంలేదు. వెయ్యి ఎకరాల భూమి అక్వయిరు చేసినప్పటికి పదివేల రూ ల కంటె కాంపెన్‌సేషను అవసరంలేదు. చిన్న రయితులకు లాభసాటిగా మాత్రము ఉండాలి. చిన్న రయితులకు 100 సైమ్సుకు పెంచాలి. ఫస్ట్ హోల్డింగు తరువాత నెక్స్ట్ హోల్డింగుకు పది శాతం 20 శాతం ఉండాలి. చిన్న రయితులు బాగుపడాలి. యీ విషయాలన్ని కన్‌సిడరు చేయాలని కోరుతున్నాను 22-డి- క్లాజులో కాంగ్రెసు వర్కింగు కమిటీలో చేసిన 3 రికమెండేషన్సు ఉన్నాయి. అవి కూడ ప్రభుత్వం ఆలోచించాలి. రిజిస్టర్ డయిరీ ఫారమ్సు, రిజిస్టర్డు గోశాలాస్ వీటికి ఎగ్జెంప్షను ఇవ్వాలి. ఆర్చర్డ్సు వరంగల్ జిల్లాలో 400-500 ఎకరాలున్నాయి. వాటిని 10-5 ఎకరాలు చేసి పంచితే ఆర్చర్డ్సుగా ఉండే అవకాశంలేదు. వాటిని రక్షించాలి. ఆర్చర్డ్సును ప్రభుత్వం తీసుకుని డిపార్టుమెంటు ద్వారా వాటిని కాపాడాలి. స్త్రీ ధనం విషయంలో బిడ్డల పెళ్ళిళ్లకు అవసరమయితే అమ్మవచ్చు. అటువంటి రిజిస్టరు అయినా కాకపోయినా స్త్రీ ధనంగా గుర్తించాలి. ప్రభుత్వం మధ్యతరగతివారికి ఎంతకాలం నుంచో సహాయం చేస్తున్నది. వారి మేలుకోరే యీ భూసంస్కరణలు పెస్తున్నారు. భూ సంస్కరణలు ఎవరూ ఆపలేరు. యీ సంస్కరణలు ఆపినట్లయితే విప్లవం దేశంలో రావడం తప్పదు. మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకొని మనం ప్రొసీడు కావాలని కోరుతున్నాను. ఈరోజున చేసేదానికంటే మాట్లాడడం ఎక్కువగా ఉంటున్నది. ఆచరణలో చాలా తక్కువగా ఉంటున్నది. వాస్తవంగా మాట్లాడితే రీ-యాక్షనరీ అనడం పరిపాటి అయిపోయింది. అందులో ఏమీ అనుభవం లేకుండా మాట్లాడకండని చెపుతూ సెలవు తీసుకొంటున్నాను. జై హింద్.

శ్రీ ఓంకార్ :—అధ్యక్షా, లాండు రిఫార్మ్సుబిల్లు ఆశయాలు చూస్తే బ్రహ్మాండంగా వున్నాయి కాని ఆచరణలో పేదలకు భూమి లభించదు. వున్నవారి భూమి పోదు. గ్రామ సాంఘిక జీవితం మీద భూస్వామి పట్టును బ్రద్దలు చేయడం, పేదలకు భూమి లభించడం ఈ రెండు ఆశయాలూ కూడా నెరవేరడంలేదు. ప్రతి దానికి రైతు అని వాడుతున్నారు. రైతు ఎవడు, ధనికుడు ఎవడు, పేదవాడు ఎవడు, వ్యవసాయకార్మికుడు ఎవడు అనేవి శాస్త్రీయ దృక్పథంతో బిల్లులో నిర్వచించి వుంటే తేలిక అయ్యేది. భూస్వామిని, రైతును కలిపి రాజుకు,

రంగిప్పకు ఒకే సూత్రాన్ని వర్తింపచేస్తున్నారు. వ్యవసాయకార్మికునికి నిర్వచనం వుంది. అతనికి ఏరకమైన స్వంత ఆస్తి లేకుండా, కేవలం రెక్కల మీద ఆధారపడి కూలి చేసుకొని జీవించేవాడు. కొద్దో గొప్పో భూమి వున్నప్పటికీ, దానిపై వచ్చే ఆదాయం సరిపోక ఇతరచోట్లకు కూలికి పోయేవాడినీ వ్యవసాయ కార్మికుడని అంటాము తనకున్న ఆస్తితో తను తన కుటుంబం అంతా శ్రమపడి దానిపై వచ్చే ఆదాయంతో బొటాబొటిగా నడుపుకొనేవాడిని మధ్యతరగతి రైతు అంటాము. వీరు తరుచు అప్పులపాలు అవుతూ వుంటారు. స్వంత ఆస్థి తగినంతగా ఉండి, తన కుటుంబంతో పాటు ఎక్కువ మంది కూలీలను పెట్టుకొని పని చేసుకొనేవాడిని ధనిక రైతు అంటాము మధ్యతరగతి రైతుకు తను సంపాదించే భాగం తక్కువగానూ, ధనిక రైతుకు ఎక్కువగానూ వుంటుంది. అదే తేడా ఇద్దరకూ, వీరి కుటుంబ సభ్యులు శ్రమ పడకుండా మేనేజిమెంటును శ్రమగా లెక్కకట్టకూడదు కేవలం — కూలీల ద్వారా, జీతగాళ్ల ద్వారా పనులు చేయించుకొంటూ, దోచుకొంటూ, కౌలుకిచ్చుకొని, వడ్డీలకు ఇచ్చుకొని జీవించేవారిని పెద్ద భూస్వాములు అంటాము. ఈ రకంగా ఖచ్చితమైన నిర్వచనాలు వున్నాయి అంతేకాదు, భూస్వామికి గ్రామంలో ఆస్థేకాదు. పట్టణాలలో సినిమా హాల్స్ వున్నాయా, హోటల్సు వున్నాయా, మోటర్లు వున్నాయా, ఉద్యోగాలలో వున్నారా, కలెక్టర్లా తహసిల్దారా అనేది కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఈ విధంగా మొత్తం ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రకమైన దృక్పథంలో నిర్వచనాలు లేకపోవడంవల్ల పెట్టుబడిదారీ విధానాన్ని పటుతరం చేయటానికి పనికివస్తున్నది తప్ప సోషలిజం అనేది ఎక్కడా కన్పించడంలేదు. ఆ పరిధిలో అయినా భూమిని తీసి పంచటానికి పంచటానికి ప్రయత్నం జరుగుతున్నదా అంటే కొండంత రాగం తీసి ఎచ్చుకంత పాట పాడినట్లుగా వుంది ఫ్యామిలి నిర్వచనం చూసినా అందులో అనేక మినహాయింపులు ఇవ్వబడ్డాయి. ఒక కుటుంబంలో పెళ్ళికాని బిడ్డ వుంటే, మేజర్ కొడుకు వుంటే స్టాండర్డు హోల్డింగ్ వుంచుకోవచ్చు అట్లాగే విడాకులు పుచ్చుకొన్నట్లు నాటకాలు ఆడి స్టాండర్డు హోల్డింగు వుంచుకో వచ్చు. అలాగే ముసలమ్మలు, తండ్రో, తల్లో నాయనమ్మో వుంటారు. వారిని కుటుంబ సభ్యులుగా పరిగణించటానికి వీలులేదు. వారు స్టాండర్డు హోల్డింగు వుంచుకోవచ్చు. సామాన్యంగా భూస్వాములలో పెళ్లికాని మేజర్సు వుంటారు. మేజర్సుగా వుండి స్టాండర్స్ పెంచుకొంటే దానికి పరిమితి లేదు. పది స్టాండర్డ్సు హోల్డింగ్సు అయినా ఫరవాలేదు. ఈ రకంగా చూస్తే ఇక మిగిలేది సున్న, డబ్బ. కాగితాలు మా పాలు, భూములు దొరల పాలు. కన్వర్టెడ్ క్రిస్టియన్స్, ముస్లిమ్స్ దీనిక్రిందకు వస్తారా అనేది సందేహంగా వుంది. జాయింట్ ఫ్యామిలి వుంటే హిందూ లా ప్రకారం ఒక పద్ధతి వుంటుంది. క్రిస్టియన్స్, ముస్లింలు హిందూ లా క్రిందకు ఎలా వస్తారు? ఇక క్లాసిఫికేషను చాలా అశాస్త్రీయంగా వుంది. తెలంగాణాలో మా ప్రాంతానికి సంబంధించి డి. కి మించి పోవు. 12 అణాలలోనే వున్నాయి కాని అంతకుమించిన భూములు లేవు, ఆ రకంగా పరిస్థితి వుంది.

పైగా ఈలోగా భూములను అనేకరకాలుగా మరమ్మత్తులు చేసుకొని అభివృద్ధి

చేసుకోవడం జరిగింది, కనుక ఈ విధంగా ఎట్టి పరిస్థితులలోను యీ తరంగాని లేకపోతే ఆనవారి పద్ధతిగాని ఈ రకమైన క్లాసిఫికేషన్స్ వుండకుండా ఖచ్చితంగా తరి అంటే ఏమిటీ దుఫసలా అంటె ఏమిటి అనేది నిర్వచనం ఏదైతే యిచ్చారో అది కరక్ట్ అని భావిస్తున్నాను. ఆ నిర్వచనముల లోబడి మాత్రము, ఆనవారి పద్ధతి పెట్టుకుంటూ, ఏరువాక పద్ధతి పెట్టుకుంటూ, పది ఎకరాలు, దుఫసలా పండే భూమి అయితే వుంచాలి, ఎక్ ఫసలా పండే భూమి అయితే 15 ఎకరాలు వుంచాలి, ఖుష్కికి సంబంధించి ద్రాక్ష తోటలను కూడా దీని క్రిందకు తెచ్చారు, అది చాలా తప్పు, పండ్ల తోటలు తరికంటె విలువైన పంటలను యిస్తాయి. కాబట్టి ఖుష్కి క్రింద లెక్కపెట్టడానికి వీలులేదు. వీటిని తరి క్రిందగాని లేకపోతే మరొక విధంగాగాని పట్టి బిల్లు చేయవలసిన అవసరము వుంది. పోతే ఒక కుటుంబానికి అయిదుగురు సభ్యులని మాత్రము చూడవలసి వుంటుంది. అంటే, భార్య, భర్త, ముగ్గురు మైనర్లు, ముగ్గురుకన్న ఎక్కువ మైనర్సుగాని మేజర్స్‌గాని యిక్కడ విచక్షణ చూపరాదని మనవిచేస్తున్నాను. అంతకంటే ఎక్కువ వుంటే అయిదింటిలో ఒక్కొక్క వ్యక్తికి—మనము నిర్ణయించే స్టాండర్డ్ హోల్డింగుతో నేను ఏకీభవించడంలేదు—దుఫసలా పది ఎకరాలు, ఎక్ ఫసలా 15 ఎకరాలు, ఖుష్కి అయితే 20 ఎకరాలు, 30 ఎకరాలవరకు వుండాలి—యీ స్టాండర్డు హోల్డింగుతో అయిదవ వంతు పెంచుకుంటూ ఎంతమంది పెరిగితే అంత మందికి వుండాలి, కాని ఎట్టి పరిస్థితిలోను ఒకటిన్నర స్టాండర్డు హోల్డింగుకు మించకూడదు. అదే విధంగా అయిదుగురికంటె తక్కువ వున్న కుటుంబములో అయిదుగురినుండి ఒక్కొక్క వంతు చొప్పున తగ్గించుకుంటూ రావాలి. అందులో మూడింట రెండు వంతులుకంటే తక్కువ గాకుండా ఆ కుటుంబానికి వుండేట్లు చూడవలసిన అవసరం వుంటుంది. అంతేగాని యీ రకంగా మేజర్స్ మైనర్స్ అని దీనిలో చూపడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. కొంత మంది మిత్రులు గిట్టుబాటు కమతము లేదని అన్నారు, ప్రభుత్వమే ప్రకటించిన ప్రకారము నూటికి 42 మందికి వ్యవసాయము లేదు, వారి గిట్టుబాటు కమతము సంగతి ఏ దేముడు ఎరుగు? నూటికి 33 మంది రెండు ఎకరాలు లోపు వున్నవారే వున్నారు, వారి కమతము ఏమిటీ? మధ్యతరగతి రైతులు చాలి చాలక నానా బాధలు పడుతున్నారు, వారి కుటుంబ కమతము సంగతి ఏమిటీ? కుటుంబ కమతాలు, గిట్టుబాటు కమతాలు అనేవి ఫ్యూడల్ సంబంధమైన వాదన అని మనవిచేస్తున్నాను. పైగా వ్యవసాయం అభివృద్ధి చేస్తున్నామంటారు, ఎక్స్ టెన్సివ్ కల్టివేషన్ ద్వారా గాకుండా యింటెన్సివ్ కల్టివేషన్‌ద్వారా చేయవలసి వుంటుంది. పారిశ్రామిక రీత్యాకూడా ముఖ్యమైనటువంటి మార్పులు తీసుకురావాలి. సోషలిజం అన్నప్పుడు కేవలము వ్యవసాయానికి సంబంధించిన మార్పులు తెస్తేనే సరిపోదు, గుత్త పెట్టుబడులను జాతీయము చేయాలి, కీలకమైన భారీ పరిశ్రమలను జాతీయము చేయాలి, విదేశీ సామ్రాజ్యవాదుల పెట్టుబడులను జాతీయము చేయాలి. అలా జాతీయము చేసి చివరకు భూమి తీసుకున్నా నష్టపరిహారం యివ్వకూడదు, యిప్పటికే లోటు బడ్జెటుతో అనేక అవస్థలు పడుతున్నాము, పైగా ఎక్కువవున్న వారినుండి మనము

తీసుకుంటున్నప్పుడు నష్టపరిహారము అనే సమస్య ఎందుకు వస్తుంది? అది యివ్వవలసిన అవసరము లేదు. పంచేటప్పుడు డబ్బుకు పంచే అవసరము లేదు. కౌలుదారుల విషయము ఒకటి మనవిచేస్తాను, ప్రొటెక్టెడ్ టెనంట్స్‌గా యిదివరకున్న చట్టము ప్రకారము భూములు తీసుకోడానికి అవకాశము యిస్తున్నారు, ప్రొటెక్టెడ్ టెనన్సీ వచ్చి 20 సంవత్సరాలు అయింది, ఈనాటికి ఖబ్జాలో మాత్రము ప్రొటెక్టెడ్ టెనంట్స్ కానటువంటివారు వున్నారు బోలెడుమంది, ఆ విషయము ముఖ్యమంత్రి గారికి తెలుసు, తెలంగాణాలోని సభ్యులందరికి తెలుసు. అసామీ శిఖ్మీదారు ఆక్టు ప్రకారముగా ఎవరైనా 12 సంవత్సరాలు వరుసగా ఖబ్జా కలిగి అనుభవిస్తూ వున్నట్లయితే అతనిని శిఖ్మీదారుగా పరిగణించవలసి వస్తుంది. అది వర్తింపజేసి అట్లా వున్నవారందరికి యివ్వవలసి వుంటుంది. అమ్మడానికి కొనడానికి సంబంధించి జనవరి 24, 1971 నుండి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అని పెట్టారు, కాని అసలు ముఖ్యమంత్రిగారు యీ రకంగా చేయాలని ఆలోచించేప్పుడు ముఖ్యంగా 1970 సెప్టెంబరు 20వ తేదీన ఏ సంప్రదింపులు జరిగాయో ఆ సమాలోచనలనుబట్టి, ఆనాటినుండే చాలామంది మార్చుకుంటూ పోయారు. అందుకని అప్పటినుండి పెట్టాలి. ఇంకొక విషయము, ఆ తరువాత అమ్మినవారు అయ్యా, మేము యీ చట్టానికి తూట్లు పొడిచే వుద్దేశ్యముతో అమ్మలేదు, మీ లెజిస్లేషన్‌ను విఫలం చేయాలనే వుద్దేశ్యముతో అమ్మలేదు అని సత్ప్రవర్తన సర్టిఫికెటు సంపాదించుకొని ఆర్. డి. ఓ కు నచ్చచెప్పగలిగితే, అమ్మినవారు బహాల్, కొన్నవారు బహాల్. ఆ విధంగా సీలింగును తప్పించుకోడానికి, జరిగిన క్రయ విక్రయాలను సంపూర్ణంగా లీగలైజ్ చేయడానికి పూర్తి రక్షణ యిందులో కలిగించబడింది. ఈ లొసుగులతో వున్న చట్టాన్ని—భూసంస్కరణలు చేశామంటే కాదు, ఎక్కడికైతే అక్కడికే అని సర్దుకోవడంతప్ప మరేమి లేదు—తీసుకువచ్చి, ప్రజలలో బ్రహ్మాండమైన ఆశలు కల్పించారు, అవి దీనిద్వారా నెరవేరవు అని సవినయముగా మనవిచేస్తున్నాను. నా సూచన ఏమంటే, దుఫసలాకు పది ఎకరాలు, ఏక్‌ఫసలాకు 15 ఎకరాలు, ఖుష్కికి 20, 30 ఎకరాల మధ్యన వుండాలి, అంతకుమించి వుంచకూడదు, యీ రకంగా భూమిని తీసి పంచడమనేది చాలా ముఖ్యమైనటువంటిది, ఇప్పుడున్న నిరంకుశ వుద్యోగులద్వారా యిది జరుగదు, ఎవరైనా అభ్యుదయకాములు వుంటే వారిని శంకించడము లేదు. పటేలు పట్వారినుండి మొదలుకొని పైవరకు అందరు భూములు గలిగినటువంటి దొరల బిడ్డలే. వారు తమ భూములను తమ చేతుల ద్వారా యివ్వరు, రెండు పద్ధతుల్లో చేయాలి, గరిష్ట పరిమితికి మించి ఎవరికైతే భూమి వుంటుందో అటువంటివారితో సంబంధము లేకుండా వారిని యిందులో పాల్గొననీయకుండా, భూ సంస్కరణల మీద యింటరెస్టు వున్నవారిని పేద ప్రజల తరఫున ఎన్నిక అయిన ప్రతినిధులతో కమిటీలు వుండాలి, రెండవది, ప్రభుత్వము కూడా సంపూర్ణముగా కూలి, పేద, మధ్యతరగతి రైతులకొరకు, నేను నిర్వచించిన నిర్వచనము ప్రకారము, భూస్వాములనుండి అదనపు భూములను సంపాదించే పద్ధతిలో పోవలసి వుంటుంది. అట్లా గాకుండా పోలీసును తీసుకువచ్చి రైతులకు తన్నులు గుద్దులు తినిపిస్తూ మేము దొరలవద్ద నుండి భూములు

కుంటామంటే హులక్కి, అంతా బూటకము, నిన్న నా వద్దకు ఒక గ్రామీణ రైతు వచ్చాడు, యీ భూసంస్కరణలు ఏమిటి అని, తెల్లవార్లు విన్న తరువాత ఆయన ఒక కథ చెప్పాడు, వెనుకటికి ఒక పెద్దమనిషి వుండేవాడట, తాంబూలము పైన గుడ్డకప్పి ఫలహారమో అనేవాడట, వూళ్ళో జనము అంతా వచ్చేవారట, పైన వున్న గుడ్డ తీసివేసి చట్టి తాంబూలము క్రింద పెట్టేవాడట, ఫలహారంలేదు ఏమిలేదు, వచ్చినవారు నెత్తిన చేతులుపెట్టుకొని పోయేవారట, ఈ సంస్కరణల గురించి యింతవరకు ముగించిన ప్రచారమంతా వట్టి ఫలహారము తప్ప మరొకటి గాదు. దీనిగురించి సమగ్రంగా ఆలోచించవలసిన అవసరము వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی - مسٹر اسپیکرسر - آج لینڈ سیلنگ جو ایوان میں پیش کیا گیا ہے - میں اور میری پارٹی اسکی تائید کرتی ہے لیکن اس میں جو باتین تشنه رہ گئی ہیں اور جنکے متعلق اس بل میں کوئی رہنمائی نہیں کی گئی ہے اگر انکو سریل میں شامل کرلیا جائے تو ٹھیک ہوگا - پہلی چیز یہ ہے کہ اوقافی جائیدادوں کو اس بل سے مستثنی قرار دیا جائے - جو جائیدادین اوقاف میں درج رجسٹر ہیں انکو اس سے مستثنی قرار دیا جائے - پنجاب میں بھی ان جائیدادوں کو مستثنی قرار دیا گیا ہے - اس لئے یہاں بھی انکو مستثنی کردیا جائے تو ٹھیک ہوگا - دوسری چیز مہر سے متعلق ہے اسکی اس بل میں صراحت نہیں کیگئی - ایک مسلمان عورت کو مہر کا حق حاصل رہتا ہے - اس لئے مہر کی رقم کو بھی اس میں شامل کیا جائے تاکہ وہ چاہے تو وہ مہر حاصل کرلے یا طلاق حاصل کرتے وقت اس میں سے اپنا مہر حاصل کرسکے - تیسری چیز یہ ہے کہ بہت سے تعلیمی ادارے ہیں انکو بھی اس سے مستثنی کردیا جائے - بعض مذہبی تعلیمی ادارے ہیں انکی جائیدادوں اس اس سے مستثنی قرار دیا جائے - چوتھی چیز یہ ہے کہ آپ نے اس بل میں رکھا ہے کہ جو زاید زمینات حاصل ہونگی ان کا (۵۰) فیصد حصہ ہریجنوں اور گریجنوں کو دیا جائیگا - اس خصوص میں میرا سجیشن یہ ہے کہ مسلمان جو بیروزگار ہیں ان کو بھی یہ زمینات الاٹ کی جائیں تاکہ ایک طرف شہر میں جو بیروزگاری پھیلی ہوئی ہے وہ دور ہوسکے - اور دوسری طرف نوجوان طبقہ زراعت کرنے کی طرف راغب ہوگا - اسکے علاوہ جن زمینداروں اور جاگیرداروں کی زمینات لے لی گئی ہیں وہ بھی چونکہ بیروزگار ہوگئے ہیں ان کو بھی یہ زمینات دی جائیں تو انکی پریشانی دور ہوگی اور انھیں بھی روزگار مل سکے گا - اگر چیف منسٹر صاحب میری تجاویز کو اس بل میں شامل کرلیں تو ہمارے لئے یہ بل قابل قبول ہو جائیگا -

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా గత 25 సంవత్సరాలనుంచి మన రాష్ట్ర ప్రజలు కలలుకన్న భూసంస్కరణలు తెచ్చినందులకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. మన రాష్ట్రములో రకరకాలయిన

భూములున్నాయి డిస్ట్రిక్టువారిగా తాలూకా వారిగా రకరకాలయిన భూములున్నాయి మన ప్రభుత్వం 19-27-30-54 ఎకరాలు మినహాయించారు. సంతోషం. కాని వాటికి కొన్ని రుణబంధాలున్నాయి అవి అరికట్టడం కష్టం. విశాఖ జిల్లాలో పంటకూడా సరిగా పండదు అది మెట్టప్రాంతము వనరులు సరయినవి లేవు 40 ఎకరాలున్నవారికి కూడ ఇబ్బందిగా ఉంది. అమ్మితే ఎకరాకు 150-200 రూపాయలకంటె ఎక్కువగా రాదు ఒక్కొక్కచోట పల్లపు ప్రాంతాలున్నాయి అవి అమ్మితే ఎకరాకు రెండు మూడు వేలు రూపాయలు వస్తుంది జనరల్‌గా చూస్తే కొంతవరకూ మార్చాలి మనకు రకరకాలయిన సంస్థలున్నాయి కొన్ని వందల ఎకరాల భూమి ఆ సంస్థల క్రింద ఉంది వాటిని మినహాయించకుండా పేదలకు సహాయం చేయాలని కోరుతున్నాను మన ప్రభుత్వంవారు బంజరు భూములను పేదలకు ఇవ్వాలని నిర్ణయించారు కాలి బాటలకుకూడ హరిజనులు దరకాస్తులు పెట్టుకున్నారు. ఆ భూములు రయితుల ఆక్రమణలో ఉన్నాయి ప్రభుత్వం యీ మెట్ట భూములను గోవుల మేతకు తీసుకోవాలి గ్రామానికి ఒక పది ఇరవై ఎకరాలు గోవుల మేతకు కేటాయిస్తే పశువుల మేతకు వీలు కలుగుతుంది వర్షాభావంకూడ హెచ్చుగా ఉంది గోవులు ఇబ్బంది పడుతున్నాయి ప్రభుత్వం ప్రతి గ్రామానికి గడ్డి సరఫరా చేయాలంటే కష్టం ప్రతి గ్రామంలో కొంత భూమిని గోవులు గ్రాస్ట్రోత్‌కు మినహాయించాలి కుటుంబాల వారిగా కుటుంబ మెంబరుల వారిగా భూమి కేటాయించాలి ఒక కుటుంబంలో అయిదుగురు ఉంటె 12-27 ఎకరాలవరకూ వస్తుంది మిగతా భూమి శేషించినవారికి ఇవ్వవచ్చు బిల్లులో సరయిన మార్పులు ఇస్తే మనం ఆశించిన ఆశయాలు నెరవేరుతాయని మనవిచేస్తున్నాను నాకు 60 ఎకరాలు ఉంటె ఆ మొత్తం భూమిపయిన నేను లాండు మార్టగేజి బ్యాంకు దగ్గరో కాబూలివాని దగ్గరో అప్పుతెస్తె మీరు 18 ఎకరాలు ఉంచి మిగిలింది తీసుకుంటె నేను అప్పులు ఎలాగ తీరుస్తాను ? ఇటువంటి ఇబ్బందులుకూడా ఆలోచించాలి రయితులకు తరతరాలుగా ఉన్నవారికి నష్టంరాకుండా చేయాలని కోరుతున్నాను ఈ రోజు బంజరు భూములు పంచారు 1960-61 లో పట్టాలు ఇచ్చారు. అవి కాగితాలపయితే ఉన్నాయికాని హరిజనుల చేతికిరాలేదు పట్టాలు త్వరగా ఇవ్వాలని కోరుతున్నాను. భూసంస్కరణలు తెచ్చినందువలన సిబ్బందిని మాత్రం పెంచకూడదు కమిషనరు ఉంటె సిబ్బంది కావాలి, ట్రిబ్యునల్ ఉంటె సిబ్బంది కావాలి మనకు తహశీలుదారులున్నారు వారు చాలు యీ సిబ్బందికి డబ్బు ఖర్చుచేయకూడదు దీనిపేరుతో సిబ్బందిని పెంచి డబ్బు ఖర్చు చేస్తే మన ఆశయం దెబ్బ తింటుంది యీ బిల్లు త్వరగా డిశంబరు కంటె ముందుగా ముఖ్యమంత్రిగారు తేవాలని మనం ఆశించిన ధ్యేయం నెరవేరాలని కోరుతున్నాను దేవాలయ భూములున్నాయి ఆ భూములు తీసుకుని హరిజనులకు కౌలుకివ్వాలి వారికి సహకారం చేసి భూసంస్కరణల ద్వారా హరిజనోద్ధరణకు పూనుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు:—అధ్యక్షా! 25 సంవత్సరాల కాంగ్రెసుపాలన తరువాత దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్న యీ తరుణంలో, ధరలుఆకాశాన్ని అంటి సామాన్యులు జీవితావసర వస్తువులను రెట్టింపు ధరలకు కొని జీవించలేని యీ సమయంలో ప్రభుత్వం యీ 25 సంవత్సరాల దురహంకార పాలన ఫలితంగా అధికార దుర్వినియోగం ఫలితంగా అధికారములను పదే పదే ఉపయోగిస్తున్న ఫలితంగా ఉత్పన్నమయిన పాలక వర్గం ఆ వర్గములో చేరినటువంటి శ్రీమంతులు, భూస్వాములు నవ సమాజాన్ని సృష్టిస్తామని యీ ప్రభుత్వ పాలక వర్గం డబ్బు బాగా సంపాదించే ఇతర వర్గాన్ని సృష్టించిన యీ ప్రభుత్వం తాకూరు హరిప్రసాదు లాంటి వారిని సృష్టించారు. తాగూరు హరిప్రసాద్‌లాంటివారిని కాని ధర్మతేజ లాంటివారిని కాని సృష్టించబడింది 25 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలోనే అని విస్మరించరాదు. ఈ 25 సంవత్సరాల ఫలితాలలో కొత్త శ్రీమంతులు, కొత్త ధనస్వాములు చేతులలో ఎంత డబ్బుఉన్నది, పట్టణాలచుట్టూ కొండంతలుగా పెరిగిపోతున్నటువంటి ఆస్థుల యొక్క పట్టీలు వీటన్నింటి యొక్క వివరాలు ప్రభుత్వానికి తెలియాలి. ఈనాడు కేవలం రాజకీయ అధికారాన్ని కాపాడుకొనడానికి ప్రజలను మోసం చేస్తూ నినాదాలు చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి నినాదాలు చెబుతూ ప్రజలను మోసం చేయడంలో మేము సిద్ధహస్తులమనే ఉద్దేశంతో ఈ లెజిస్లేషను తీసుకొనివచ్చారు. ఈ నాడు దీనిని జాగ్రత్తగా ఆలోచించి చేయవలసిన అవసరం ఉందని అనడంలో ఎవరూ కాదనరు. ఈనాడు తప్పకుండా భూసంస్కరణలు జరగాలి. ఈనాడు సైంటిఫిక్‌గా కాని టెక్నలాజికల్‌గా కాని డెవలప్ అవుతున్నటువంటి పరిస్థితులలో భూమికి శాస్త్రీయంగా ఉత్పన్నం అవుతున్నటువంటి పరిస్థితులకు వ్యక్తికి ఏ విధంగా సంబంధాన్ని జోడించాలో ఆ విధంగా తప్పకుండా జోడించాలి. ఈ 25 సంవత్సరాల కాలంలో గ్రామాలలో ఉన్నటువంటి అస్థులను అమ్ముకొని వచ్చి పట్టణాలలో అస్థులు చేసుకున్నారు. అది 10 అంతలుగా పెరిగిన పరిస్థితులలో దీనిని జోడించకుండా ఒకే పద్ధతిలో తీసుకొనివచ్చారు. ఈనాడు గ్రామాలలో ఉన్న ప్రజలకు ఇవ్వకున్నా కాని వాళ్ళకు ఇచ్చినట్లుగా కనిపించాలి అనే పద్ధతిలో ఈ లెజిస్లేషను తీసుకొని వచ్చారు. కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఈ లెజిస్లేషను ద్వారా వాస్తవంగా ఈనాడు దున్నుకొని బ్రతికే రైతుకు ఏ విధంగా ఎంతవరకు ఉపయోగపడుతుందంటే అది ఏమీ కనిపించడంలేదు. ఈ విషయములో ముఖ్యంగా కొన్ని అభిప్రాయాలు తమ దృష్టికి తీసుకొనివస్తాను. ఈనాడు 10 టు 18 స్టాండర్డు యాకర్సు అంటున్నారు. ఈనాడు దేశంలో ఉన్నటువంటి స్టడీ రిపోర్టు ఏమిటి? ఏ విధంగా ఈనాడు వ్యవసాయ పరిస్థితులు ఉన్నాయి? రైతుకు ఒక ఎకరంలో ఎంత ఆదాయం వస్తున్నదని చూడాలి. ఈనాడు సెంట్రల్ లాండు రిఫారమ్సు కమిటీ కాని, మీరుకాని ఒక స్టాండర్డు హోల్డింగు అని నిర్ణయించేటప్పుడు మీరు ఆలోచించినటువంటి ఆలోచనలో బేసిస్ ఏమిటి? ఇన్‌కం మీద తీసారా, ప్రాపర్టీ మీద తీసేరా లేకపోతే వయబుల్ యూనిట్‌ను ఆధారంగా తీసుకొని తీశారా? ఏ విధంగా ఆలోచించి చేశారు? దాని బేసిస్ ఏమిటి? ఒక వ్యక్తికి కొంత భూమి

ఇచ్చినప్పుడు అతను అందులో బ్రతకడానికి ఆధారమైనా కల్పించకపోయేటువంటి పరిస్థితులలో ప్రజలకు ఆశ చూపిస్తున్నారు. ఇది చాలా నిరాశాజనకంగా ఉందని మనవిచేస్తున్నాను. ఈ పరిస్థితులలో కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొనివస్తాను.
"More than a century a'o Karl/Marx had pointed out, (in capital Volume III)that small peasant economy is a drag on scientifie agriculture, that private property in land is a hindrance to development,"
ఈ విధంగా స్మాల్ ఫెజంట్సును, అన్ ఎకనామిక్ హోల్డింగ్సును జోడించి ఒక లెజిస్లేషను తీసుకొని వచ్చినప్పుడు ఈ సమాజంలో ఉన్నటువంటి అన్ని వ్యక్తులలో కూడా ఈయొక్క రియాక్షను ఆలోచించి కనీసమైన న్యాయం చేసే విధంగా ఈ లెజిస్లేషనును తీసుకొని రావలసిన అవసరము ఉంది. అంతేగాకుండా The Pantnagar Report also contains a significant chapter on the question of the minimum land needed per family for viable farming. It is measured that an average family within the sampled area would require one hectare or 3 1½ acres of irrigated land in order to be barely self-sufficient. If this estimate were validated in other areas, land re-distribution would have to be parcelled out in lots of this size. Otherwise the Government would only be distributing poverty మీరు ఒక వ్యక్తికి భూమి ఇచ్చేటప్పుడు 2½ ఎకరాల నీటి సరఫరా కలిగిన భూమి ఇస్తేనే అతనికి జీవనయోగ్యంగా ఉంటుంది అని గవర్నమెంటు అగ్రికల్చర్ యూనివర్సిటీలో రీసెర్చి చేసి రిపోర్టు ఇచ్చారు. ఈనాడు మాగ్జిమమ్ 18 కాని 20 ఎకరాలు కాని పెట్టండి. మాగ్జిమమును మినిమమును బాలన్సు పద్ధతులలో పెట్టి వ్యవసాయం మీద అధారపడి బ్రతకడానికి ఎంతమందికి వీలుఉందో అంతమందికి అవకాశం చూపండి. హ్యూమన్ పవర్ ఉన్నవాళ్ళను వేరే రంగాలలో ఉపయోగించుకోవాలని అనే ఆలోచన లేకుండా కేవలము 10 కుంటలు ఇస్తాము అనడంవల్ల ఈనాడు ఉన్నటువంటి మన పరిస్థితి సంక్షోభమైన పరిస్థితులలో పడుతుందని మనవిచేస్తున్నాను అంతేగాకుండా చిన్న చిన్న ఫ్రాగ్మెంటేషన్సు ద్వారా ఈనాడు ఏవిధమైనటువంటి సంక్షోభం ఏర్పడుతున్నదో ఆలోచించండి నా మాటలే కాకుండా కారల్ మార్క్స్ చెప్పినటువంటి మాటల ద్వారా కాని లేదా ఈనాడు చాలా గొప్పగా నడుస్తున్నటువంటి అగ్రికల్చరల్ యూనివర్సిటీవారు స్టడీ చేసి చెప్పినటువంటి అభిప్రాయం ప్రకారమైనాకాని వయబుల్ యూనిట్ అనేది ఒకటి కావాలి. భూములు అక్కడ ఉన్నటువంటి ఋతుపవనాలు, నీరు మొదలైన వాటన్నింటిని కలిపి జోడించవలసిన అవసరం ఉంది. ఈనాడు ఏవైతే స్మాల్ ఫార్మింగు హోల్డింగ్స్ ఉన్నాయో వాటిని కో ఆపరేటివ్ లలో ఆలోచిస్తారా. వీటిని ఏ విధంగా ఆలోచిస్తారో కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ విషయాలన్నీ ఆలోచించేటప్పుడు మనకు ఆదర్శప్రాయముగా ఉన్నటువంటి రష్యాను కూడా చూడవలసిన అవసరం ఉంది.

క్రుశ్చెవ్ గారు ఒక సందర్భంలో చెప్పినటువంటి కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈ నాడు మన యొక్క మానసికమైనటువంటి ఆలోచనలు కూడా మనము దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసి ఉంది,

The book 'Kru hchev Remembers' has a chapter on the Russian experiments of collective farming which should provide a note of timely caution to all those determined to think with India's agricultural equilibrium. Krushchev declares that even in 1941, agricultural production had not caught up to the pr.collective farming day of 1928 All the suffering, starvation, deaths and mass transportions were not the result of any lack in theoritical ideas, nor of any shortage of dedeicated workers nor even or sabotage. The disaster can be chiefly attributed lo wrong conceptions of human motivation especially as may be found in agricultural communities.

Farming, anywhere in the world, requires very hard work for short periods during planting and harvesting, followed by long periods of idleness. A farmer would like to cut his crop as late as he can risk it, to get the maximum crop weight· He would then lise to complete the cutting as quickly as possible so that the grainds do not fail and get wasted He is, therefore, willing to work 24 hours a day, for days on end if need be, because it is by this short but stupendous effort that he is either making more money or saving his grain from being lost. The gain or loss is something very personal to him."

ఈ విష యంలో మీరు ఆలోచించినప్పుడు వ్యవసాయం విషయంలో యీ నాడు కంప్లీట్ స్టడీ లేకుండా మన భూమితో ఉన్నటువంటి సంబంధం కాని, మన దేశంలో పరిస్థితిని కాని, భూమిలో ఉన్నటువంటి తరతరాలను గాని, వ్యక్తికి భూమికి ఉన్నటువంటి సంబంధం కాని ఆదాయాన్ని కాని యే విషయం కూడా దృష్టిలో పెట్టుకోకుండా—మేము చెప్పినాము కాబట్టి యీ నాడు ఫలానా 1972 డిసెంబరు వరకు యేది అయిపోయింది అనిపిస్తాము తర్వాత యెవరికి దొరుకుతుందో యెవరికి దొరుకదో తెలియపనే పద్ధతి యేదైతే ఉందో అది కేవలం రాజకీయ నినాదాలతో రాజకీయ గందరగోళంలో ప్రజలను నమ్మించడానికి ప్రయత్నం యేదైతే ఉందో అది దేశంలో ఉన్నటువంటి యీ నాటి ఉత్పత్తే కాకుండా సాంఘిక న్యాయాన్ని దెబ్బ తీసిన వారు అవుతారని మనవిచేస్తున్నాను, అంతే కాకుండా యీ నాడు మందుముల నర్సింహారావు గారు ఒక ఆర్టికల్ వ్రాసినారు. వారిని ప్రత్యేకంగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. శ్రీ పి. వి. నరసింహారావుగారికి వారికి బాగా దగ్గర పరిచయం ఉంది వారు ఆ నాడు లాండ్ రిఫారమ్స్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. 15 సంవత్సరములు దాటిపోయినా ఆ నాడు హైదరాబాదు లో చేసినటువంటి లాండ్ రిఫారమ్స్ మొత్తం దేశంలోనే చాలా పురోగతితో చేసినటువంటివి, చాలా అభివృద్ధికరమైనటువంటి ఆలోచనతో చేసినటువంటివి అన్న మాట నేను కాదు ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పేటటువంటి విషయమే కాని నేను క్రొత్తగా చెప్పవలసిన పని లేదు.

This is written by Sri Narsimha Rao :—

"To the best of my knowledge the soils of Telangana are not alluvial where no gravel is met within a depth of tens of feet nor they of black cotton type where upto 7ft or 8ft there is clay with moisture holding capacity. There are no major river deltas like Krishna,

Godavari or Cauvery. Except in a few areas the land is known as 'Chalka' which is a mixture of sand and soil; If the proportion of soil is great, it yields something aud if sand is in excess the field is almost barren.

Apatr from weather 10 to 18 acres of dnuble cropped land under pere nnial or assured source of irrigatron is a fair level for imposing ceiling or not it is incorect to say that from such lands there is likely to be a net income of Rs. 1000 per acre. Farming is not the same thing as a manufacturing industry. Drought, floaps, pests and disease all take the tool and for arriving at the yeild or income the average of several years has to be taken. The further assumption at the dry land would yield nearly 8/3 of the doble cropped land is clearly incorrect. In so far as dry lands of Telangana are concerned, barring a few exceptions, the yield of jowar, bajra. castor or saff-flour is just one to two quintals per acre.

The ceilings on Telangana lands will have to be fixed at a relatively high level. To apply the limits of 10 to 18 acres fovr double cropped lands of the above catagory is highly arbitrary. Quality of soil and nature of irrigation must be given due consideration."

"The whole argument is that systematic study of all relevant factors should be undertaken before levels of ceiling are determined in each local area. To treat the whole country as a unit and aptly same limits within which ceilings are to be allowed to vary, is highly illegal and unfair.

In 1952 and again in 1961 the different types of lands were equated after due study and these must prevail until something better emerges out of the next act of studies."

ఇది నా అభిప్రాయం కాదు. మందుమల నర్సింహారావుగారు యిప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారో లేదో నాకు తెలియదు కాని ఎరస్ట్ వైల్ హైద్రాబాదులో లాండ్ రిఫారమ్స్ కమిటీలో అధ్యక్షులుగా ఉన్నటువంటి వారి అభిప్రాయం. అంతేకాకుండా మొత్తం అరైంజ్ మెంట్ అంతా యే విధమైనటువంటి స్టడీ లేకుండా మీరు పాత స్టడీ మీద ఆధారపడకుండా దేశంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకోకుండా కేవలం యీ హోల్డింగ్స్ అనే యీ పదాన్ని యేదైతే నిర్వచిస్తున్నారో అది న్యాయంకాదు. నేను మొట్టమొదటే చెప్పినాను మీరు మేగ్జిమమ్ యెంత పెడతారు ? మినిమమ్ యెంత పెడతారు అనే విషయంలో అనేటటువంటి విషయంలో మీతో నాకేమీ వాదం లేదు. మీరు యెంత పెట్టిన ఒక ఫారిన్ మేనేజ్ మెంట్ను నిర్వహించి ఆ ఫారిన్ మేనేజ్ మెంట్ కు క్రెడిట్ ఫెసిలిటీస్ కలిగించి ఆ ఫారిన్ మేనేజ్ మెంటును యీ నాడు ఉన్నటువంటి ఉత్పత్తి పడిపోకుండా సాంఘికంగా వారు దెబ్బతినకుండా దేశంలో సుకరమైనటువంటివి కలిగించే విధంగా ఉండాలి. అంతేకాదు యీ నాడు యిది రెట్రాస్పెక్టిఫ్ 24 జనవరి, 1971 నుండి అని అన్నారు. మరి యిది రెట్రాస్పెక్టివ్ గా ఆలోచించేటప్పుడు నేను మొదట మనవిచేసినట్లు దానిని సంపూర్ణమైనటువంటి అన్ని ఫేక్టర్స్ లో దాని యొక్క ఆలోచన లేకుండా కేవలం దానిని ఎక్స్పిడైట్ చేయడంవల్ల యెన్నో

క్రొత్త సమస్యలు, లిటిగేషన్స్ వస్తాయి ఈ నాడు దీనివల్ల గ్రామాలలో ఉన్నటువంటి యీ లిటిగేషన్స్ కాకుండా యింకా కొన్నవాళ్లు, అమ్మినవాళ్లు వాళ్ళకు శాంతిభద్రతలు లేనటువంటి పరిస్థితులు వస్తాయి అంతేకాకుండా యీ నాడు మీరు ఒక హోల్డింగ్‌ను డిక్లైర్ చేసి అది 10 యకరములు, 18 యకరములు, 20 యకరములు యెంత అయినా ఒకటి డిక్లైర్ చేసి తే హోల్డింగ్ యిచ్చేటప్పుడు వానికి ఎంకంబరెన్స్ క్లియర్ గా—అన్నివిధాలైనటువంటి అప్పులు, యేవిధమైనటువంటి బాధ్యతలు లేకుండా కనీసం వానికి యివ్వడం న్యాయంకాదా అని అడుగుతున్నాను సీలింగ్ లో యీ నాడు 50 పర్సెంటు అన్నారు. ఒకరు కొన్ని ఒకరు పెద్దగా చెబుతున్నారు. వారితో నాకేమీ పోటీలేదు 50 పర్సెంటు అన్నప్పుడు 50 సయ్యాపైసలు లాండ్ రెవిన్యూ ఉన్నటువంటి దానిమీద 50 పర్సెంటు అంటే యకరమునకు 25 రూపాయిలు పడుతుంది అంటే యీ నాడు యిక్కడ మనము తీసుకునేటటువంటి ఒకనాటి సిటింగ్ ఫీజ్‌కన్నా తక్కువ. ఈ విధమైనటువంటి సోషలిజంలో నినాదాలు చెబుతూ, తారతమ్యాలు తగ్గిస్తామని అంటూ ఒక ప్రక్కన యీ నాడు యేదైతే క్రొత్తవర్గం ఉన్నదో ఆ క్రొత్తవర్గం లక్షలు, కోట్ల రూపాయలు సంపాదించి కనిపించే డబ్బు కనిపించని డబ్బు సంపాదించి యీ నాడు సంఘంలో ఉన్నటువంటి పరిస్థితిని అన్నివిధముల దోపిడీచేసి వారు అష్ట ఐశ్వర్యములతో బ్రతుకుతూ అందులో యీ నాడు క్రొత్తవర్గంలోని కొంతమంది యీ డబ్బును సంపాదించేవారు, మీకు దగ్గర అయి, ప్రభుత్వం ఆశ్రయంతో యీ పరిమిట్ల పేరుతో ఒక సంతకంతో లక్షలు సంపాదించేటటువంటి యీ నాటి మీ పరిపాలన పద్ధతిలో కేవలం ఒక సమాజంలోని ఆ ఒక్క భాగంకూడా యెవరు అంటే తెలివితక్కువగా యీ నాడు 10, 20 సంవత్సరములుగా అమ్ముకొని పట్టణాలలో ఆస్తులు కొనుక్కుని లక్షలు రూపాయలు విలువగల ఆస్తులు కొనుక్కుని వేలకొలది రూపాయలు పరిశ్రమలలో కాని, యిళ్ళు కట్టుకొని కాని వీటి అన్నింటిద్వారా బ్రతుకుతూ ఒక్కొక్క వ్యక్తి 15 వేల రూపాయలు వరకు సంపాదించకలిగినటువంటి పరిస్థితులలో కేవలం మీరు శాస్త్రీయమైనటువంటి పద్ధతి లేకుండా సాంఘికమైన న్యాయం లేకుండా కేవలం ప్రజలను మోసముచేయడానికి ఉన్నటువంటి పరిస్థితి యేదైతే ఉన్నదో యిది చాలా అన్యాయంగా ఉందని మనవి చేస్తున్నాను ఈ నాడు సాంఘిక న్యాయాన్ని సమకూర్చేప్పుడు, డిస్పారిటీస్ తగ్గించేప్పుడు కనీసం యీనాడు వేతనాలలోగాని, పరిశ్రమలలోగాని పట్టణాలలో ఆస్థులలోగాని గ్రామాలలో ఉన్నటువంటి ఆస్థులలోగాని ప్రతి గ్రామంలో ఆస్థి ఉన్నది అంటే పట్టణాలలో ఉన్నటువంటి ఆస్థినికూడా ఆలోచించవలసి ఉంటుంది. కాబట్టి వాటి అన్నింటిని కూలంకషంగా ఆలోచించి డిలే చేస్తున్నదో దానివల్ల ప్రజలకు న్యాయం జరుగదు, ప్రజలకు భూమి పంచలేరు, పంచినటువంటి భూమి కూడా కేవలం మోసము చేయడానికి, వారికి యేదో నాకు భూమి ఉందని అనిపించడానికే కాని అటు ప్రజలు బాగుపడరు, యీనాడు ఉత్పత్తి పడిపోతుంది, సాంఘికంగా న్యాయం జరుగదు అంతేకాకుండా యిది కేవలం పూర్తిగా సంక్షోభానికి దారితీస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—అధ్యక్షా, దేశంలో ఒక విప్లవం ప్రజాస్వామ్య పునాదులపైన వస్తున్నటువంటి యీ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా యీ బిల్లు తీసుకురావడం జరిగింది. దాని విషయంలో జోక్యం కలిగించుకుని, ప్రోత్సహించి యీ స్వరూపములో యీ బిల్లు తీసుకున్నందుకుగాను ముఖ్యమంత్రి గారికి నేను పూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. చరిత్రలోనే యిది చాలా పెద్ద ఘట్టం అని నేను భావిస్తున్నాను. సమాజంలో అనేక ఇంట్రెస్టులుగల ఫోర్సెస్ ఉన్నవన్నమాట యదార్థం అదేవిధంగా కాంగ్రెసు సంస్థలోకూడా డిఫరెంట్ ఇంట్రెస్ట్సుగల ఫోర్సెస్ ఉండడంకూడా సహజం. ముఖ్యమంత్రివర్యులు పార్టీ మీటింగ్‌లో లేకపోతే ఒక చోట ఉపన్యాసం చెప్పారు. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రెండూ సెల్లక్ కార్ట్సు స్టేట్స్ అని పేరుగాంచినవిట అంటే ఇంకోమాటలో రియేక్షనరీ అనికూడా అనడానికి వీలుఉంది. కావున ఆంధ్రప్రదేశ్ has to raise to the concession. మొత్తం భారతదేశంలో అన్ని స్టేట్లతోబాటు ఇదిగూడా సమానంగా అభ్యుదయమార్గంపైన పోతుందని చూపెట్టుకొనడం ఎంతోఅవసరం. దానిలో ఎంతవరకు సాధ్యంఅవుతుందో అంతవరకు ఒక రేడికల్‌స్టాండ్ తీసుకునే ప్రయత్నం ముఖ్యమంత్రివర్యులు చేసినారు. దానికి నా ప్రత్యేకఅభినందనలు. అయినా బహుశ ప్రైమ్‌మినిస్టర్ పైన ఏవిధంగాఅయితే రియేక్షనరీ ఫోర్సెస్ కొద్దిగా తీసుకువచ్చి అనుకున్న దానికంటే కొంత వెనుకకు అడుగువేసేపద్ధతిగా ఢిల్లీలో కొన్నిసూత్రాలు రూపొందించడం జరిగిందో అదే మోస్తరుగా ఇక్కడకూడా ముఖ్యమంత్రిగారిపైన రియేక్షనరీ ఫోర్సెస్ ఇన్‌ఫ్లుయెన్సుపద్ధతిని అనడానికి నాకు ఏమీసందేహంలేదు. ముఖ్యమంత్రిగారు కాంట్రడిక్టుచేసినా అదినేను ఒప్పుకుంటానికికూడా వీలుండదు. అది యదార్థమైనవిషయం. ఆంధ్రప్రదేశ్‌లో ఒక బులెట్ కారు ఒక స్టేటు అనేపద్ధతిగా అనుకుంటున్నప్పుడు కొన్ని ఫోర్సెసు పడిఉంటాయి, అయినా వాటిలో ఆవివరాలలో నాకు అవకాశంఉన్నకాడికి చూడగలను గాని కొన్ని విషయాలలో నేను చెప్పగలను అది జాగ్రతపడేవిషయం బిల్లులో ఏమీ కనిపించడంలేదు. ఉన్నవాటిలో ఏమిమార్పురావాలి అనేది నేను ఇప్పుడు వాదించడంలేదు. లేనిది ఏమిచేయవలసింది అనేదికూడా అవసరమేమో అనిపిస్తూంది. ఇప్పుడు ఉన్నవారిభూమి సీలింగుపెట్టి తతిమాది సరెండర్ చేయించుకుంటామనేపద్ధతిగా పోతున్నాము. కాని రేపు వారు తమహోల్డింగ్సు కెపాసిటీని పెంచుకునేటందుకు సీలింగులేదు ఇపుడుఉన్నవారికితగ్గించేందుకుఉంది. రేపు తక్కువఉన్నవాళ్ళు అనగా 5 ఎకరాలవాళ్ళుకూడా 30 ఎకరాలవరకుకూడా పేదవారిదగ్గరనుండి హరిజనులదగ్గరనుంచి సేకరించుకొని మళ్లీ ఆభూమిహోల్డింగు వుంచుకోవచ్చును. దానిపైన నిర్బంధన ఎక్కడాలేదు ఆ నిర్బంధన ఉండవలసిన అవసరంఉందని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఇప్పుడు సీలింగు ఫలితంగా 30 ఎకరాలవరకో 50 ఎకరాలవరకో ఒకరికి భూమిఉంచుకునేఅవకాశం ఉంటే కొందరికి కేవలం 20 ఎకరాలవరకే ఇప్పుడు ఉన్నట్టుంటే ఆ 20 ఎకరాల రైతు మళ్లీ పేదవాళ్ళదగ్గరినుండి ఏదోవిధంగా సేకరించుకొని హోల్డింగు

పెంచుకునే అవకాశంముందు ఉండరాదు. **At lower level ceiling should be imposed for future acquisition and increasing the holdings capacity.** రెండవది తెలంగాణాలో జాగీర్లు సర్ఫేకాస్‌ల ప్రాంతాలలో రెవిన్యూస్కేల్ ఎక్కువగాఉంది. సర్ఫేకాస్ అనే ఏరియాతో ప్రభుత్వ అధీనంలోఉన్నవాటిలో కంటే రెండింతలు మూడింతలు నాల్గింతలుకూడా ఒకేరకమైన లాండుకి రెవిన్యూ స్కేలు ఎక్కువఉండేది. కావున ఆ ఏరియాలో కాంపెన్‌సేషన్ ఇచ్చేప్పుడు ధరలు చాల ఎక్కువగా పెరగుతాయి. దాన్ని ఎట్లా చెకవ్ చేయాలి ఆ ప్రొవిజను ఏవిధంగా తీసుకురావాలి అవికూడా ముఖ్యమంత్రివర్యులు సెలెక్టు కమిటీవారుకూడా ఆలోచిస్తారని అభిప్రాయపడుతున్నాను. ఇంకోటి ల్యాండ్ ఎసైన్‌మెంటు చేసినతరువాత ఎవరికి భూములుఇస్తారో ఆ భూములు వారు కొంతకాలమువరకైనా మళ్ళీ అమ్ముకునేటటువంటి అర్హతఉండనట్లు ఏమైనా కండిషన్ను తీసుకురావాలి. ల్యాండ్ రిఫారమ్సులో మనకు ఎన్ని సాధక బాధకాలుఉన్నా ఎవరిభూములు తగ్గుతున్నాయని బాధ వారికిఉందో వారు ఒక విషయం గమనించుకోవాలని మనవిచేస్తున్నాను. కేవలం ఎకనామిక్ మెజర్స్అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇది అదికాదు. **Wh are bringing socio economic change. There are political implications· You are intelligent you can understand. So, let us be honest when we want to deal with the subject.** కావున ఈ **political domination** ఎకనామిక్ పునాదిపైన ఉన్నటువంటి సమాజంలో ఎలాచేయడానికివీలులేదు. ఆ ఎకనామిక్ డామినేషనువలన సోషల్ డామినేషనువలన పొలిటికల్ డామినేషనుఉంది. మనం దాన్ని ప్రజాస్వామ్యం, అదికూడా సమానత్వంతో లేక సోషలిజంఅనే ఒక సమానస్థాయిని అందుకోవాలనుకున్నప్పుడు ఇవి పీటి అన్నిటికీఅడ్డు. వాటినికూడా మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇంకా ఎక్కువ స్పష్టమైనదృష్టి తీసుకురావలసి ఉంటుంది. అర్బన్‌సీలింగు తీసుకురావలసిందే. ఎంత రేడికల్ సీలింగుతీసుకుని వచ్చినాగాని మనం దానికి తోడ్పడవలసిందే. అయితే ఈభూమి తగ్గించాలి అనే సమస్యఉన్నప్పుడు ఎక్కువకు ఎక్కువభూమి ఎంతవదలవచ్చును అనేస్పష్టిఉండడంసరి అయినదికాదు. ఎవరికి ఎక్కువభూమిఉందో పరిశీలనచేసిచూసినట్లయితే ఈసీలింగ్ ఎవరెవరికి ఎఫెక్టు అవుతుందో ప్రతికుటుంబంవారిలో కనీసం నూటికి 90 శాతం వారు ఉద్యోగాల్లోఉన్నారు. బిజినెసుపెట్టుకున్నారు. థియేటర్లు పెట్టుకున్నారు; లేకపోతే మోటార్లు నడుపుకుంటున్నారు. ఈ విధంగా హోల్డింగు సీలింగు ఎవరైతే ఎఫెక్టు అవుతున్నారో వారు అందరూ కూడా **otherwise economically established** కుటుంబాలని మనం మరువ కూడదు. అందుకు వంద ఎకరాలు ఉన్నవాడికి పది ఎకరాలు తక్కువ అయినా గాని వానికి అది పెద్ద నష్టం కలిగే సమస్య కాదు. **Mentally they have to be prepared to forego.**

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా ఈ బిల్లు ప్రస్తుతం కాల దోషం పట్టిన బిల్లు. ఎందుకంటే ఇది ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం రావలసిన బిల్లు. అయితే ఈ కాలదోషం పట్టినబిల్లును మరి ఎక్కువ చర్చించుకున్నా లాభంలేదు.

మొత్తానికి ఈ ప్రాంతం దృష్టిలో తెలంగాణా ప్రాంతం వారికి చాలా అన్యాయం జరిగింది అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే కృష్ణా డెల్టా జిల్లాలు అవి అన్నీ చూస్తే అక్కడ ఒక్క ఎకరం భూమి ఇక్కడ 50 ఎకరాలకు కూడా సమానం కాదని మనవి చేస్తాను ప్రొద్దున ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ దాన్ని ఒప్పు కోవడం జరిగింది. అంతేకాదు ముందుముల నరసింహారావుగారు కాలం నుండి రిపోర్టు చూసినా, ఇప్పుడు లేటెస్టు సి. హెచ్. హనుమంతరావుగారు ప్రిపేరు చేసిన డేటా ప్రకారం కూడా ఇప్పటి పరిస్థితిలో తెలంగాణాలో ఒక ఎకరానికి 49 రూపా యలు కన్న ఎక్కువ రావని వారు ఘంటాపథంగా చెప్పినారు. అయితే ఈ బిల్లులో ఏమున్నది తోటకు కూడా అన్యాయం జరిగింది కొబ్బరితోట ఒక ఎకరం ఉంటే ఆంధ్రలో పదివేల రూపాయలు ఆదాయం వస్తుంది మన దగ్గర కొబ్బరి చెట్టే మొలవదు ఎందుకంటే వర్షపాతం తక్కువ మూడు సంవత్సరాల నుండి కరువు. అందరికీ తెలుసు ఈ సంవత్సరం చూస్తే ఇవుడు ఆగస్టులో ప్రవేశిస్తున్నాము ఇప్పటివరకు వర్షం లేదు బాధ పడుతున్నాము పైర్లు ఎండి పోయాయి నాకు తెలుసు నాతోటి వానికి ఒకనికి 50,60 ఎకరాలు ఉంది. కాని వారు చపరాసీ ఉద్యోగం చేస్తున్నారు స్వంతంగా 60, 70 ఎకరాలు ఉండి చపరాసీ ఉద్యోగం చేస్తున్నారంటే ఈ వ్యవసాయంలో ఎంత లాభం ఉన్నదో మీరు విచారించి ఈ బిల్లు ప్రవేశ పెట్టాలి. 60 ఎకరాలలో మాకు 60 రూపా యలు కూడా రావు 20, 30 సంవత్సరాల క్రింద కొందరు భూస్వాములు భూమి శిస్తు చెల్లించలేక భూమి సరెండర్ చేసిన విషయం ముఖ్యమంత్రిగారికి తెలుసు. వారికి వారంతా దగ్గర మిత్రులే నేను మనవి చేసేది, సోషలిజం అన్నప్పుడు, సోషలిజం అంటే డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ది పావర్టీ కాదు, అందరికి సమానంగా బాధ్యతలు, హక్కులు ఉండి భూమి, ఇల్లు, మూడు పూటలు భోజనము దొరకాలి. అదీ సోషలిజం గాని అందరూ గోచిగుడ్డలతో ఉండేది కాదు. ఇది కాలదోషము పట్టిన బిల్లు ఎందుకంటే ఇది మెకానికల్ యేజ్ ఇప్పుడు కూడ ఏదో పాలేళ్లతో, కూలీలతో భూమి చేయిస్తామంటే సబబు కాదు.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ సోషలిజం, సన్యాసిజం ఒకటే అనుకొంటాను ఎందుకంటే రెండూ 'ఎస్' తో ప్రారంభమవుతాయి

శ్రీ పి. జనార్దనరెడ్డి :— ఈ రోజులలో సోషియలిజం పంథా అంటే ఏ రంగములోగాని మనకు కష్టము లేకుండా, మూడు పూటలు భోజనము దొరికేటట్లు ఎవరగాని ఎండలో వానలో తడవకుండా, ఎవరి పిల్లలకు కష్టములేకుండా అందరికి చదువు ఇప్పించే విధంగా చేసేటటువంటి ప్రభుత్వాన్నే సోషలిజం ప్రభుత్వము అంటారు.

శ్రీ పి. సత్యనారాయణ — గౌరవ సభ్యులు సోషలిజముకు ఒక కొత్త డెఫినిషన్ చేస్తున్నారు. ఎవరూ కూడ కష్టపడకుండా, ఎండకు, వానకు తడవ కుండా, ఏ పనిచేయకుండా ఉంటే అది సోషలిజం అట.

శ్రీ పి. వి. నరసింహారావు :—అది ఇప్పటికే ఉన్నది. కొత్తగా వాళ్ళు చెప్పడం కాదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—కష్టపడకుండా అని కాదండి...ఇది మెకానికల్ యేజ్ గనుక ప్రతి గ్రామానికి 20, 30 ట్రాక్టర్సు తెప్పించి, నవీన పరికరాలు తెప్పించి ఎక్కువగా ప్రొడక్షను పెంచేదానికోసం ఆ ఊరంతా ఒక యూనిట్‌గా తీసుకొంటామనే భావముతో ప్రభుత్వముపోయి ఒక ప్రోగ్రెసివ్ పద్ధతిలో నడిపితే, అది కొత్త పద్ధతికి అనుగుణంగా ఉంటుంది గాని భూమిని ఇదివరకు ఉన్నటువంటి ఫ్రాగ్మెంటేషనుతో మళ్ళీ చేస్తామంటే మళ్ళీ పంచుతామంటే, ప్రొద్దున నాయుడు గారు చెప్పినట్లు అ ఉన్న 40 ఎకరాలు, 5 యేళ్ళో, పదేళ్ళో అయిన తరువాత పంచుకొంటే, అయిదుగురు ఉంటే, ఒకొకరొకరికి ఒక హెక్టార్లో, రెండు హెక్టార్లో వస్తుంది. కనుక మనము సైంటిఫిక్ పద్ధతిని విడిచిపెట్టి ఒక నినాదానికి లోబడి పోయినట్లు కనపడుతుంది మరి సోషలిజం అనేది గ్రామాలలో వస్తేనే బాగుండదు. ఈ పెట్టుబడిదారీ విధానము దీనికి కారణమని నేను చెప్పుతున్నాను. ఈ క్యాపిట లిస్టు పొత్తడివల్ల వాళ్ళను వదలివేసి ఈ గ్రామాలలో ఇది చేస్తే నిరుద్యోగము పోతుందనే భావము వాళ్ళు కల్పించారు. అది తప్పు 1971 సెన్సస్ ప్రకారము వ్యవసాయము మీద నూటికి 58 మంది ఆధారపడినారు. ఇప్పుడు నూటికి 75 మంది, 90 మంది ఆధారపడినారు అంటే వేరే సెక్టర్సు మన జనాభాను అబ్సార్బ్ చేయడంలేదు అంటే ఇండస్ట్రీసుగాని, ప్రయివేట్ సెక్టార్సు అర్బన్ సిటీసులో గాని ఈ జనాభాను అబ్సార్బ్ చేయకుండా దానిలో ప్లానింగు లేకుండా ఏదో లాండు డిస్ట్రిబ్యూట్ చేస్తే నిరుద్యోగము పోతుంది. సోషలిజం చేస్తే నిరుద్యోగము పోతుంది అనే స్లోగన్సు అవి అన్‌సైంటిఫిక్, అది భావ్యము కాదు. ఎందుకంటే సోషలిజం అనేది అన్ని రంగాలలో ఒకేసారి చేస్తే ఎవరికీ బాధ ఉండదు, ఈ భూమి ఏమవుతుందని మెంటల్ అగోనీ ఉండదు. ఈ అర్బన్ సీలింగు, ఈ ఇండస్ట్రియల్ సీలింగు, లాండ్ సీలింగు అన్నీ ఒకటేసారి తెచ్చి అన్ని రంగాలలోను సమన్వయముచేసి, అన్ని రంగాలలో సోషలిజం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తేనే కాంగ్రెసు పార్టీకి పేరు, ఇందిరాగాంధీకి పేరు, దేశ పురోభి వృద్ధి కూడ అవుతుందని మనవిచేస్తున్నాను.

తరువాత, తెలంగాణాకు సంబంధించినంతవరకు, ఈ అనవారిసిస్టం, ఇది ఏ 60, 70 సంవత్సరాల క్రిందనో తీశారు. ఈమధ్య ఎప్పుడూ అనవారీ తీసింది లేదు. అది అన్‌సైంటిఫిక్‌గా ఏదో ఒక ఉద్యోగి పోయి, చావడిలో కూర్చొని ఆ పట్వారీతో మాట్లాడి ఈ భూమి ఆరు అణాలది, ఈ భూమి రెండు అణాలది అని చేసిన లెక్క అది. అటువంటి అనవారిసిస్టం మీద మనము ఆధారపడి ఉన్నాము, కనుక దీనిని మరల సరియైన పద్ధతిలో చేస్తేనేగాని మనకు న్యాయం జరగదు, తెలంగాణాకు న్యాయం జరగదని మనవిచేస్తున్నాను. ఈ కోఆపరేటివ్ బ్యాంకుల్లో మన ప్రాంతాలలో చాలామంది ఇదివరకే అప్పులు తీసుకొని 20 వేలు, 30 వేలు బాకీ ఉన్నారు. ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు, ఇవన్నీ మనకు సంబంధములేదు

అని వారు చెప్పారు. మరి రైతు ఏమి చేయాలి, ఎట్లా డబ్బు పేచేయాలి. అది కూడ ప్రభుత్వానికి ఒక సమస్య. నాకు ఈ భూమి పోతే పోయింది గాని మళ్లీ భూమి ఇచ్చేటప్పుడు, ఒక భూస్వామి దగ్గర 20 మంది అగ్రికల్చర్ లేబరు ఉంటే, వారు 20 సంవత్సరాలనుంచి ఆ భూమిని చదునుచేసి బాగుచేసి మెట్టను మాగాణీ చేసి ఎంతో కష్టపడి ఆ భూస్వామిదగ్గర పనిచేసినటువంటి పరిస్థితిలో, దీనిలో వారికి ఏమీ ఉపయోగము కనుపించడంలేదు. న్యాయంగా చేయాలంటే, ఆ భూస్వామి దగ్గర ఉన్న భూమిని లాగుకొని అతనిదగ్గర పనిచేసినటువంటి, ఆ భూమిమీద పని చేసినటువంటి అగ్రికల్చర్ వర్కర్సుకు ఇప్పించాలి. అది లేకపోతే మాత్రము సోషలిజం అనిపించుకోదు వారు 20 సంవత్సరాలు, 50 సంవత్సరాలు కష్టపడి ఆ భూమిని రత్నాలుపండేలాగు చేస్తే, మరి ఆ భూమిని వారికి ఇవ్వకుండా, తహశీలువద్ద పైరవీచేసేవాడికి ఇస్తామంటే. ఇది చాలా అన్యాయము. మీరు భూస్వామికి 150 రూపాయలు ఇస్తే ఎకరాని భూమిని తీసుకొనేదానికి, మళ్ళీ తహశీలులో 300 రూపాయలు ఖర్చు కానిదే తిరిగి వాడికి పట్టాచేయడం కాదు ఆ ఇచ్చేటప్పుడు మారు ఎకనామిక్ హోల్డింగ్‌గా ఇచ్చి పంట దెబ్బతినకుండా, ఆ భూమిమీద పెట్టుకోవలసినదానికొరకు వారికి అప్పు ఇచ్చేటటువంటి ప్రయత్నం చేయాలని; భూస్వాముల దగ్గర పనిచేసేటటువంటి వ్యవసాయ కూలీలకు భూమి ఇచ్చేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. పీరప్ప :—అధ్యక్షా, ఎన్నో యేళ్లుగా కాచుకొన్నటువంటి ఈ చారిత్రాత్మకమైనటువంటి రిఫారం మన యెదుటకు రావడం మన ప్రియతమ నాయకుడు దానిని ప్రవేశపెట్టడం, మనము ఈ హౌస్‌లో ఉన్నటువంటి భాగ్యము మనకు కలగడం చాలా కొనియాడదగినటువంటి విషయము ఒక వస్తువును నిర్మాణము చేసేటప్పుడు, దాని బాగోగులు తెలుస్తాయిగాని నిర్మాణము చేసిన తరువాత దానిని తప్పులు పట్టడం చాలా సులభము ఏదో ఒక మెషర్ తీసుకోవాలన్నప్పుడు లేక ఒక వస్తువును తయారుచేయాలన్నప్పుడు అది బాగా తెలుస్తుంది. కాని ఆ వస్తువు తయారైన తరువాత దాంట్లో ఏదో కొద్దిగా కన్ను సన్నగాఉందనో, లావుగా ఉందనో ఆ విధంగా విమర్శించడం మామూలే. అదే విధంగా ఒక చట్టము తీసుకువచ్చినప్పుడు కూడ దానిని మనము విమర్శించడం మామూలే. మహాకవి షేక్స్‌పియర్ వ్రాసినప్పుడు కూడ క్రిటిసిజం లేకపోలేదు. ఏ కవి వ్రాసినటువంటి గ్రంథము మీదకూడ క్రిటిసిజం లేకుండాపోలేదు. అలాంటి పరిస్థితులలో ఒక గ్రంథాన్ని వ్రాసేటప్పుడే అలాగు ఉన్నప్పుడు, ఒక రిఫారం తెచ్చేటప్పుడు, ఒక చట్టాన్ని మనము ముందు తెచ్చేటప్పుడు తప్పకుండా లోటుపాట్లు ఉంటాయి. వాటిని మనము పరిశీలించవలసిన అగత్యముకూడ ఉన్నది. దీని కోసం ఎంత ఆతురతతో ప్రజానీకము కాచుకొని ఉన్నది అనేటటువంటిది నిన్ననే మనకు తెలిసింది, నిన్న ఈ బిల్లు మనకు అందకముందే బయటవచ్చింది. ఎప్పుడు ఏ బిల్లు మన దగ్గరపెట్టినా మన దగ్గర ఉండేది. నిన్నమాత్రము మనము చూడక ముందే బయటికి పోయింది. అంటే దీనికోసం ఎంతమంది కాచుకొని ఉన్నారో, ఎంతమందికి దీనిపైన ఆసక్తి ఉన్నదనేది తెలుస్తుంది దీనిని బట్టి. దీనివల్ల ఎంత

పోతుంది అని ఒక వర్గము చూస్తున్నది ఎంతవస్తుందని ఒక వర్గము, ఏమి జరుగుతుందని ఒక వర్గము ఎదురు చూస్తున్నారు. అంటే మొత్తము జనాభా అంతా ఈ రిఫారం, ఏమి జరుగుతుందని నిరీక్షించడ జరుగు ఈ బ్లడ్‌లెస్ రెవల్యూషన్ చూస్తూ దీనిమీద ఉన్నదని మనకు తెలుసును కొండాలక్ష్మణ్ బాపూజీగారు చెప్పినట్లు ఇది ఒక ఎకనమిక్ మెజర్ యే కాకుండా సోషియో ఎకనమిక్ అని చెప్పటానికి ఏమాత్రం సందేహం లేదు. ఎక్కడైతే ఎకనమిక్‌గా ఒక వైపు బలం ఉన్నదో అక్కడ పవర్ కూడ రావటానికి చాలావరకు అవకాశం ఉంది. అదేరకంగా చిన్న జనాన్ని ఆ పవర్‌తో అణగద్రొక్కటానికి అవకాశం ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పిన ఉదాహరణ బట్టి చూస్తే పెద్ద మర్రిచెట్టు చిన్న ఎంపుల్ చెట్టుకు మధ్య ఉన్న తేడా అంత ఇది ఉన్నది. మర్రిచెట్టుకు ఎంపుల్‌చెట్టుకు ఉన్న తేడా ఎక్కువ ఉండటమేగాక మర్రిచెట్టు ఇంకొక చెట్టును మొలవనివ్వకుండా చేస్తుంది ఇంత ముఖ్యమైన రిఫారమ్స్ ఇంతవరకు యీ హౌవుస్‌లో ఎపుడూ రాలేదు ఈ మెజర్‌తో ప్రారంభమై, అర్బన్ సీలింగ్స్, తదితర నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు యీ హౌవుస్‌లో జరుగుతాయని, యీ రిఫారమ్స్ అందుకు పునాది అని చెప్పటంలో ఏ విధమైన సంకోచం లేదు 3 మైనర్ సన్స్ ఆర్ డాటర్స్ అన్నారు, కాని మేజర్‌కు మైనర్‌కు చాలా తేడా వస్తుంది. 17 సం.ల 11 నెలలు ఉన్నవారికి వచ్చేది ఎంత ? 18 ఏండ్లు నిండిన వారికి వచ్చేది ఎంత అన్నది చూస్తే ఒక నెల తేడా ఉన్నప్పటికీ-5 రెట్లు తేడా అయిపోయే అవకాశం ఉంది. ముగ్గురు కొడుకులు ఒక భార్య, ఒక భర్త ఉన్నప్పుడు ఇక్కడ ఎంత మార్పు వస్తున్నది? ఒక దినం మారేటప్పటికి 5 రెట్ల భూమి ఎక్కువ వచ్చే పరిస్థితి అక్కడ కనబడుతున్నది. ఇట్లాంటి తేడా ఉండటానికి అవకాశం లేకుండా వేరే ప్రాతిపదికపైన ఒకటి నిర్మాణం చేస్తే మంచిది. లేకపోతే పెద్ద వ్యత్యాసం కనబడుతుంది. మైనర్, అన్ మేరీడ్ మైనర్ అన్నప్పుడు—మైనర్ ఎందుకు ఇంత కచ్చిగా చూస్తున్నారు అనిపిస్తుంది. ఒక మైనర్ ఒక సంవత్సరమో, ఒక దినమో తక్కువ అయినంత మాత్రమున ఆ మేజర్‌కు ఉన్న లక్షణాలలో తేడా ఎందుకు వస్తుంది? అందులో యీ మైనర్ ఇంకా అభివృద్ధిలోకి రావలసినవాడు, చదువు సంధ్యలు నేర్చుకోనవలసినవాడు, తల్లిదండ్రులపైన ఆధారపడవలసిన వాడని ఇంత కచ్చిగా మనం చూస్తే నిర్దాక్షిణ్యంగా చూసినట్లు కనబడుతుంది. కాబట్టి మేజర్ సన్‌కు ఏవిధంగా అవకాశం కలుగజేస్తున్నామో దానికి మధ్య పరిధిలో మైనర్ సన్స్‌కు ఉంచే అవకాశం ఉన్నదేమో పరిశీలించాలని మనవిచేస్తున్నాను భార్య, భార్యలు అన్నారు. దీనిలో హిందూ, ముస్లిమ్ పర్సనల్ లాస్ వచ్చినపుడు వారు బహు భార్యలతో సహా ఉండవచ్చును. హిందువు అట్లా ఉండటానికి వీలులేదు. భార్య, భార్యలు అన్నప్పుడు దాని నిర్వచనం ఏమిటి? అ భార్యకు ఎక్కువ ఎడిషనల్‌గా వన్ ఫిఫ్త్ ఇవ్వవలసి వస్తుందా ? లేదా ? ఇట్లా ఇవ్వవలసి వచ్చినప్పుడు పర్సనల్ లా లో రెండు మార్పులు వస్తాయి కదా. ఆ మార్పును ఏ విధంగా మనం నిర్వచించాలి అన్నది ఒకటి. ఇపుడు భార్యలు అన్నాము, సరిపోయింది.

ఇప్పుడు బిగమీయాక్టు ఉన్నప్పటికీ పెళ్ళి జరిగిన తర్వాత కూడ రెండవ పెళ్ళిళ్లు జరిగాయి. అవి అమలులో ఉన్నవి. ఒక వేళ చట్టం ప్రకారం అవి వాయిడ్ అయినప్పటికీ అది ఇలిజిట్‌మేట్ మేరేజ్ అయినప్పటికీ, ఇలిజిఎమీట్ చైల్డ్స్, ఇల్లీగల్ వైఫ్ విషయం ఏమిటి? ఆ విషయం దీనిలో ప్రస్తావించలేదు. ఆ విషయం గురించి కూడ మనం ఆలోచించాలి ఆ ఉంపుడుకత్తె విషయమేకాదు. ఆ చట్టాన్ని అధిగమించి మేరేజ్ చేసుకొన్నవారు ఉన్నారు. చట్ట ప్రకారం ఆ మేరేజ్ చెల్లకపోయినా, ఆ ముందు భార్యకు బిడ్డలు కాలేదనే నెపంతో వేరే పెళ్ళిళ్లు జరిగాయి. ఆ పొజిషన్‌ను మనం ఎట్లా డీల్ చేయాలి. వారు ఇల్లిజిట మేట్ చిల్‌రన్ అవుతాడు. ఆమె భార్య అనిపించుకోదు. అందుకు మనం యీ చట్టంలో ఏవిధమైన మార్పు తీసుకురావాలి? అన్నది మీరు ముఖ్యంగా గమనించాలి జనవరి 24 అని నిర్ణయం చేశారు ఆ తేదీ నుంచి వచ్చే ట్రాన్స్‌యాక్షన్స్ అన్నీ వాయిడ్ అన్నారు అది కరెక్టు. అంటే వాయిడ్ టు ది ఎక్స్టెంట్ ఆఫ్ దిస్ సీలింగ్ యాక్టు; అని మనం అనుకోవాలి. లేకపోతే వేరే వాళ్ళ వాళ్ళ ట్రాన్స్‌యాక్షన్స్‌కూడ వాయిడ్‌ఏనా? అన్నది మనం ముఖ్యంగా గమనించాలి. ఇపుడు తెలిసో, తెలియకో ఒక చిన్న రైతు, ఐదు ఎకరాలు, 10 ఎంరాలు ఉన్న రైతు ఇంకొకనివద్ద—సీలింగ్‌కంటె ఎక్కువ భూమి ఉన్నవాని దగ్గరనుంచి—భూమి కొంటాడు. అట్లాంటి పరిస్థితిలో ఆ ట్రాన్స్‌యాక్షన్స్ కూడ వాయిడ్‌యేనా? కేవలం యీ సీలింగ్స్ కోరకే వాయిదా? అటువంటప్పుడు ఇన్‌జస్టిస్ జరుగుతుంది. ఒక పెద్ద రైతు 100 ఎకరాలు ఉన్నవాడు అమ్మినాడు కాబట్టి ఆ 100 ఎకరాలు అమ్మినదాంట్లో అతడు ప్రయివేట్ పర్సన్‌కు అమ్మిన భూమి దీనిలో చేరస్తూ ఇతడు అమ్మని భూమిని సీలింగ్‌కు ఎంతైతే ఎక్కువ ఉంటుందో అది తీసుకొంటే ధర్మమని నేను తలుస్తాను వారి ట్రాన్స్‌యాక్షన్స్ వారువారు గౌరవించుకొంటుంటే మనం ఎందుకు అడ్డుపడాలి? మనకు కావలసినది సీలింగ్‌కంటె ఎక్కువ ఉన్నదా అని సీలింగ్‌కంటె ఎక్కువ ఉంటే దానిని తీసుకోవాలి. కాని దానిద్వారా వేరే చిన్నకారు రైతులకు దెబ్బ తగులరాదని నేను మనవిచేస్తున్నాను. అందుకు అవసరమైన క్లాజులు ఇందులో పొందుపర్చాలి. లోన్స్ విషయం చాలా మంది మాట్లాడారు. ఇవుడు ఉన్న లోన్స్ అంతా తీసుకొందామా అంటే కొత్త లోన్స్ ఎక్కువ అయిపోతాయి. మనం కొన్ని లక్షలు రును గవర్నమెంట్‌వారికి బాకి పడతాము. కొత్త అప్పులు పుడతాయి. అయితే ఏ అప్పులు సరైనవి, ఏవి కావు అన్నది నిర్ధారణ చేయటం కష్టము. ప్రభుత్వం ముందు యీ రిఫారమ్స్ కంటె-ముఖ్యంగా అప్పులు తీర్చు కోటానికీ పరపతి సౌకర్యాలు ఎక్కువ కలుగజేయాలి అభివృద్ధి కుంటుపడకుండా పోవాలి. లేకపోతే అప్పులతో రైతు అసలు పంట పెట్టలేకుండాపోతే అభివృద్ధి కుంటుపడుతుంది. కాబట్టి ప్రభుత్వం యీ రిఫారమ్స్ కంటె ముందు తీసుకోవలసిన చర్య పరపతి సౌకర్యాలు పెంచటం. భూమి తరములు గురించి ఆలోచిస్తే—మన పెద్దవారు అన్నట్లు కోటిపాలెం క్రింద కోటి వర్గాలు అన్నట్లు ఉన్నవి. అట్లా తరాల ప్రకారం నిర్ణయంచేయాలి, దాని ప్రకారం మనం

క్లాసిఫికేషన్ చేయాలంటే అది అసాధ్యమైన విషయము ఎన్నో రకాల భూములు ఉంటాయి భూమి అన్నది డబ్బు కాదు ఐదు రు లు అటు, ఐదు రు లు ఇటు ఇవ్వటానికి, ఏ విధమైన క్లాసిఫికేషన్ ఏ మాసపుడు చేసినప్పటికి దానిని విమర్శ చేయటానికి నేను సిద్ధంగా ఉన్నాను కాబట్టి యీ క్లాసిఫికేషన్ చేయటంలో చాలా సాధక బాధకాలు ఉన్నాయి అయితే పెద్ద భేదాలు లేకుండా సవరించాలి ఈ తరాలను ఆధారం చేసుకొని క్లాసిఫికేషన్ చేయాలంటే—అసలు యీ తరాలు ఏ పరిస్థితులలో ఇక్కడకు వచ్చింది అన్నది మనం చూడాలి. ఈ తరం అంతా ఒకే టైమ్‌లో నిర్ణయించిన తరం కాదు, ఒక్కొక్క కాలంలో ఉన్నటువంటి భూమిని తరంగా తీసుకొని ఆ ఉన్న భూమిలో అది ఫస్టు క్లాస్ అన్నారు వేరే తరంలో వేరే సెటిల్‌మెంట్ జరిగినపుడు ఆ ఉన్న భూమిలో అది ఫస్టుక్లాసు అన్నారు ఇది అనేక కాలాలలో వచ్చిన తరం ఇది అప్పటి పరిస్థితి వేరు. తర్వాత పరిస్థితి వేరు ఈ తరం భిన్న కాలాలలో వచ్చింది కాబట్టి అది ఒకటి ఆధారంగా తీసుకోకూడదు దానితోపాటు శిస్తును కలిపి తీసుకోవాలి. రెండూ కలిపి తీసుకొంటే భావ్యంగా ఉంటుంది రాయలసీమ రాళ్లకు ప్రసిద్ధి చెందింది ఏదైనా ఫారెన్‌కు రాళ్లు ఎక్స్‌పోర్టు చేసే అవకాశం ఉంటే మేము రాయలసీమవాళ్లం బాగుపడతాము అంతవరకు బాగుపడే అవకాశం లేదు. రాయలసీమలో 4 ఎకరాల భూమిలో రెండు ఎకరాలు రాయి, గుట్టయే ఉంటుంది వాటి పరిస్థితి ఏమిటి? లెక్కలో 5 ఎకరాలని ఉంటుంది అందులో 3 ఎకరాలు గుట్టరాయి పెద్ద హిల్లక్స్ ఉన్న పరిస్థితిలో ఆ భూములు గురించి మనం ఎట్లా ఆలోచించాలి అన్నది ముఖ్యమంత్రిగారు గమనించాలి. బంజరు భూములు పంపకం చేస్తున్నాము అని అంటున్నాము అయితే ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఉన్న బంజరు భూములు అనేకం ఉన్నవి అవి పంచ లేకుండా పోన్నాము అటువంటి అప్రతిష్ట దీనిలో రాకుండా ఈ భూములు వెంటనే పంచేదానికి చాలా సిబ్బందిని పెంచి తగు చర్యలు తీసుకోవాలి దానికి చట్టబద్ధంగా ఏవైనా అటంకాలు ఉంటే ఇపుడె వీటితోబాటి దానిని పోగొట్టేదానికి ప్రయత్నం చేయాలి తెలంగాణావారు దీనిని చాలా ఆహ్వానిస్తున్నారని గోవర్ధనరెడ్డిగారు అన్నారు మేము ఆహ్వానించకుండా పోలేదు మేము ముందుగానే ఉన్నాము ఏదో నేను రియాక్షనరీ అని అంటున్నారని ఏదో దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు మాట్లాడుతూ వచ్చారు ఎవరు అన్నారో, ఎందుకు అన్నారో మాకు తెలియటంలేదు ముందు రాయలసీమలో వచ్చిన కరువు నివారణకు సత్వరంగా కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యమంత్రిగారు అక్కడ పర్యటించి క్షామనివారణ కార్యక్రమాలు వెంటనే సాగించాలని ప్రత్యేకంగా మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ సి. వి కె రావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా వుత్సాహంగా వున్నారు ఎందుచేతనంటే - ముఖ్యమంత్రి అయినతోడనే భూ సంస్కరణలు తీసుకువస్తున్నాం అని నిజానికి చూస్తే - అసలు ఏ సంస్కరణా లేని ప్రభుత్వం యిక భూమిపై పడిందన్నమాట తమకు తాము ముందు సంస్కరణ

అయితే బాగుంటుందని నేను భావిస్తున్నాను, ఇప్పుడు యిది - 'సీలింగ్ ఆన్ అగ్రికల్చరల్ హోల్డింగ్సు యాక్టు' అని చాలా జాగ్రత్తగానే అన్నారు. నిజానికి చెప్పేది ఒకటి, ఉద్దేశం యింకొకటి. ఇప్పుడు భూమి ప్రజలకు పంచుతాం దీని ద్వారా అంటున్నారు, ఇది ఒక ప్రచారసాధనమన్నమాట. ప్రజలకు భూమి పంచుతున్నాం అనేప్పటికి, ప్రజలందరూ అమాంతంగా ఎంత గొప్ప ప్రభువులు మాకు పుట్టారు అని అనుకుంటారని భావన. అయితే యీ జ్ఞానోదయం ఇప్పుడు అకస్మాత్తుగా వచ్చింది. ఇప్పటివరకూకూడా జ్ఞానం లేని మనుషులకు ఇప్పుడు ఎలా యింత జ్ఞానోదయం వచ్చిందా? అని నేను అనుమానిస్తున్నాను. నక్క ఒక చోట నక్క కూత యింకొకచోట గౌరికళ్యాణం పాడుతుందా? అని నాకు ఎప్పుడూ అనుమానం, అయితే, యీ యుగంలో నక్క కౌరికళ్యాణంకూడా పాడుతుందని చెప్పడానికి సాహసిస్తే. యిప్పుడు యీ సీలింగ్ ఆన్ లాండ్ హోల్డింగ్స్ స్టుపిడిటీ - దేశంలో యీ రాజకీయ స్టుపిడిటీపై కొంత సీలింగ్ పెడితే బాగుంటుందేమో నేను, ఇంకా ఆలోచించేవారూ ఆలోచిస్తారనుకుంటాను. వాస్తవానికి దేశ పరిస్థితి ఏ విధంగా వుందో ఆలోచించారా? భూమి పంచుతాం అన్నారు, మంచిదే. దానిని హర్షించేవాడినే నేను. నిజానికి, ముఖ్యమంత్రిగారు తెలివైనవారిలో ఒకరని నా అనుమానం. ఇంత తెలివైనవారుకూడా యిప్పుడు ఎందుకు యీ తప్పిదం చేస్తున్నారు? అనే అభిప్రాయం - అక్కడ ఆ అనుమానం, యిక్కడ యీ అభిప్రాయం కలుగుతున్నది.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—అధ్యక్షా, స్టుపిడిటీ అంటున్నారు..

శ్రీ సి. వి. కె. రావు :—అది యింగ్లీషు, మీకు అర్థంకాదు. నేను ఎవరిని అనడంలేదు. **Let it be very clearly known tnat I do not mean any bad tning to any persoɔ. After all, everybody is my colleague, including the Ministers.** కాబట్టి, యువకులు, గాంధీగారి యువకులు వచ్చేశారు. వారికి అంత ఆలోచన వుండదు, మా ముసలి వాళ్ళకున్నంత. ఏమైనప్పటికి భూమి పంచడం విషయంలో జ్ఞానోదయం నిజంగా కలిగినట్లయితే, మంచిదే. ఎక్కడ భూమి పంచుతారు? ఏది ఆ భూమి? అన్నది అనుమానమన్నమాట. నేను సుమారుగా ఆరు సంవత్సరాలుగా వున్నాను-మీకు తెలుసు-మీరుకూడా నాకు సహచరులుగా వున్నారు, యీ ఆరు సంవత్సరాలలో చాలామంది మిత్రులను, ఈ హౌస్‌లో, మనం కోల్పోయినప్పటికి, మొదటినుంచీ నేను ఒకటే గగ్గోలుపెడుతున్నాను. నాలుగు బియ్యపుగింజలు చవుకగా పంచిపెట్టమని కోరుతున్నాను నాలుగు బియ్యపు గింజలు-అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నవారికి - అ గింజలు కొనుక్కుందామనుకునేవారికి వారి జీతాలు సరిపోవడంలేదు, ఇంక అది కూడా లేనివారి సంగతి సరేసరి. నాలుగు బియ్యపు గింజలు సరిగా పంచలేని ఈ ప్రభుత్వం యీనాడు భూమి పంచుతుందని నమ్మేవాళ్ళు ఎవరయినా ఉన్నారంటే వారు ఫూల్స్ పారడైజ్‌లో వున్నట్లు లెక్కవేసుకోవాలి. లేకపోతే, ఆధునిక రాజకీయాలలో చాలా ఆరితేరిన చాణుక్యులని అయినా లెక్కవేసుకోవాలి,

క్లాసిఫికేషన్ చేయాలంటే అది అసాధ్యమైన విషయము. ఎన్నో రకాల భూములు ఉంటాయి. భూమి అన్నది ఒకట్టి కాదు. ఐదు గులు అటు, ఐదు గులు ఇటు ఇవ్వటానికి, ఏ విధమైన క్లాసిఫికేషన్ ఏ మాత్రం చేసినప్పటికీ దానిని విమర్శ చేయటానికి నేను సిద్ధంగా ఉన్నాను. కాబట్టి యీ క్లాసిఫికేషన్ చేయటంలో చాలా సాధక బాధకాలు ఉన్నాయి. అయితే పెద్ద భేదాలు లేకుండా సవరించాలి. ఈ తరాలను ఆధారం చేసుకొని క్లాసిఫికేషన్ చేయాలంటే—అసలు యీ తరాలు ఏ పరిస్థితులలో ఇక్కడకు వచ్చింది అన్నది మనం చూడాలి. ఈ తరం అంతా ఒకే టైమ్‌లో నిర్ణయించిన తరం కాదు. ఒక్కొక్క కాలంలో ఉన్నటువంటి భూమిని తరంగా తీసుకొని ఆ ఉన్న భూమిలో అది ఫస్టు క్లాస్ అన్నారు. వేరే తరంలో వేరే సెటిల్‌మెంట్ జరిగినప్పుడు ఆ ఉన్న భూమిలో అది ఫస్టుక్లాసు అన్నారు. ఇవి అనేక కాలాలలో వచ్చిన తరం ఇది. అప్పటి పరిస్థితి వేరు. తర్వాత పరిస్థితి వేరు. ఈ తరం భిన్న కాలాలలో వచ్చింది. కాబట్టి అది ఒకటే ఆధారంగా తీసుకోకూడదు. దానితోపాటు శిస్తును కలిపి తీసుకోవాలి. రెండూ కలిపి తీసుకొంటే భావ్యంగా ఉంటుంది. రాయలసీమ రాళ్ళకు ప్రసిద్ధి చెందింది. ఏదైనా ఫారెన్‌కు రాళ్ళు ఎక్స్‌పోర్టు చేసే అవకాశం ఉంటే మేము రాయలసీమవాళ్ళం బాగుపడతాము. అంతవరకు బాగుపడే అవకాశం లేదు. రాయలసీమలో 4 ఎకరాల భూమిలో రెండు ఎకరాలు రాయి, గుట్టయే ఉంటుంది. వాటి పరిస్థితి ఏమిటి ? లెక్కలో 5 ఎకరాలని ఉంటుంది. అందులో 3 ఎకరాలు గుట్టరాయి పెట్టి పిల్లర్స్ ఉన్న పరిస్థితిలో ఆ భూములు గురించి మనం ఎట్లా ఆలోచించాలి అన్నది ముఖ్యమంత్రిగారు గమనించాలి. బంజరు భూములు పంపకం చేస్తున్నాము అని అంటున్నాము. అయితే ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఉన్న బంజరు భూములు అనేకం ఉన్నవి. అవి పంచ లేకుండా పోతున్నాము. అటువంటి అప్రతిష్ట దీనికి రాకుండా ఈ భూములు వెంటనే పంచేదానికి చాలా సిబ్బందిని పెంచి తగు చర్యలు తీసుకోవాలి. దానికి చట్టబద్ధంగా ఏమైనా ఆటంకాలు ఉంటే ఇప్పుడే వీటితోపాటి దానిని పోగొట్టేదానికి ప్రయత్నం చేయాలి. తెలంగాణావారు దీనిని చాలా ఆహ్వానిస్తు న్నారని గోవర్ధనరెడ్డిగారు అన్నారు. మేము ఆహ్వానించకుండా పోలేదు. మేము ముందుగానే ఉన్నాము. ఏదో నేను రియాక్షనరీ అని అంటున్నారని ఏదో దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు మాట్లాడుతూ వచ్చారు. ఎవరు అన్నారో, ఎందుకు అన్నారో మాకు తెలియటంలేదు. ముందు రాయలసీమలో వచ్చిన కరువు నివారణకు సత్వరంగా కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్య మంత్రిగారు అక్కడ పర్యటించి క్షామనివారణ కార్యక్రమాలు వెంటనే సాగిం చాలని ప్రత్యేకంగా మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా వుత్సా హంగా వున్నారు. ఎందుచేతనంటే – ముఖ్యమంత్రి అయినతోడనే భూ సంస్క రణలు తీసుకువస్తున్నాం అని. నిజానికి చూస్తే – అసలు ఏ సంస్కరణా లేని ప్రభుత్వం యిక భూమిపై పడిందన్నమాట. తమకు తాము ముందు సంస్కరణ

అయితే బాగుంటుందని నేను భావిస్తున్నాను, ఇప్పుడు యిది - 'సీలింగ్ ఆన్ అగ్రికల్చరల్ హోల్డింగ్సు యాక్టు' అని చాలా జాగ్రత్తగానే అన్నారు నిజానికి చెప్పేది ఒకటి, ఉద్దేశం యింకొకటి ఇప్పుడు భూమి ప్రజలకు పంచుతాం దీని ద్వారా అంటున్నారు, ఇది ఒక ప్రచారసాధనమన్నమాట ప్రజలకు భూమి పంచుతున్నాం అనేప్పటికి, ప్రజలందరూ అమాంతంగా ఎంత గొప్ప ప్రభువులు మాకు పుట్టారు అని అనుకుంటారని భావన అయితే యీ జ్ఞానోదయం ఇప్పుడు అకస్మాత్తుగా వచ్చింది. ఇప్పటివరకూకూడా జ్ఞానం లేని మనుషులకు ఇప్పుడు ఎలా యింత జ్ఞానోదయం వచ్చిందా? అని నేను అనుమానిస్తున్నాను నక్క ఒక చోట నక్క కూత యింకొకచోట గౌరీకళ్యాణం పాడుతుందా ? అని నాకు ఎప్పుడూ అనుమానం, అయితే, యీ యుగంలో నక్క కౌరికళ్యాణంకూడా పాడుతుందని చెప్పడానికి సాహసిస్తే యిప్పుడు యీ సీలింగ్ ఆన్ లాండ్ హోల్డింగ్స్ స్టుపిడిటీ — దేశంలో యీ రాజకీయ స్టుపిడిటీపై కొంత సీలింగ్ పెడితే బాగుంటుందేమో నేను, ఇంకా ఆలోచించేవారూ ఆలోచిస్తారనుకుంటాను వాస్తవానికి దేశ పరిస్థితి ఏ విధంగా వుందో ఆలోచించారా? భూమి పంచుతాం అన్నారు, మంచిదే దానిని హర్షించేవాడినే నేను నిజానికి, ముఖ్యమంత్రిగారు తెలివైనవారిలో ఒకరని నా అనుమానం. ఇంత తెలివైనవారుకూడా యిప్పుడు ఎందుకు యీ తప్పిదం చేస్తున్నారు? అనే అభిప్రాయం - అక్కడ ఆ అనుమానం, యిక్కడ యీ అభిప్రాయం కలుగుతున్నది

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—అధ్యక్షా, స్టుపిడిటీ అంటున్నారు .

శ్రీ సి వి కె రావు :—అది యింగ్లీషు, మీకు అర్థంకాదు నేను ఎవరిని అనడంలేదు Let it be very clearly known tnat I do not mean any bad tning to any person. After all, everybody is my colleague, including the Ministers. కాబట్టి, యువకులు, గాంధీగారి యువకులు వచ్చేశారు వారికి అంత ఆలోచన వుండదు, మా ముసలి వాళ్ళకున్నంత. ఏమైనప్పటికి భూమి పంచడం విషయంలో జ్ఞానోదయం నిజంగా కలిగినట్లయితే, మంచిదే. ఎక్కడ భూమి పంచుతారు? ఏది ఆ భూమి? అన్నది అనుమానమన్నమాట నేను సుమారుగా ఆరు సంవత్సరాలుగా వున్నాను-మీకు తెలుసు-మీరుకూడా నాకు సహచరులుగా వున్నారు, యీ ఆరు సంవత్సరాలలో చాలామంది మిత్రులను, ఈ హౌస్‌లో, మరం కోల్పోయినప్పటికి, మొదటినుంచీ నేను ఒకటే గగ్గోలుపెడు తున్నాను నాలుగు బియ్యపుగింజలు చవుకగా పంచిపెట్టమని కోరుతున్నాను నాలుగు బియ్యపు గింజలు-అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నవారికి - అ గింజలు కొనుక్కుందామనుకునేవారికి వారి జీతాలు సరిపోవడంలేదు, ఇంక అది కూడా లేనివారి సంగతి సరేసరి నాలుగు బియ్యపు గింజలు సరిగా పంచలేని ఈ ప్రభుత్వం యీనాడు భూమి పంచుతుందని నమ్మేవాళ్ళు ఎవరయినా ఉన్నారంటే వారు ఫూల్స్ పారడైజ్‌లో వున్నట్లు లెక్కవేసుకోవాలి. లేకపోతే, ఆధునిక రాజకీయాలలో చాలా ఆరితేరిన చాణుక్యులని అయినా లెక్కవేసుకోవాలి,

ఈనాడు ఈ పరిపాలనా వ్యవస్థలో, శమ క్రింద పనిచేసే వారికి, నిజంగా జీవించడానికి ఆధారమగు జీవితాన్ని సరిగా యివ్వలేని ప్రభువులు అమాంతం భూమినిపంచేస్తున్నారు ఎవరి భూములు పంచుతున్నారు ? ధనవంతుల భూములు పంచేస్తున్నారు: నిజంగా, ధనవంతుల భూములు పంచేస్తే వారు ఊరుకుంటారా ? ఊరుకోరు కావపోతే. నిజంగా చూస్తే, ధనవంతుల భూమి పంచేస్తున్నాం అనేదొకటి లేవదీసి, తద్వారా ధనవంతులనందరినీ తమవైపు చేర్చుకుని మీకు మేము సంరక్షణ కల్పించే వారము; మీ భవిష్యత్తు కాపాడేవారము; యీ ఫ్యూడల్ వ్యవస్థలో, ఈ పరిస్థితులలో, ఈ పాతపద్ధతి పనికిరాదు; కనుక మిమ్ములను సంరక్షించడానికి అవతరించిన వారముఅని, పూర్వం జార్ చక్రవర్తులు ఎలా పూనుకున్నారో, ఆ పద్ధతిలో పూనుకొని, నినాదం యిచ్చారన్న మాట ఇంగ్లండులో, అమెరికాలో ఏ పద్ధతిలో పెట్టుబడిదారీ విధానం వుందో, ఆ విధంగా తయారుకండి, అని వారికి తెలియజేస్తున్నారు. పూర్వపు రాజరికాలు తొలగించాము, వారిని గవర్నర్లుగా చేస్తున్నాం; వారిని మంత్రులుగా వేస్తున్నాం; పూర్వపుజమీందారీలను తొలగించాము, వారందరినీ కూడా మంత్రులుగా చేస్తున్నాం. వారందరినీ కాంగ్రెసు నాయకుల క్రింద చేస్తున్నాం. ఎవడయినా ఖర్మంకాలి వెనుకబడిపోతే వారినిరియార్గనైజ్ చేస్తున్నాం ఈ రాజకీయ చతురతతో వచ్చిన వ్యవహారంగాని, అధ్యక్షా, వాస్తవంగా, యిది నిజంగా భూమిని లాక్కునే విధానంకాదు. ఇది ఒక గారడీ. ఇది ఒక వ్యవహారం అని నేను హెచ్చరిస్తున్నాను ఒక మూల ధనికవర్గాన్ని, ఆ విధంగా దానిని నగిషి చెక్కి, చక్కని పెండ్లికూతురు క్రింద చేయడానికి, చక్కని వరుడు క్రింద తయారు కావాలనే ఉద్దేశమేగాని, మరొకటి కాదు; అందుకని భూములుపంచేస్తున్నాం. మీ ఆశలు ఫలిస్తాయి, మీకు సౌభాగ్యం కలుగుతుందనే ఆశలు పురిగొల్పించి పేదవారిని మభ్యపెట్టడమన్నమాట. ఇటువంటి రాజకీయపు ఎత్తుగడలతో వస్తున్నారు. మంచిదే బ్రిటిష్ వారిని గమనించాము. బ్రిటిష్ వారు మనకి నాగరికత నేర్పుతున్నాం. అన్నారు. వారిని యిక్కడ నుంచి తరిమేస్తేగానీ, వారికినిజం తెలిసిరాలేదు. అట్లాగే యీ ప్రభువులుకూడా చేతిలో స్వర్గం చూపిస్తున్నామంటున్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా, ఏ పట్టణానికి వెళ్ళినా, ఏ సంస్థలోకి వెళ్ళినా ఎక్కడాకూడా ఈ నాడు అవినీతి, అక్రమాలు, బాధలు, దుర్బాధలుతప్ప యింకొకటి వుందా ? అని నేను అడుగుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో భూసంస్కరణల పేరుచెప్పి ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారు ? ఇది ధర్మం కాదని చెబుతున్నాను. ఇటువంటి గారడీని, పదజాలాన్ని ఉపయోగించుకుని, ఈ విధంగా చేయవద్దని నేను కోరుతున్నాను. అయితే, సంస్కరణలు తప్పవు, ఇంగ్లీషువాడు సంస్కరణలు చేశాడు, పూర్వం మా చిన్నప్పుడు రైళ్ళు వేశాడు అంటుండేవారు, టెలిఫోన్స్ పెట్టించాడు అంటుండేవారు, చొక్కా, లాగు తొడుక్కోవడం నేర్పాడు అంటుండేవారు, ఇంగ్లీషు నేర్పాడు అంటుండేవారు. ఈ సంస్కరణ సోషలిస్టిక్ మెజర్ అన్నారు ముఖ్యమంత్రిగారు. ఆయననోరు చాలా నిండైన నోరు, ముఖం ఎంతకాంతితో ఉంటుందో గుండుకూడా అట్లాగె ఉంటుంది. సోషలిస్టిక్ మెజర్ అంటే నేను ఎంతో సంతోషించాను. ఇదేనా సోషలిస్టిక్ మెజర్ ? ఇదికాదు సోషలిస్టిక్ మెజర్...

శ్రీ పి.వి. నరసింహారావు — పి.వి.జి. రాజుగారికి అవకాశంగా నా సమయం ఇవ్వండి అని కోరుతున్నాను.

శ్రీ పి. వి. జి. రాజు — కాబట్టి, యిది సోషలిస్టు మెజర్ కాదు. దేశంలో దీనిని నమ్మేవాళ్లు వుండవచ్చును. నేను నమ్మకం మాత్రం కష్టమని వినయపూర్వకంగా ముఖ్యమంత్రి నరసింహారావు గారికి చెబుతున్నాను. ఇది భూమిలేని వారికి యిస్తామన్న పరిస్థితి, అయితే భూమిలేనివారు ఎంత మంది వున్నారు? స్టాటిస్టిక్స్ ముఖ్య మంత్రిగారికి నేను చెబుతున్నాను. భూమిలేని వారు అగ్రికల్చరల్ వర్కర్సు—54 లక్షల మంది దేశంలో వున్నారు. ఈ 54 లక్షల మందికి, కనీసం ఒక ఎకరం చొప్పునైనా యిస్తామని అంటున్నారా? లేదు. మీ లెక్కల ప్రకారమే యీ నాడు 54 లక్షల మంది వున్నారు. ఈ భూమి లేని వారికి భూమి యిచ్చేటట్లయితే, చిన్న వర్కర్సు, కల్టివేటర్స్, యీ డాటా ప్రకారంగా 75 లక్షల మంది వున్నారు. వారిని అట్లాగే ఉంచండి. ఈ 75 లక్షలలో ఒక సెంటు వున్నవారి నుండి వందలు వేలు వున్నవారు కూడా వుండవచ్చు. ఇప్పుడు వందలు వేలు ఉండరు. వారంతా జాగ్రత పడ్డారు. ఎం. టి. రాజుగారు దీనికి బ్రహ్మాండమైన ఉదాహరణ అన్నమాట. రాజుగారు ఇతరుల భూములు ఆక్రమించుకోవడం—అది ఒక ఎనాలిసిస్ చేసి, దానిమీద ఒక శాసనం చేస్తే నేను హర్షించేవాడను. చేస్తే అది చేయాలి. అందరి భూములు ఆక్రమించుకొని మన దేశంలో వారిప్పుడు ఎం. పి. అయిపోయారు, ఇందిరాగాంధి శిష్యులైపోయారు. ఎం. టి. రాజుగారు—ఈ శిష్యబృందం క్రింద వున్న యీ దరిద్ర దేశంలో రాజకీయ దారిద్ర్యంతో—బాంకరప్టసీ ఆఫ్ పొలిటికల్ లైఫ్—పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ అన్నాడు కారల్ మార్క్సు ఒకప్పుడు. కనుక ఈ నాడు ఈ దేశంలో యిటువంటివి వున్న యీ రోజుల్లో నిజంగా గారడి చేస్తే విశ్వసించేవారు—54 లక్షలున్నారు. ఎవరు భూమిలేనివారు? పొలిటికల్ ఏజెంట్సు, వారి వెనకాల తిరిగేవారు. ఏ విధంగా హరిజన హాస్టల్సు పెట్టి ఏజెంట్సును తయారు చేసుకున్నారో మనకు తెలుసు. 20 శతాబ్దపు ఆఖరుదశలో యిటువంటివి తీసుకురావడం అంటే మన బిడ్డలు, వారి బిడ్డలు కూడా మనలను హేళన చేస్తారని నేను యీ నాయకులకు హెచ్చరిక చేస్తున్నాను. ఈ దేశంలో వున్నటువంటి ఒక కోటి ముప్పది లక్షల మంది లెక్కలు లేవా? ప్రభుత్వం పెట్టిన సూత్రం ప్రకారం ఏ మనుషులకు 12 ఎకరాలు మొదలుకొని 54 ఎకరాలవరకూ కంటే ఎక్కువ వున్నాయో ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవా? అది వారు చెప్పదలచుకోలేదు. మేము శాసనం చేశాము, మా మిత్రులందరూ కలిశారు, అందరూ ఏకమై మమ్ములను సపోర్టు చేస్తే రియాక్షనరీస్, విరోధులు, మొండిపట్టు పట్టేవారు మాకు అడ్డు తగిలారు, దానివల్ల యీ నాడు ప్రతిబంధకం వచ్చింది. ఎవరికి పంచలేము అని చెప్పదలచుకున్నారా? ఆ నిర్ణయాలు యితరుల ముందు పెట్ట దలచుకున్నారా? ఇది పరిష్కార మార్గం కానేకాదు. ఇది సోషలిస్టు మెజరు కానేకాదు. ఇది భూమి లేనివారికి భూమి యిచ్చే మెజరు కానేకాదు. దేశంలో అధికారాన్ని పొంది—యీ అధికారం మేడిపండువంటిదన్నమాట. పైకి బాగానే

ఉంటుంది, పెచ్చు తీసేస్తే పురుగులు ఉంటాయి. అందుచేత యీ అధికారానికి కొంచెం మెరుగులు యివ్వడానికి ఈ దేశంలో యీనాడు ఈ సంస్కరణలు తేబోతూ—యిక్కడ తీసుకువస్తున్నారు. దీనివల్ల గగ్గోలు పెట్టినమాట వాస్తవమే. ధనికవర్గంపై ఒక ఆయుధం ఉపయోగిస్తున్నారు. గ్రామీణ ధనవంతులపైన భూస్వాములపైన ఒక ఆయుధం ఉపయోగిస్తున్నారు. గగ్గోలు వచ్చింది. కాదనడానికి వీలులేదు. సహజంగా గగ్గోలు పుట్టుతుంది. ఆస్తిపాస్తులు తీసుకోడానికి వీలులేదనే అమాయకులలో వచ్చిన గగ్గోలు. కాని అందరికి యీ ఆస్తిపాస్తులు సురక్షితంగానే ఉన్నాయి. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన పరిస్థితులలో, పదవీవ్యామోహం ఏర్పడిన పరిస్థితులలో ఈనాడు వీరందరినీ తన అంబ్రెల్లా క్రిందికి తీసుకోడానికి పాలకవర్గపార్టీ ప్రయత్నం చేస్తున్నది. ఇది ఒక తంత్రం, ఒక యంత్రం అంతేకాని యిది నిజంగా సంస్కరణ కానేకాదు, ప్రభుత్వం చేతిలో యంత్రాంగం ఉన్నది. ప్రభుత్వ అధికారం ఉన్నది. కేంద్రీకృతమైన అధికారం ఉన్నది. ఈనాడు యీ దేశంలో పున్న వేల ఎకరాలు పెట్టుకొనివున్న వ్యక్తుల చేతిలోనుంచి యిది స్వాధీనం చేసుకుంటామనే శాసనం తీసుకువస్తే బాగుంటుంది. ఈనాడు కేంద్రీకృతమైన భూమిని వ్యక్తులపరం కాకుండా ప్రజాపరంచేసి ప్రజలతోనే పంటలు పండించవచ్చును. పండించేవాడు పేదరికంలో వుండకుండా భూస్వాముల పెత్తనం లేకుండా మార్గం చూపడానికి అవకాశం ఉన్నది, కాని మన ప్రభుత్వం అది చేయడం లేదు, దానికి పూనుకోవడం లేదు. సోషలిజం అంటే మాటలు వల్లించడం కానేకాదు. ఇప్పుడు ఏ మార్గంలో చూచినప్పటికి దేశంలో— టోటల్ క్రాపు ఏరియా 3.78 లక్షల ఎకరాలున్నది. ఇందులో ఒకసారికంటే ఎక్కువ దున్నేభూమి 37 1/4లక్షల ఎకరాలున్నది. ఇందులో వేస్టు లాండు 14 లక్షలున్నది. ఇతర పంటలు ట్రీస్ మున్నగునవి 3 లక్షలున్నాయి. ఫుల్ డేటా వున్న మీదట యింత భూమి ఉన్నది, యీ మార్గంలో చేస్తున్నాము, యీనాడు 54 లక్షల మంది పేదలున్నారు వారికి భూములు పంచుతున్నాము. అగ్రికల్చరల్ లేబరు ఉన్నారు, వారికి పంచుతున్నాము అనే విధంగా శాసనం తీసుకువస్తే బాగుండేది. కాని యిప్పుడు ఒకవిధమైన ఇంద్రజాలం చేయడం మంచిది కానేకాదు. ఇట్లా చేయడంవల్ల దీని ప్రతిఫలం అనుభవించవలసి వుంటుంది. చాలామంది రాజకీయంగా గందరగోళం లేవదీయడం జరిగింది. సంస్కరణలకు నేను కాదనేవాడను కానేకాను. కానీ సంస్కరణలను సంస్కరణల రూపంలో తేవాలని, ఆవిధంగా చూడాలని కోరుతున్నాను. కొంతమంది చేతిలో కేంద్రీకృతమైన భూమిని తీసుకుంటాము అంటున్నారు. అయితే భూమి ఎక్కడ ఉన్నది? ఎప్పుడో వారంతా చాలా జాగ్రత పడ్డారు, ఎం. టి. రాజుగారి వంటివారు జాగ్రత పడినప్పుడు యిక భూమి అట్టే దక్కేది లేదు. ఇది యీ ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ పెట్టుబడిదారి విధానాన్ని బలపరచడానికి నిరంకుశత్వాన్ని బలపరచడానికి తద్వారా దేశంలో రాజకీయబలం పెంచుకోడానికి, పేదలను దోపిడి చేసుకోడానికి వినియోగించే సాధనం క్రింద వున్నది కాని నిజమైన సంస్కరణగా లేదని దీనివల్ల ఫలం

ఉంటుందని నేను అభిప్రాయ పడుతూ నేను యీ కొద్ది ఉపోద్ఘాతాన్ని యిచ్చి, విరమిస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం (నర్సాపురం) :—అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రదేశానికి, ఆంధ్రదేశంలోని చిన్నతరహా రైతాంగానికి ఒక వరప్రసాదమని చెప్పుకోవలసిన ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఆంధ్రదేశంలో 75–80 పర్సంటు మందికి జీవనాధారంగా ఉంటున్న వ్యవసాయరంగంలో ఎక్కువ భూమి కలిగిన హెచ్చుమంది చిన్న రైతులయొక్క ఉత్పాదక శక్తిని పెంచే బిల్లు కనుక ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను దేశంలో ఉత్పత్తి పెరగాలంటే చిన్న రైతునుంచి పెరిగినప్పుడే ఉత్పత్తికి సరైన అర్థం అవుతుంది; ఆర్థికంగానూ సాంఘికంగాను సరైన అర్థం అవుతుందని వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఈ బిల్లువల్ల చిన్న రైతుల ఉత్పత్తి శక్తిని ఆర్థిక జీవితాన్ని పెంచినవారం అవుతున్నాం సాంఘికంగా మనం తీసుకురాదలచుకున్న మార్పును ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది. వరకట్నాల నిషేధ బిల్లును పాసుచేసుకొని ఈనాటికి అమలుచేయలేని పరిస్థితిలో ఉన్నాము. ఆ సమస్యను ఈ బిల్లు ద్వారా చక్కగా పరిష్కారం చేసామని మీకు మనవిచేస్తున్నాను. ఈ విధంగా సాంఘిక సంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు, ఉత్పత్తికి సంబంధించిన సంస్కరణలు—ఈ మూడింటిని కలిపిన విధానంగా ఈ బిల్లు ఆంధ్రదేశంలోని 80 పర్సంటు ప్రజలను తృప్తిపరచే బిల్లుగా నేను హృదయపూర్వకంగా స్వాగతం ఇస్తున్నాను ఇటువంటి సమగ్రమైన బిల్లును, అన్నికోణాలనుంచి ఆలోచించిన బిల్లును, సర్వాంగ సుందరమైన బిల్లును ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినందుకు నేను వారికి ప్రత్యేకంగా అభినందనలు అర్పిస్తున్నాను ఇతర రాష్ట్రాలలో కాని ఇతరచోట్ల కాని ఇంత సాంగోపాంగంగా ఆలోచించగలిగిన బిల్లును నేను నా ఊహాలో చూచి ఉండలేదు. దీనికి ఇంత ప్రత్యేకమైన ప్రశస్తి ఉందని మీకు మనవిచేస్తున్నాను. వ్యవసాయరంగాన్ని వర్తకానికి అనువైన వస్తువుగా విధానంగా వ్యవసాయదారుణ్ని సంరక్షించాలన్నా ఈ బిల్లు అవసరం. రైతుయొక్క జీవిత విధానంగా వ్యవసాయాన్ని కాపాడాలంటే ఈ బిల్లు అవసరమని వేరే చెప్పనక్కరలేదు. దేశంలో జమీందారీ విధానం పోయింది. కాని వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ విధానం ప్రవేశించింది. రోజురోజుకు ప్రణాళిక అవసరాలను పురస్కరించుకుని వాటిని పూర్తిగా వినియోగించుకుని అతి చురుగ్గా పెట్టుబడిదారీ విధానం వ్యవసాయరంగంలో ప్రవేశించింది. చిన్న రైతును పెరగనివ్వడంలేదు. పెద్ద రైతు వామనమూర్తి మాదిరి పెరిగిపోతూ పైకి వెళ్ళిపోతున్నాడు తత్ఫలితాన్ని గ్రామీణ జీవితంలో ఆర్థికంగా విపరీతమైన వ్యత్యాసాలు రావడం చూస్తున్నాం. ఆ కారణంచేతనే గ్రామీణ జీవితంలో ఉద్యోగాన్ని వృత్తిని జీవన ప్రమాణాన్ని పెంచవలసిన ఈ వ్యవసాయ రంగం నానాటికి పెట్టుబడిదారీ విధానం ప్రవేశించడంవల్ల ఉన్న వృత్తి పోతోంది. జీవన ప్రమాణం పడిపోతున్నది. గ్రామీణ జీవితంలో ఒకరకమైన ఆర్థిక దుస్థితికి కారణభూతం అవుతున్నది. ఈ పరిస్థితి సంస్కరించాలంటే ఈ బిల్లు తప్ప మరొక

మార్గం లేదని భావించినందువల్లనే ఈ బిల్లు ప్రవేశపెట్టబడిందని నేను భావిస్తున్నాను ఇంత ప్రశస్తమైన బిల్లును ఈ కారణాలచేత ఇన్ని కోట్లమంది ప్రజానీకం ప్రగతి అభివృద్ధికి ఉపయోగించే బిల్లును గురించి చెబుతూ చిప్ప చేతికి ఇస్తున్నారని ఒక గౌరవ సభ్యుడు అన్నాడంటే విచారించవలసిన విషయం ఈ వేళ చిప్ప చేతికి ఇస్తున్నది భూస్వాములే వ్యవసాయం మీద ఆధారపడిన 75-80 పర్సెంటు జనానికి రోజు రోజుకు క్రొత్త చిప్పలు చేతికి ఇస్తున్నది భూస్వాములే వారి ప్రభావాన్ని దేశంలో అరికట్టే బిల్లు కనుక దీనికి ప్రత్యేకంగా స్వాగతం చెప్పవలసిన అవసరం ఏర్పడింది. ఈ బిల్లు ప్రవేశపెట్టడంవల్ల అవతలి పక్షంలోని శ్రీకృష్ణ వచ్చి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుంటున్నాడని ఒకరు వ్యాఖ్యానం చేసారు ఈ బిల్లు ప్రవేశపెట్టకపోతే ఇక్కడ ముఖ్యమంత్రి ఉండడు, అక్కడ శ్రీకృష్ణ ఉండడు, ఆ గౌరవ సభ్యుడు కూడా ఉండడు నక్సలైటు వచ్చి నెత్తి బ్రద్దలు కొట్టి అక్కడ కూర్చుంటాడు. దేశాన్ని అరాజకానికి పాలు చేయకుండా ఉండాలంటే ఈ బిల్లు అవసరం. ఈ వేళ నేను చెప్పబోయే హెచ్చరిక ఏమిటంటే— ఆ పక్షంలో ఉన్నా ఈ పక్షంలో ఉన్నా ముఖ కవళికలను ఆందోళన, తాపత్రయం అంతా చూస్తే ఈ బిల్లు ఎంత తీవ్రమైనదో, ఎంతమంది యొక్క భూస్వాముల భూమిని స్వాధీనపరచుకుని పేద రైతాంగానికి ఇప్పించడానికి అవకాశం కల్పిస్తున్నదో స్పష్టంగా అర్థం అవుతున్నది ఈ బిల్లును ఏదోరూపంలో ఆ పక్షంలోను ఈ పక్షంలోను కాలదన్నేవారున్నారు మరొక మాట అంటున్నారు. గరిష్ట పరిమితికి వ్యతిరేకం కాదట కాని భూమియొక్క పరిమాణం బాగా పెంచడానికి అనుకూలురట. ఏదోరకంగా దీనికి తూట్లు పొడిచి కాంగ్రెసు పార్టీలోను బైటా కూడా ఎన్నోరకాల వ్యాఖ్యలతో ప్రయత్నాలు సాగుతున్నాయి ఇటువంటి ప్రయత్నాలు వ్యర్థమని మనం రుజువు చేయబోతున్నందుకు నేను గర్విస్తున్నాను, ఇటువంటి సమయంలో ఇంత సమగ్రమైన బిల్లు తెచ్చినప్పుడు సర్వసమగ్రమైన బిల్లుగా చేయాలంటే, అన్ని కోణాలనుంచి సంపూర్ణంగా ఆలోచించి పెట్టడం సాధ్యం కాదు కనుక అక్కడక్కడ కొన్ని సూచనలు మనవిచేయబోతున్నాను Double crop wet land, perennial irrigation source, copable of yielding two crops . అని రకరకాల మాటలు చెప్పారు దీనిని నిర్దుష్టం చేయవలసిన అవసరం బిల్లులో ఏర్పడింది బిల్లులో చూచినంతవరకు "(c) 'double crop wet land' means any wet land on which two crops per fasli year have, or a dofasal crop has been raised with the use of water from a Government source of irrigation in any three fasli years within a continuous period of five fasli years immediately before the specified date; and includes any wet land covered by any scheme of rotation under which water is assured from a Government source of irrigation at rotational intervals of not less than once in every three fasli years for raising two crops or a doffasal crop అన్నారు. ఇందులో immediately before the specified dateవరకే ఉంచినట్లయితే రెండవప్రాప్ నిర్వచనానికి అన్వయిస్తుంది "includes any wet land covered by any scheme of rotation under which water is assured from a Government source of irrigation at rotational intervals of not less than once in every three fasli years for raising

two crops or a dufasal crop అనేది కూడా వచ్చినట్లయితే ... అన్నప్పుడు ... ఉన్నాయి ... సంవత్సరాలకు ఒక సారి రెండవ పంటకు ఇచ్చేవి, నాలుగు ... రాలకు ఒక సారి రెండవ పంటకు ఇచ్చేవి, మూడు సంవత్సరాలకు ఒక సారి రెండవ పంట ఇచ్చేవి, రెండు సంవత్సరాలకు—ఇట్లా ... కాలువున్నాయి వీటన్నింటిని వెట్ లాండ్సుడబుల్ క్రాప్ క్రింద ఈ కారణంగా తీసుకురావడం జరుగుతుంది ఇది ఈ రూపంలో ఎట్లా ప్రవేశించిందో తెలియదు. దానిని డిలిట్ చేసినట్లయితే సరైన నిర్వచనం అవుతుందని మనవిచేస్తున్నాను ఫామిలీ డెఫినిషన్‌లో మైనర్ డాటర్స్‌ను మైనర్ సన్స్‌ను చేర్చారు మైనర్లను మేజర్లను కూడా ఈ పరిధిలోని తీసుకురాగలిగితే చాలా ఎక్కువ ప్రఖ్యాతి శాసన సభకు ఉంటుందని పరిగర్భ జనితులైన వారియొక్క పక్షపాతంతో ఏ దల్లిదండ్రులు చూడని విధంగా పక్షపాతంతో శాసన సభ చేయడం అన్యాయమని మనవిచేస్తున్నాను. అదే ప్రక్కన మేజర్ డాటర్సును వివాహం కాని వారిని ఫామిలీ పరిధిలోనికి తీసుకురాకుండా పోతున్నాము, ఆ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను, డబుల్ క్రాప్ వెట్ లాండ్స్ విషయంలో ' provided however that lands which were specified in second crop permanent zone and special representation zone and local scheme on account of salinity of the soil or subversion by rain shall not be treated as double crop wet " అనే మాట అక్కడ చేర్చినట్లయితే సంపూర్ణం అవుతుంది కొంచెం ముందుకు పోతే మా ప్రాంతలో కార్పొరేషన్లు అనే పేరుతో కంపెనీలనే పేరుతో 1500 ఎకరాలు, 1700 ఎకరాలు పట్టాలు పుచ్చుకుని పూర్వంనుంచి ... సంవత్సరాలుగా కల్టివేట్ చేస్తున్నారు 2-3 ఎకరాలున్న రైతులు అనేకమంది ఉన్నారు ఇవాళ్ళ వారందరినీకూడా ఈ సీలింగు పరిధిలోకి తీసుకురావడంలేదు. కంపెనీ అంతటినీ ఒక వ్యక్తిగా ట్రీట్ చేయడంవల్ల 3-4 ఎకరాల వారందరుకూడా పొలం లేనివారవుతారు. వెస్ట్ బెంగాల్ ఆక్టులో స్పష్టంగా చెప్పారు జాయింట్ ఫ్యామిలీగాని సొసైటీలుగాని కంపెనీలుగాని కార్పొరేషనులలోగాని ఆ కంపెనీలో ఏ సభ్యుడైనా అతని వాటా మేరకు మాత్రమే సీలింగు వర్తిస్తుందని సంస్కరించినట్లయితే చాలా బాగా ఉంటుంది. ఇవ్వాళ సీలింగు ఆక్టు నుంచి తప్పించుకుని పోదామనే దృష్టితో అనేకచోట్ల పెద్దలు, చాలా సంపన్నులైనవారు విడాకులు వ్రాసుకున్నారు. కనుక విడాకులన్నింటిని ఏ విధముగా అయితే అన్యాక్రాంతాలు చెల్లవన్నారో విడాకులుకూడా చెల్లకుండా రుజువు పరచుకోవలసిన విషయం దీని పర్వ్యూలోకి తీసుకోవలసినదని మనవిచేశాను ఈ విధముగా అక్కడక్కడ కొన్నికొన్ని సమస్యలువున్నాయి. వాటినికూడా అనేక సందర్భములలో చర్చించి దానిని సంపూర్ణంగా సవరణ చేయటానికి అవకాశం ఉంది. సర్వాంగ సుందరంగా తయారు చేయవచ్చును ఈ నాడు ఈ సభలో మన కాలంలో ఇది పాసు చేస్తున్నందుకు తమ అధ్యక్షతను జరుగుతున్నందుకు, దేశంలో 80 శాతముగా ఉన్నవారికి సేవ చేయగలుగుతున్నందుకు గర్వపడుతూ ప్రత్యేకంగా తమకు అభివందనలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను. జై హింద్.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ బిల్లు మొత్తం మీద మాట్లాడిన వారందరూ కూడా బలపరిచి మాట్లాడారు. కాని కొన్ని ప్రతిపక్షాల వారు విమర్శిస్తూ మాట్లాడిన వారిలో ఎక్కువమంది ఈ బిల్లు యొక్క మూలాన్ని వ్యతిరేకిస్తున్నారు. కూడా సవరణలు చేసారు. అదేవిధంగా కాంగ్రెసు పక్షంలో వారు ఈ బిల్లును తీసుకు వచ్చినప్పటి ఆ పక్షంలో మాట్లాడిన వారిలో ఎక్కువమంది శేషావతారంగారిని మినహాయిస్తే పునాదిని ఎగురగొట్టే సూచనలు చేశారు. ప్రతిపక్షంలో కూడా బిల్లును బలపరుస్తూ ఈ బిల్లువల్ల రైతులనేవారికి చిప్పచేతికి వస్తుందని చెప్పారు. వారి సంబెన్సు ఏమిటంటే అది రైతులు చిప్ప కొట్టేదిగా ఉంటుందంటారు. అసలు రైతులంటే ఎవరు వారి దృష్టిలో పంట, రెండు పంటల ఎకరాలు కలిగి ఉంటూ ఎప్పుడూ కూడా సొంతంగా వ్యవసాయం చేయకుండా యితర వృత్తులు ఉంటూ వ్యాపారాలు ఉంటూ అన్ని భోగాలకు వారసులై ఎప్పటికీ కలిగి ఉంటారో వారే రైతులు వారి దృష్టిలో. కష్టపడి చెమటోడ్చి ధాన్యాన్ని పండించి దేశానికి భిక్ష పెట్టేవారు రైతులు కారా? భూస్వాములే రైతులని వాదించుతున్నారు. ఏ భూస్వాములైతే తరతరాలుగా ఈ భూమిని అంతటిని కేంద్రీకరించుకుని గుప్పిట్లో పెట్టుకుని 5-6 ఎకరాల వారిని 15 ఎకరాలు 10 ఎకరాలున్నవారిని కూలీల్లాగ పిల్చి వ్యవసాయ కార్మికులను చేసి భూమిని కేంద్రీకరించిన వారందరు రైతులంటున్నారు. సోషలిజం అనే పేరుతో యువతల పక్షం కూడా మాట్లాడడం అటువంటి రైతులకు చేతికి చిప్ప వస్తుందని బాధపడుతున్నారు. జాలి పడుతున్నారు. అందుచేత రైతుకు వ్యాఖ్యానం ఏమిటి ?

శ్రీ పి. శేషావతారం :—యువతల పక్షంలో ఎవరూ బాధపడలేదు.

శ్రీ వి. సత్యనారాయణ :—కాంగ్రెసు పక్షంవారు ఈ బిల్లుమీద మాట్లాడిన పద్ధతి చూస్తే బాధపడుతున్నారు. మంత్రులు మొహాలు ప్రొద్దున్న నుంచి వెలవెల పోతున్నాయి. మంచి పేరు తీసుకువచ్చే బిల్లు తెచ్చారు. దానిలో ఉన్న లూప్ హోల్సు వాటి గురించి జాగ్రత్తపడి ఎక్కువ భూమి పేదలకు యివ్వడం ఎట్లా అనే దాని మీద మాట్లాడకుండా మొహాలు వెలవెలబోతున్నాయి. దీనిని బట్టి చూస్తే మాకు అనుమానం ఎక్కువవుతున్నది. ముఖ్యమంత్రిగారు తెచ్చిన దానిని వారు బలపరుస్తున్నారా లేదా అని అడగవలసి వస్తుంది. మూల సూత్రాలను ముఖ్యమంత్రిగారిని బలపరుస్తూ ఒక మంత్రి కూడా మాట్లాడ లేదు. ఏదో విచారంగా యింటిలో శవం పోయినట్లుగా...

శ్రీ పి. వి. నరసింహారావు :—ఏ మంత్రీ బాధపడడం లేదు. ఇది అందరం కలిసి చేసినటువంటిది. దీనిని హర్షించుతూ క్రెడిటు యివ్వకుండా కించపరచినట్లు మాట్లాడడం బాగులేదు. బలపరిచినందుకు సంతోషమే కాని సూచనలు యివ్వకుండా శవాలు పోయినవి అంటున్నారు ఏమిటి ? శవాలు ఏమీ పోవడానికి భూమి పోతున్నదని సంతోషిస్తున్నాము.

శ్రీ వి. సత్యనారాయణ :—ఆఖరున వారు చెప్పింది కరెక్టు. ముఖ్యమంత్రిగారు ఒక్కొక్కప్పుడు నిజం మాట్లాడతారు. ఈ బిల్లులో ఉన్నటువంటి

లూప్ హోల్సును అన్నింటిని చెప్పడానికి తగిన విధముగా ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను రెవెన్యూ ఎవరు మాట్లాడినా పోతున్న భూమి యాంగిల్ నుంచే మాట్లాడుతున్నారుగాని ఎంత భూమి మిగులుతుంది భూమి లేనివారికి ఎంత యివ్వ గలుగుతామనే యాంగిల్ నుంచి ఎవరూ మాట్లాడటం లేదు పోయే భూమిని తగ్గించుకోవడం ఎట్లా అని వకీలు చెబుతున్నారు ప్రొడక్షను ఆర్గుమెంటు తెచ్చినా, చదువుల ఆర్గ్యుమెంటు చెప్పినా ఎందుకు చెపుతున్నారంటే పోయేదానిని పోనీయకుండా ఉంచటం వరకే చెబుతున్నారు లేనివారికి యివ్వడానికి ఎంత భూమి మిగులుతుంది ఎన్ని కోట్లు అప్పులు యిస్తాం ప్రొడక్షను ఎలా పెంచాలనే యాంగిల్ నుంచి మాట్లాడడం లేదు ఎలా తగ్గించాలనే మాట్లాడుతున్నారు అందుచేత దీని స్పిరిట్ ఏమిటి? దీని డైరెక్షను ఏమిటి?

శ్రీ పి నాగేశ్వరరావు :—రేపు మాట్లాడతాం, ఆగండి.

శ్రీ సి వి కె రావు —గోడ మీద రేపు అని వ్రాసుకోమంటారా?

శ్రీ వి సత్యనారాయణ —బిల్లు యొక్క స్పిరిటు ఏమిటి? పేదలకు భూమిని పంచాలి అయితే ఏదో భూస్వాములకు భూమి పోతుందంటారు తెలివి తక్కువ భూస్వాములకు పోతుంది గాని తెలివి ఉన్న భూస్వాములు అంతా సరిచేసు కున్నారు అందుచేత ఈ బిల్లులో ట్రిబ్యునల్ పెట్టారు ట్రిబ్యునలు ఎందుకు? రుజువు చేసుకునే భారం అతను ట్రాన్సాక్షను చేస్తే రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఉంటే ఆయన రుజువు చేసుకుంటే ఆయనకు చెందుతుందన్నారు ఇది పెట్టడం అధర్మం అందులో ఆర్ డి ఓ ప్రెసిడెంటుగా ట్రిబ్యునలు పెట్టారు అంటే బంగారం పంట అన్నమాట. రివిన్యూ అధికారుల చేతిలో విచారణ పెట్టడం, రుజువు చేసు కునే బాధ్యత అతని మీద పెట్టడం, ఈ భూములను రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుగా ట్రాన్సా క్షన్సు చేసిన వారికి రుజువు చేసుకునే బాధ్యత పెడితే అన్యాయ గా మొత్తంకరప్టు చేసి ప్రతి ట్రాన్సాక్షను న్యాయ సమ్మతమని రుజువు చేసుకుంటారు రివిన్యూ అధి కారులకు ఈ ట్రిబ్యునలు అధికారం తీసివేసి దానికి కేవలం స్టాట్యుటరీ బాడీస్ ప్రజా ప్రతినిధులతో ప్రోగ్రెసివ్ మెజర్సును బలపరచే వారిని కమిటీలో వేసి వారికి చట్టబద్ధమైన అధికారం యిచ్చి విచారణ చేస్తే తప్ప లేకపోతే ఎక్కువ భూమి ఒక ఎకరం కూడా ట్రాన్సాక్షన్సువల్ల అన్యాక్రాంతం చేసినవి ట్రిబ్యునల్సు ద్వారా రావని మనవిచేస్తున్నాను మైనరు, మేజరు సమస్య వచ్చినప్పుడు 17 సం లు 6 నెలలు ఒక పిల్లవానికి వుంటాయి మరొకరికి 18 సం లు 6 నెలలు వుంటాయి అది పాపమా? ఇట్లా ఎందుకు అంటున్నారు? ఆ పాపము మనము ఎందుకు చేసుకోవాలి? మేజరుకానివ్వండి, మైనరు కానివ్వండి వ్యక్తికి 3 ఎకరాలు అని పెడితే తగాదా వుండదు ఒక దశలో సెంట్రల్ లాండ్ రిఫారమ్స్ కమిటీ వారు ఆ సూచన చేశారు దానిని ఆమోదించడము న్యాయము. లేకపోతే మరల కోర్టులకు పోవడము, పరిష్కారం కాకుండా వుండిపోయే ప్రమాదము వుంది. 5 గురికి 12 ఎకరాలు యిస్తున్నాము వ్యక్తికి రెండున్నర ఎకరాలు

అనండి మైనరుగాని, మేజరుగాని హిందూధర్మశాస్త్రాన్ని వ్యతిరేకించినట్లుకాదు. అందువల్ల ఆ రకముగా మార్పు చేయాలి. తప్పుడు రికార్డ్సు వ్రాసినా, సాక్ష్యము చెప్పినా, ఇన్ఫర్మేషను యివ్వడములో తప్పు చేసినా శిక్ష విధించబడును అని పీనల్ క్లాజు పెట్టారు దీనిని కొందరు వ్యతిరేకిస్తున్నారు అటువంటి పీనల్ క్లాజు వున్నప్పటికి ఇప్పుడు చేసిన మార్పులేవీ వారికి అడ్డురావు వారు చేసే మాయ చెప్పడానికి వీలువుండదు. పీనల్ క్లాజు పెట్టి రైతులకు అన్యాయము చేస్తున్నారని అంటున్నారు. రైతులు అనడము లేదు రైతులను భక్షించే భూస్వాములే దీనిని ఆర్గ్యూ చేస్తున్నారు. అది ఖచ్చితముగా వుండాలి. ఏ జిల్లాలో ఎంత భూమి మిగులుతుంది. ఎన్ని లక్షల కుటుంబాలకు యివ్వగలుగుతాము అనే డేటా ప్రభుత్వము దగ్గర ఇంతవరకులేదు అంటే సగములో సగము భూమి కూడ మనకు రాదు అన్నమాట నా భూమి ఎంతవరకు దక్కుతుంది అనేదానికంటె పేదవారికి ఎంత యిస్తున్నాము. మనము చేసిన వాగ్దానాలు ఏమిటి అనేది ఆలోచించడంలేదు ప్రజలు ఏమీ తెలివితక్కువవారు కాదు ప్రభుత్వమువారు చెప్పినది ఆచరణలో జరిగితే శభాష్ అని రిసీవ్ చేసుకొంటారు లేకపోతే ఈ సెటప్‌ని వారికి తోచినవిధంగా మార్చివేస్తారు అది విప్లవము ద్వారా గాని మరే విధంగా గాని మార్చివేస్తారు దున్నేవారికే భూమి బక్కచిక్కినవారికే భూమి యివ్వడము ద్వారా సంస్కరణలు తీసుకురావాలి. ఎలక్షన్సు టైములో వాగ్దానాలు చేశారు ఇప్పుడు లెక్కలు వేరుగా వేస్తున్నారు ఉన్నవారి యాంగిల్ నుంచి కాకుండా పేదవారి యాంగిల్ నుంచి చూసి లూప్‌హోల్స్‌ని సరిచేసుకొని ఇంకా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను

Mr. Speaker:— The House now stands adjourned and will meet again to-morrow at 8-30 A. M.

(The House then adjourned till Half-Past-Eight of the Clock on Wednesday the 2nd August 1972).